Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 28 Issue No : 28 | బుధవారం Wednesday | మార్చి 11, 2026 11 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana





## ఏడుకొండల వాడ ఏమి పాపం

# చేసుకున్నావయ్యా..?



### శ్రీవారి దర్శనం సకల శుభాలిస్తాయని తెలుసు


- వెంకన్న లడ్డు వేయి జన్మల పుణ్యమని తెలుసు...
- ఏడుకొండల వాడి ప్రసాదం ఎంతో పవిత్రం
- కానీ అంతా అపవిత్రం చేసారని అంటుంటే...
- కల్తీ నెయ్యి మరువనే లేదు.. లికొండల్లో కామకళాపాలంటూ కేకలు వేస్తుంటే..
- దర్శిస్తే సకల దరిద్రాలు పోతాయని నానుడి..
- కానీ అన్ని దరిద్రాలకు అక్కడే నిలయంగా మారుతుంటే
- రాజకీయాల కోసం మీ రాజసానికి రంగులు అద్దుతున్నారే
- వీరిది భక్తి భావమా... బరితెగింపా...
- తిరుమల గిరులకే పంగ నామాలు పెడుతుంటే...
- ప్రపంచం నివ్వెరపోతుంటే...
- పరాయి మతాలు ఫక్కున నవ్వుకుంటుంటే..
- సనాతన ధర్మం చావ చచ్చి పోతుంటే...
- హిందూమతం హింసాత్మకంగా తయారు అవుతుంటే..
- భారతీయ గొప్పదనం బజారు పాలు చేస్తుంటే...
- బ్రహ్మ దేవుడినే బలిపీఠం ఎక్కిస్తుంటే..
- వీరిని భక్తి పరులు అనాల.. బజారు మనుషులు అనాలా...
- ఓరి మీ బ్రతుకులు చెడ... మీకెందురా అయ్యా ఈ భక్తి...
- మీ భుక్తి కోసం ఇంతలా దిగజారడం అవసరమా..
- దేవుడితో రాజజీయలేంటిరా అయ్యా...
- అహో బ్రహ్మ ఏమిటీ మాకీకర్మ..

(రామమోహన్ రెడ్డి)

" ఏడుకొండల సామి...ఎక్కడున్నావయ్యా...
ఎన్నీ మెట్లెక్కినా...కానరావేమయ్యా... ఆకాశమంటూ
ఈ...కొండా శిఖరమ్ము పై...మనుజులకు దూరంగా...
మసలుతున్నావా... ఏ చోట గాంచిన...
నీ ఉందు వందురే...ఏమిటో నీ మాయ...
తెలియకున్నామయ్యా...ఈ అడవి దారిలో...
చేయూతనీయవా నీ పాద సన్నిధికి...మము జేరనీయవా..
ఏడుకొండల సామి... ఎక్కడున్నావయ్యా...
ఎన్నీ మెట్లెక్కినా...కానరావేమయ్యా

ఏడుకొండల సామి"అని విశ్వ వ్యాప్తంగా అలపిస్తూ ఆ ఏడుకొండల వాడి దర్శనం కోసం ఎన్నో వ్యయ ప్రయాసాలును లెక్క చేయక కోట్లాది మంది భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో రావడం అనేది అలనాటి వస్తున్న ఆచార వ్యవహారం.

2 పేజీలో..



తెలుగు వైభవాన్ని చాటేలా అమరావతి

# అభివృద్ధి

- సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించండి
- క్రీడలు, పర్యాటకానికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు
- పెట్టుబడులు పెట్టడానికి వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు
- 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథార్టీ ఆమోదం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా... భావితరాలకు అందించేలా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధానిలో సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులను చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు.

- మిగతా 2లో..



## ఎల్‌పీజీ సిలిండర్ బుకింగ్ గడువు పెంపు

- ల్‌పీజీ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.
- ప్రస్తుతం సిలిండర్‌కు సిలిండర్‌కు మధ్య ఉన్న బుకింగ్ గడువును 21 నుంచి 25 రోజులకు పెంచింది.

న్యూఢిల్లీ : సిలిండర్లకు కొరత ఏర్పడొచ్చన్న భయాలతో కొందరు ముందస్తుగా గ్యాస్ బుక్ చేస్తున్నారు. గతంలో సగటున 55 రోజులకోసారి సిలిండర్ బుక్ చేసుకునే వాళ్లు సైతం ప్రస్తుత పరిస్థితుల్లో 15 రోజులకే బుక్ చేస్తుండడం ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

2 పేజీలో..

త్వరలో టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్

# మిషన్



- వచ్చే 10 ఏళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులే లక్ష్యం
- గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రంలో 3 ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు అధికారుల ప్రతిపాదన

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రాన్ని 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. ఇందుకు రాష్ట్రంలో బీచ్ సాండ్ వంటి మినరల్స్‌ను సమర్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. సచివాలయంలో మంగళవారం గనుల శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి 'ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ (ఏపీ-టీఎస్ఎంఎం)' రూపకల్పన, పెట్టుబడులు, తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ మిషన్ ద్వారా భారీగా పెట్టుబడులు ఆకట్టుకోవడంతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం అన్నారు.

ఇది రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతంగా నిలుస్తుందన్నారు. ఈ మిషన్ ద్వారా వచ్చే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు, 40,000 ఉద్యోగాల సాధనే లక్ష్యం కావాలన్నారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్రం, మిగిలిన రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలు, వాల్యూ ఎడిషన్ పైనా మరింత అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. వనరుల సద్వినియోగం చేసుకోవాలంటే వాటిపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలన్నారు.

**రాష్ట్రంలో విలువైన బీచ్ సాండ్ మినరల్స్ :** రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని, వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి ఖనిజాలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బీచ్ సాండ్ మినరల్స్ ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఔషధ పరిశ్రమ, ఏరోస్పేస్, రక్షణ రంగం, శస్త్రచికిత్స, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ భాగాల వంటి కీలక పరిశ్రమలకు అవసరం అవుతాయని వివరించారు.

2 పేజీలో..

ప్రభుత్వానికి తలవంచని

## ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ

- లోక్‌సభలో ప్రియాంక గాంధీ
- లోక్‌సభలో సోదరుడిని గట్టిగా సమర్థించిన ప్రియాంక గాంధీ
- నెహ్రూను విమర్శించే బీజేపీ నేతలే ఇప్పుడు ఆయన్ను ఉటంకిస్తున్నారని చురక
- స్పీకర్ ఓం బిర్లా తొలగింపు తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు



వివరాలు 2లో..

పోలవరం ఆంధ్రప్రదేశ్ ఆధునిక

# దేవాలయం

- పుష్కరాలకు ముందే పూర్తికి సన్నాహాలు
- నాణ్యత విషయంలో రాజీలేదు
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు/పోలవరం : పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ కు ఆధునిక దేవాలయం అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు రాష్ట్రంలో చారిత్రక ఘట్టమైన గోదావరి పుష్కరాలకు ముందే, పోలవరం పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.మంగళవారం ఆయన ప్రాజెక్టు పనులను, ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా.. ఇంజనీరింగ్ నిపుణులు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

- మిగతా 2లో..





అధికారులు అప్రమత్తంగా

# ఉండాలి

- 'హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ - 2026' ఆవిష్కరణ
- మధ్యాహ్నం 12-4 గంటల మధ్య జరిగే పనులను రీషెడ్యూల్ చేసుకోవాలి
- హోం మంత్రి వంగలపూడి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. స్థానిక తాడేపల్లి లోని మంగళవారం ఏపిఎస్డీఎంఏ (ఏపీఎస్డీఎంఏ) కార్యాలయంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్ మెంట్స్, విపత్తు నిర్వహణ సంస్థ అధికారులతో ఎండ తీవ్రత, వడగాల్పుల సంసిద్ధతపై రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమావేశం నిర్వహించారు.

2 లో

ప్రజాభూమి
బుధవారం, మార్చి 11, 2026


# ఏడుకొండల వాడ ఏమి పాపం చేసుకున్నావయ్యా...?

శ్రీవారి దర్శన భాగ్యం కోసం భాగ్యవంతులు బోలెడు రూపాయలను కూడా లెక్క చేయకుండా తిరుమలను దర్శించుకుని ధన్యమలని భావిస్తుంటారు. అలాంటి దేవ దేవుని సన్నిధిలో జరిగిన జరుగుతున్న తీరు తెన్నులు చూస్తే ఏమిరా వీరికి కాలం తీరిందా అన్న ధర్మ సందేహం కలుగుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గడించింది. ఆధ్యాత్మిక చింతన తో పాటు గొప్ప పర్యాటక స్థలంగా కూడా ప్రసిద్ధి చెందింది. కేవలము రోడ్డు మార్గాన మాత్రమే దర్శనం కోసం వెళ్లే ఆలయం తిరుమల మాత్రమే అని చెప్పాలి. అంత ప్రాశస్త్యం ఉన్న తిరుమల విషయంలో రాజకీయ నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం శ్రీవారి ప్రతిష్ఠను బజారు పాలు చేస్తుండడం చూస్తుంటే వీరికి నిజమైన స్వామి భక్తి ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్ర రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్ర ప్రదేశ్ లో రాజకీయ వైరుధ్యం ఎక్కువ కావడమే ఇంతటి నీచమైన స్థాయికి దిగజారి పోయారన్న విమర్శలు లేక పోలేదు. రాష్ట్రానికి సరైన రాజధాని లేదు. పీకల్లోతు అప్పుల్లో రాష్ట్రం కూరుకు పోయి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నేటికీ కూడా సరైన జీవన ప్రమాణాలు లేక అల్లాడి పోతున్నారు. ప్రాథమిక అవసరాలైన రోడ్లు,త్రాగటానికి గ్రుక్కెడు మంచి నీరు లేక , సుస్తీ చేస్తే సరైన వైద్యం అందక పిట్టల్లా రాలిపోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. పేదరికాన్ని రూపుమాపేందుకు సమగ్రమైన కార్యాచరణ లేదు. వీటన్నింటినీ చక్కదిద్దేందుకు ఒక చక్కటి వేదిక ,అవసరమైన చట్టాల రూపకల్పన చేయడం కోసం ఉండబడిన చట్ట సభల్లో దేవ దేవుని ప్రతిష్టను మరింత అట్టడుగు స్థాయికి తీసుకెళ్ళే విధానాలనే ప్రదర్శిస్తున్నారే తప్ప ప్రజా సమస్యలపై దీర్ఘకాల మనుగడ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏమాత్రం లేక పోవడం ఏ రాష్ట్ర ప్రజానీకం చేసుకున్న దౌర్భాగ్యం గా చెప్పుకోవాలి. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాలు కూడా కుల,మత, పార్టీల పరంగా విభజింప పడి ఓకే అంశాన్నీ ఎన్నో వందల రకాలుగా దాడి ఎదురు దాడి చేసుకుంటూ ఉంటుంటే ఇటు ప్రజలకు,అటు సమాజానికి ఏమి భద్రత ఉంటుందో అలోచన చేసే అవకాశం కూడా లేకుండా కేవలము ప్రజల్లో ఒకరిని మరోకరు దోషిగా చూపించి తమ ప్రాబల్యం పెంచుకోవడానికి ఉన్న ప్రాధాన్యత సున్నితమైన కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి లడ్డూ విషయంలో చేస్తున్న విష ప్రచారం విశ్వవ్యాప్తంగా ఎలాంటి దుష్ఫలితాలను తెచ్చి పెడతాయో అన్న కనీస ఇంగిత జ్ఞానం లేని నేతల చేతుల్లో ఈ రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందా అన్న మీమాంసకు ప్రజలు వచ్చారు. అధికారం అన్నది శాశ్వితం కాదని తెలిసినా కూడా అధికారం లో ఉన్న వారు ప్రతిపక్ష పార్టీలపై చేసే విమర్శలు కూడా సహేతుకంగా లేక పోతున్నాయి. ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితి నుండి బైట పడేందుకు ఏ సమావేశం చూసినా సందర్భం ఏదైనా కావచ్చు శృతిమించిన విమర్శలు చేసుకోవడం పరిపాటిగా మారింది.

ఇటువంటి సందర్భంనుంచి బైట పడటానికి శ్రీవారి ఆలయం ను వేదికగా చేసుకోవడం ఆ ఏడుకొండల వాడు చేసుకున్న ఆపచారమా అన్న ధర్మ సందేహం వ్యక్తం చేస్తున్నారు భక్త జనులు. శ్రీవారిని దర్శిస్తే సకల దరిద్రాలు పోతాయని భక్తుల విశ్వాసాన్ని కూడా లెక్క చేయని పెద్ద మనుషులు ఆ స్వామి సన్నిధిలోనే సకల దరిద్రాలు చేస్తూ అవి ఎవరికో ఇంకెవరికో అపాదించు కుంటూ అడ్డగోలు వాద ప్రతివాదనలు చేస్తున్న అనాగరికపు విధానాల వల్ల అత్యంత పవిత్రమైన సనాతన ధర్మం చచ్చి పోయేలా చేస్తున్నారు.

ఇప్పటికే సనాతన ధర్మం సన్నగిల్లి పరాయి మతాల ప్రాబల్యం ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కు ఆదర్శంగా ఉండాల్సిన వారే భారతీయ సంస్కృతి కి బీటలు బారెలా చేస్తుంటే హైన్దవ మతం హింసాత్మకంగా మారడం లో తప్పేముందన్న ప్రశ్న హిందు ధర్మ పరిరక్షకుల నుండి వ్యక్తమవుతోంది. నాయకుల స్వార్థం, రాజకీయ భుక్తి కోసం దేవుడిని కూడా రాజకీయ బలిపీఠం పై కూర్చుండ బెట్టిన వీరిని ఆ బ్రహ్మ దేవుడే కాపాడాలని శ్రీవారి భక్తులు కోరుకుంటున్నారు

## సంపాదకీయం

### యువ క్రికెటర్లకు ప్రేరణ



తొలిసారిగా కపిల్ దేవ్ సార్థంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విష్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయాను కూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమిస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷-÷-గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తామూ క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పడున్న జట్టుకు వెన్నముక గా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పను ఒడిసి పట్టుకుంది. న్యూజిలాండ్‌ను ఏకపక్షంగా నిలువరించిన సూర్యకుమార్ సేన యావద్భారతావని గర్వించే ప్రదర్శన కనబరచింది. రెండేళ్ల క్రితం జరిగిన టోర్నీలో టైటిల్ గెలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీ నిలబెట్టుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తంగా మూడోసారి ఈ కప్పను దక్కించుకొని మరే జట్టుకూ సాధ్యమవని అరుదైన ఘనతను అందుకొంది. ఈ అద్భుతానికి సాక్షిగా నిలిచిన అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్లక్రితం వన్డే ప్రపంచకప్ ఫైల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేసుకుంది. ఆతిథ్య జట్టుకు కప్ప దక్కదన్న సెంటిమెంట్‌ను పటాపంచలు చేసింది. ఇలా ఎన్నో రికార్డుల పరంపరలు, మధురస్మృతులను క్రికెట్ అభిమానులకు అందించిన భారత జట్టు విజయం చిరస్మరణీయం. అహ్మదాబాద్ స్టేడియంలో పరుగులను రాబట్టడం కష్టమే అయినా, 255 పరుగుఉల కొట్టి, పటిష్టమైన న్యూజిలాండ్ జట్టును ధీకొటటిన తీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తిదాయకం. క్రికెట్ అభిమానలకు విమెన్స్ డే ఆదివారం పండ గనింపింది. రెండేళ్ల క్రితం టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాలోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలాంటి కీలక ఆటగాళ్లు ఇప్పడు జట్టులో లేరు. అయినా, ఆ సీనియర్లు లేరన్న లోటు లేకుండా యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారు. ఇదే టీమిండియా బలం అని నిరూపించారు. కొత్త రక్తం వస్తూనే ఉంటుందని నిఊపించారు. టీమిండియా ఈసారి టోర్నీ ఆసాంతం అద్భుమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నమెంట్ మొత్తంగా సూపర్-8 దశలో దక్షిణాఫ్రికాతో పరాజయం మినహా అన్ని మ్యాచుల్లోనూ విజయదుందుభి మోగించి సత్తా చాటుకుంది. మూడుసార్లు 250కి పైగా స్కోర్లు నమోదు చేయడం మన జట్టు యువ బ్యాటర్ల సత్తాకు నిదర్శనం. ఛేదన అయినా, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అయినా జట్టు రాటుదేలిందనే చెప్పాలి. ఇలాగే కొనసాగితే రేపు జరిగే అనేక పోటీల్లో విజయం మనదే అవుతుంది. ఈ చిరస్మరణీయ గెలుపులో ఆటగాళ్ల పట్టుదల, ప్రతిభకు తోడు కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎనలేనిది.

# తెలుగు వైభవాన్ని చాటేలా అమరావతి అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధానిలోని వివిధ సంస్థలకు జరపాల్సిన భూ కేటాయింపులు, సెక్రటేరియేట్, హెచ్వోడీ భవనాల్లో కల్పించాల్సిన మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సీఆర్డీఏ నుంచి వచ్చిన వివిధ ప్రతిపాదనలను సీఆర్డీఏ అథార్టీ సమావేశం ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'రాజధాని పరిధిలోని నీరుకొండ వద్ద చేపట్టే టూరిజం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి. మొత్తంగా 167 ఎకరాల విస్తీర్ణంలో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టాలి. పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు తెలుగు వైభవాన్ని చాటేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి. ఈ ప్రాజెక్టులో వాటర్ ఫ్రంట్, కల్చరల్ సెంటర్ తదితర విభాగాలు వస్తాయి. పర్యాటకంతో పాటు నిత్యం రకరకాల కార్యక్రమాలు నిర్వహించుకునే వాతావరణం ఉండేలా చూడాలి. హోటళ్లను ఏర్పాటు చేయాలి... అమ్యూజ్మెంట్ పార్కులను అభివృద్ధి చేయాలి.

అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా ఆ ప్రాంతాన్ని డిజైన్ చేయాలి. నీరుకొండలో చేపట్టే బోయే ప్రాజెక్టును అత్యంత సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలి.

భవిష్యత్తులో క్రీడా రంగం అతి పెద్ద ఆదాయ వనరు కాబోతోంది. దీనికి బీసీసీఐ, ఐసీసీ సంస్థలే అతి పెద్ద ఉదాహరణ. ఒకప్పుడు నిధుల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఇప్పుడు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా క్రికెట్ బోర్డులు ఎదిగాయి. ఇదే విధంగా మరికొన్ని క్రీడలు కూడా కమర్షియలుగా టర్న్ అవుతాయి. ఇలాంటి వాటిని అందిపుచ్చుకోవాలి.

అమరావతిలోని స్పోర్ట్స్ సిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ఇదే విధంగా రూపొందించాం. అమరావతిలోకి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులను తీసుకురావాలి. రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఇలాంటి వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉండాలి.

ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సైబర్ సిటీలో పెట్టుబడులు పెట్టలేకపోయినందుకు డీఎల్ఎఫ్ వంటి సంస్థలు ఇప్పుడు చింతిస్తున్నాయి. ఈసారి అమరావతిలో అలాంటి అవకాశాన్ని వదులుకోకూడదని భావిస్తున్నాయి. ఇది మన ప్రభుత్వానికి ఉన్న క్రెడిబులిటీ. ఈ బ్రాండ్ మరింతగా పెరగాలి. అందుకే పెట్టుబడులు పెట్టే వారిని రెగ్యులరుగా ఫాలో అప్ చేస్తూనే ఉండాలి. ఓవైపు రాజధానిలో పనులను త్వరితగతిన చేపట్టేలా పర్యవేక్షణ చేస్తూనే.. పెట్టుబడులు పెట్టే సంస్థలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉండాలి. అమరావతిలో నిర్మించబోతున్న తెలుగు కల్చరల్ సెంటర్ కు మంచి పేరును పరిశీలించండి. రాజధానిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయండి. ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఓ పెద్ద కన్వెన్షన్ సెంటర్ నిర్మించాల్సిన అవసరం ఉంది"అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్, పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

**59వ సీఆర్డీఏ అథార్టీ ఆమోదం పొందిన అంశాలివే..**

- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపు
- పరిహారంగా తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు కేటాయింపు
- పంచాయితీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్డీకి 5 ఎకరాల కేటాయింపు
- ఏపీ సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2316 కోట్లకు పరిపాలనా అనుమతులు.
- రూ.119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం

# పోలవరం ఆంధ్రప్రదేశ్ ఆధునిక దేవాలయం

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరం పూర్తి చేయడం ద్వారా ఇటు ఉత్తరాంధ్ర అటు రాయలసీమకు గోదావరి జలాలు అందించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయబోతున్నామని చెప్పారు. ఈ మహా యజ్ఞం ద్వారా రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా చేయడమే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయంగా ఆయన పేర్కొన్నారు. అలాగే పోలవరం సహా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ఓ క్రమపద్ధతిలో పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామన్నారు. ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ఇప్పుడు పెద్ద పీట వేసి, అవి పూర్తి అయ్యేలా చేసింది, చేస్తోంది కూటమి ప్రభుత్వమే.. అని ఆయన చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణాలకు సంబంధించి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా, రాజీ పడే ప్రసక్తే ఉండకూడదని చంద్రబాబు సూచించిన విషయాన్ని రామానాయుడు గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం అయింది. దాన్ని సరి చేస్తే సరిపోతుంది అని నిపుణులు చెప్పినా నాణ్యత, ప్రజా భద్రత విషయంలో రాజీ పడకూడదనే, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. సి డబ్ల్యూ సి డిజైన్స్ ప్రకారమే పోలవరం పనులు జరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ నిపుణుల కమిటీ సూచనలు, ప్రమాణాలు పాటిస్తూ పనులు చేస్తున్నామన్నారు. ఈ పనులను పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిత్యం పర్యవేక్షిస్తుందని..రామానాయుడు



అన్నారు.

అలాగే ప్రాజెక్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు కేంద్రానికి తెలియజేస్తున్నట్లు చెప్పారు.

కొత్త డయాఫ్రం వాల్ 1372 మీటర్లకు గానూ, 1300 మీటర్లు నేటికి పూర్తయిందన్నారు. ఈ నెలాఖరికి మొత్తం పూర్తవుతుందన్నారు. ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచేలా వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని చెప్పారు. ప్రాజెక్ట్ అనుసంధాన పనుల్లో ముఖ్యమైన కుడి, ఎడమ కాలువలను ఈ ఏడాది జూన్ కల్లా పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. నిర్వాసితుల నష్టపరిహారానికి సంబంధించి నాడు 2016లో రూ.700 కోట్ల పరిహారం అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. మరలా కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు దపాలుగా 1900 కోట్లు పంపిణీ చేసి నిర్వాసితులకు అండగా నిలిచారన్నారు. నిర్వాశితులను కొంత మంది మధ్యవర్తులు మీకు మావల్లే పరిహారం అందింది అంటూ మోసం చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చిందని, మధ్యవర్తుల విషయం లో అధికారులు కఠినం గా వ్యవహారించాలని సూచించారు. నిర్వాసితులు కూడా ఇలా మోసానికి పాల్పడే వారిపట్ల జాగ్రత్త గా ఉండాలని సూచించారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై సూచనలు, సలహాలు, విమర్శలు, డిమాండ్స్ వస్తున్నా, వాటిని మనస్ఫూర్తిగా స్వీకరిస్తామని మంత్రి రామానాయుడు చెప్పారు. ప్రాజెక్ట్ నిర్మాణ నాణ్యత పై గాని, భద్రతా ప్రమాణాలు పాటించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన నొక్కి వక్కాణించారు. మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈ ఎన్ సి నరసింహ మూర్తి, ప్రాజెక్ట్ అడ్మిన్ అభిషేక్, మరియు కాంట్రాక్టు ఏజెన్సీ ల ప్రతినిధులు, ఇతర ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వానికి తలవంచని ఏకైక వ్యక్తి

# రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని గట్టిగా సమర్థించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి తలవంచకుండా నిలబడిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆమె కొనియాడారు. మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు.సభకు అధ్యక్షత వహిస్తున్న ప్యానెల్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ తెన్నేటి అనుమతితో ప్రియాంక మాట్లాడారు. ఈ సందర్భంగా అధికార పక్షంపై ఆమె చురకలు అంటించారు. "ప్రతిరోజూ నెహ్రూజీని విమర్శించే వారే, ఈ రోజు ఆయనను ఉటంకించడం చూసి నాకు నవ్వొచ్చింది. ఒక్కసారిగా వారికి నెహ్రూజీపై గౌరవం పుట్టుకొచ్చింది. ప్రజాస్వామ్యాన్ని అత్యంత బలోపేతం చేసింది నెహ్రూజీనే అని ఇప్పుడు చెబుతున్నారు" అని ప్రియాంక వ్యాఖ్యానించగా, ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతు తెలిపారు.అనంతరం రాహుల్ గాంధీని సమర్థిస్తూ, "గత 12 ఏళ్లుగా ఈ ప్రభుత్వం ముందు తలవంచని వ్యక్తి ఈ దేశంలో ఒక్కరే ఉన్నారు. ఆయనే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. ఎందుకంటే లోక్‌సభ నాయకుడు నిజం మాట్లాడటానికి వెనుకాడరు. కానీ, వారు (ప్రభుత్వం) నిజాన్ని జీర్ణించుకోలేరు" అని ప్రియాంక అన్నారు. అంతకుముందు, స్పీకర్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు స్పందించారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలు, నిబంధనలకు అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. "ఏ వ్యక్తి అయినా తనను తాను అన్నింటికీ అతీతుడిగా భావించినప్పుడు, అతడిని నిలదీయడం చాలా ముఖ్యం" అని రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ... రాష్ట్రంలో పెరుగుతున్న ఎండ తీవ్రత, వడగాల్పుల దృష్ట్యా ప్రజల ప్రాణ రక్షణే ప్రథమ కర్తవ్యంగా అధికారులు పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ – 2026' ను మంత్రి ఆవిష్కరించారు. హీట్ వేవ్ మరణాలు లేకుండా శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ఆదేశించారు. విపత్తు నిర్వహణ సంస్థ మరియు ఆర్టీజీఎస్ (=+ూ) నుండి అందే వడగాల్పుల హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, వారిని అప్రమత్తం చేయాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. ఒక్క ప్రాణం కూడా వడదెబ్బ వల్ల పోకూడదనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు బహిరంగ ప్రదేశాల్లో ఎటువంటి పనులు చేయకుండా పనివేళలను రీ షెడ్యూల్ చేయాలని హోంమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పిల్లల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ బారిన పడే వారి కోసం ఆసుపత్రులలో ప్రత్యేక బెడ్లు, మందులు మరియు అంబులెన్సులను సిద్ధం చేయాలని వైద్య శాఖను ఆదేశించారు.

బస్టాండ్లు, మార్కెట్లు, కూడళ్లు మరియు పర్యాటక ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మజ్జిగ, మంచి నీరు పంపిణీ చేయాలని సూచించారు. ఎండల వల్ల పశువులకు ముప్పు కలగకుండా గ్రామాల్లోని నీటి తొట్టెలను ట్యాంకర్లతో నిరంతరం నింపాలని, పశు గ్రాసం విషయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే ఎండల దృష్ట్యా గృహ అవసరాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్ డబ్ల్యూ ఎస్, గ్రామీణాభివృద్ధి వంటి కీలక శాఖలు మండల, గ్రామ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు.




దేవాలయాలు, టూరిస్ట్ స్పాట్ల వద్ద త్రాగు నీటి సదుపాయం, మెడికల్ క్యాంపులు నిరంతరం ఉండాలని జిల్లా కలెక్టర్లను మంత్రి అనిత ఆదేశించారు. వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, నీటి కుంటలు వద్ద ఆడుకునే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నందున అటువంటి చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫైర్ డిపార్టుమెంటు తప్పని సరిగా హాస్పిటల్స్, హోటళ్లు, ప్రవేటు బిల్డింగ్స్ లో వైరింగ్, ఇతర ఫైర్ సేఫ్టీ వంటివి తనిఖీ చేయాలన్నారు. కలెక్టర్లు ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అలాగే ఎండ తీవ్రత సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లు ప్రచారం చేయాలన్నారు. విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అందుకు అధికారులు తమ తమ ప్రణాళికలతో గత వేసవి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలని కోరారు. సమీక్ష సమావేశంలో ఎస్డీఆర్ఎఫ్ ఐజిపి రాజకుమారి, ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, ఫైర్ డిపార్టమెంట్ అడిషనల్ డైరెక్టర్ జ్ఞానసుందర్, జిల్లాల నుంచి కలెక్టర్లు, డిఆర్వోలు వర్చువల్ గా, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌పీజీ సిలిండర్ బుకింగ్ గడువు పెంపు

దీంతో 21 రోజుల లాకిన్ నిబంధన తీసుకొచ్చారు. తాజాగా ఆ గడువును 25 రోజులకు పెంచారు. ఇళ్లలో వినియోగించే వంటగ్యాస్ సిలిండర్‌పై కేంద్రం ఇటీవల రూ.60 భారం మోపింది. వాణిజ్య సిలిండర్లపై రూ.114.5 పెంచింది. మరోవైపు గృహ వినియోగదారుల ఎల్‌పీజీ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, కమర్షియల్ వినియోగదారులకంటే గృహ వినియోగదారులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయిల్ రిఫైనరీలకు కేంద్రం సూచించింది. ఎల్‌పీజీ విక్రయానికి అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే వంటి దేశాలు ముందుకొచ్చాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ ఇప్పటికిప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే అవకాశం లేదని పేర్కొన్నాయి. ప్రస్తుతానికి దేశంలో సరిపడా పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ నిల్వలు ఉన్నాయని వెల్లడించాయి.

### త్వరలో టైటానియం, స్ట్రాటజిక్

## మెటీరియల్స్ మిషన్

రాష్ట్రంలో లభిస్తున్న మినరల్స్‌ను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ఈ సందర్భంగా ప్రతిపాదనలు ముఖ్యమంత్రి ముందుంచారు. అందులో ఒకటి శ్రీకాకుళంలో టైటానియం పార్క్, సంవత్సరానికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం. రెండవది అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్, సంవత్సరానికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం. మూడవది మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్. ఈ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, మైనింగ్, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## -ఎంపీ వల్లభనేని బాలసౌరి






(ప్రజాభూమి ప్రతినిధి) తాళ్లపాలెం (మచిలీపట్నం):
ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలను చూపేందుకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల సౌరి మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకు న్నారు. ఆదివారం కృష్ణాజిల్లా మచిలీపట్నం నియోజక వర్గం, తాళ్లపాలెం పంచాయతీ పరిధి లోని జొన్నలవారి మోడి గ్రామంలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. రైతు లతో ముఖా ముఖి – సమస్యలపై ఆరాఈ సందర్భంగా గ్రామ రైతులు ఎంపీ బాలసౌరి ని కలిసి తమ సాగు కష్టాలను, గ్రామ సమస్యలను వివరిం చారు. రైతుల విన్నపాలను ఓపికగా విన్న ఎంపీ, వారి సమస్యల పట్ల సాను కూలంగా స్పందించారు.

క్షేత్రస్థాయి పరిశీలన: త్వరలోనే సంబం ధిత అధికారులతో కలిసి స్వయంగా పంట పొలాలను సందర్శిస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

నివేదికకు ఆదేశం: గ్రామంలో ఉన్న తక్షణ అవసరాలు, సాగునీటి సమస్యలపై పూర్తిస్థాయి లో సంబంధిత అధికారులతో కలిసి నివేదికను సిద్ధం చేయాలని డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ కి తెలియజేశారువిద్యుత్ సమస్యపై తక్షణ నిర్ణయంజొన్నలవారి మోడి గ్రామంలో వేరుసెనగ సాగు ఎక్కువగా ఉందని, పంటకు నీరందించేందుకు విద్యుత్ సౌకర్యం (కరెంట్ స్తంభాలు) అత్యవసరమని రైతులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీ బాలసౌరి గారు స్పందిస్తూ.. తక్షణమే 25 విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.తమ సమస్యను చెప్పిన వెంటనే సానుకూలంగా స్పందించి, పరిష్కారం దిశగా అడుగులు వేయించిన ఎంపీ బాలసౌరి పట్ల గ్రామస్తులు మరియు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా దర్బార్ వేదిక ప్రజల సమస్యలు పరిష్కారం కోసం

## ఈ ప్రభుత్వం అవినీతి, అరాచకాలను ప్రోత్సహించదు

### -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధికోడూరు:
ఈ ప్రభుత్వం అవినీతి, అరాచకాలను ప్రోత్సహించదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం కోడూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే 59 అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి పరిష్కారాలు చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరులో ఉపాధి హామీ నిధులతో తారు రోడ్డు నిర్మాణాన్ని కొందరు అడ్డుకునే ప్రయత్నం చేయడంపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దాదాగిరీ చేస్తామంటే లొంగవద్దన్నారు. ఎవరో బెదిరిస్తే భయపడవద్దన్నారు. ఈ ప్రభుత్వం అవినీతి, అరాచకాలను ప్రోత్సహించదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అధికారాలను కూడా లాక్కునేలా బెదిరించే ప్రయత్నం చేసే వారికి లొంగిపోతే ఇక ప్రజలకు తాము ఏం ధైర్యం ఇస్తామని ప్రశ్నించారు. ఎవ్వరైనా సరే అధికారులను భయపెట్టేందుకు ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితుల్లో భయపడవద్దని మీ వెనక నేను నిలబడతా..అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం న్యాయబద్ధంగా పనిచేయాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించి పని చేయాలని ఎవరు కోరినా ఒప్పుకోవద్దని స్పష్టం చేశారు. ఎవరికీ తలవంచాల్సిన పని లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి విషయాలను ఎట్టి పరిస్థితిలో ప్రోత్సహించరని స్పష్టం చేశారు. కోడూరు పంచాయతీలో నిధుల దుర్వినియోగం ఘటనపై తీసుకున్న చర్యలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. కచ్చితంగా కోడూరు రోడ్డు ఘటన సీఎం దృష్టికి వెళుతుందన్నారు. అవినీతిరహిత, పారదర్శక, చట్టబద్ధ పరిపాలన అందించాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనల ప్రకారమే నియోజకవర్గంలో పనిచేస్తున్నామని, తదనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ర్యాంకుల్లో అవనిగడ్డ నియోజకవర్గానికి రాష్ట్రంలో 11వ ర్యాంకు, జిల్లాలో మొదటి ర్యాంకు లభించాయని తెలిపారు. అధికారులు ఎవరో ఒకరి బెదిరింపులకు భయపడవద్దని, చట్టం అనుసరించి ముందుకు వెళ్లాలని, మీ వెనక నేనుంటానని స్పష్టం చేశారు. అరాచకాలు, అవినీతికి తాను వ్యతిరేకం అన్నారు. తప్పుడు పనులు చేసే వారిని ప్రోత్సహించేది లేదన్నారు. అరాచకాలు, బెదిరింపులకు లొంగేది లేదన్నారు. తాము ప్రజల కోసం పనిచేస్తున్నామని, వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీడీఓ సుధా ప్రవీణ్, ఇంచార్జి తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**-సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ72మందికి రూ.74లక్షలు సహాయం**
**-కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో 1,210మందికి రూ.9.90కోట్లు సహాయం**




ప్రజాభూమి ప్రతినిధి,అవనిగడ్డ:
పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులు 72మందికి రూ.73,69, 679లు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు పేదల వైద్య ఖర్చులకు నియోజకవర్గంలో 1,210మంది లబ్ధిదారులకు రూ.9,90,02,384లు సహాయం అందచేసినట్లు తెలిపారు. పేదలు తమ వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం కోరుతూ సమర్పించే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలిపారు.

# క్రీడలలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఎదగాలి...

## మచిలీపట్నం అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:
రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఆదివారం మచిలీపట్నం ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ షటిల్ పోటీలను మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. మచిలీపట్నంలో యువత ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయిలో క్రీడలో నిర్వహించటం అభినందనీయమని బాలాజీ అన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేయడానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకుని ఆడాలని ఒలంపిక్స్ లో భారత దేశ పతకాల సంఖ్య పెరగాలని బాలాజీ అన్నారు. కృష్ణాజిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఝాన్సీ రాణి మాట్లాడుతూ పది నెలలపాటు క్రీడలు నిర్వహిస్తామని, ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ఆన్లైన్లో స్లాట్ ద్వారా క్రీడాకారులకు సమయం కేటాయింపు జరుగుతుందని తెలియజేశారు 45వ డివిజన్ ఇన్చార్జి రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్ మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష ఆధ్వర్యంలో మచిలీపట్నంలో క్రీడలకు మరింత ప్రోత్సాహాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న క్రీడలను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని ఫణి కుమార్ అన్నారు. ఆదివారం ఉదయం నుండి వివిధ జట్లకు పోటీలు నిర్వహించి సాయంత్రం విజేతలకు బహుమతులు లంకి శెట్టి బాలాజీ అందజేశారు





# ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదాం

**- పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలి**
**- సూర్యాంధ్ర ప్రగతి శకటాల ద్వారా జనజాగృతికి శ్రీకారం**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
సౌరశక్తి వినియోగంపై ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదామని.. పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సూర్యాంధ్ర ప్రగతి శకటాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈఎఫ్ఐ) - సూర్యాంధ్ర ప్రగతి రథ శకటాలను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి లభించడంతో పాటు పర్యావరణ హిత జీవితానికి ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో అమల్లో ఉన్న పీఎం సూర్యఘర్ - ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా 60 శాతం వరకు రాయితీతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని విద్యుత్ వినియోగదారులు ఉత్పత్తిదారులుగా మారొచ్చన్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మడం ద్వారా అదనపు ఆదాయం కూడా పొందవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ స్వయం సమృద్ధితో విద్యుత్ కొనుగోలుపై ఆధారపడాల్సిన అవసరం లేదన్నారు. ఇంటి యజమానులు, అపార్టుమెంట్లు, హౌసింగ్ సొసైటీలు, చిన్న, మధ్యతరహా వ్యాపారస్తులు, రైతులు పథకానికి అర్హులని వివరించారు. పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు ఎన్ఎస్ఈఎఫ్ఐ - సూర్యాంధ్ర ప్రగతి రథాల ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ రథం ద్వారా పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ వివరాలు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని, ఎన్ఎస్ఈఎఫ్ఐ సీఈవో సుబ్రహ్మణ్యం పులిపాక మార్గనిర్దేశనంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి సీహెచ్ ఉదయ్ తెలిపారు.

# కక్షి దారులకు సత్వర న్యాయమే లోక్ అదాలత్ ల ముఖ్య ఉద్దేశం

**కృష్ణా జిల్లా జడ్జి జి. గోపి**




ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:
పెండింగ్ లో ఉన్న రాజీ పడదగ్గ సివిల్ మరియు క్రిమినల్ కేసులను సత్వరమే పరిష్కరించడమే జాతీయ లోక్ అదాలత్ యొక్క ముఖ్య ఉద్దేశం అని కృష్ణా జిల్లా జడ్జి జి. గోపి అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోనిజిల్లా న్యాయ సేవాసదనము లో న్యాయమూర్తుల న్యాయవాదుల సంయుక్త సమావేశానికి జిల్లా జడ్జి జి.గోపి ముఖ్యఅతిథిగా విచ్చేశారు మార్చి 14వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా మచిలీపట్నం విజయవాడ గుడివాడ నందిగామ నూజివీడు తో సహా అన్ని న్యాయస్థానాలలో లో లోక్ ఆదాలత్ బెంచ్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా జడ్జి వివరించారు. కేసులు సత్వర పరిష్కారానికి న్యాయవాదులు పోలీసులు ఇతర అధికారులు సహకరించాలని ఆయన తెలియజేశారు. సత్వర న్యాయం పొందడం ద్వారా ప్రజలకు న్యాయవ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఇటీవల భూపాల్ లో జరిగిన జాతీయ స్థాయి న్యాయమూర్తుల సమావేశంలో పాల్గొన్న కృష్ణా జిల్లా జడ్జి జి. గోపి లోక్ ఆదాలత్ మరియు మీడియేషన్ యొక్క వివరాలను తెలియజేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇటీవల కృష్ణా జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మీడియేషన్ పై ప్రత్యేక సదస్సు నిర్వహించి కేసులు పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చిన విషయం జిల్లా జడ్జి తెలియ చేశారు. జిల్లా కోర్టులో కేసుla పరిష్కారం కోసం వివిధ బెంచ్ లు న్యాయమూర్తులు న్యాయవాదులతో ఏర్పాటు చేసినట్లు, కక్షిదారులు తమ కేసులను లోకాదాలతో పరిష్కరించుకుని తగిన న్యాయం పొం దాలని అన్నారు. చిన్న చిన్న తగాదాలు పరిష్కారం చేసుకోవడం ద్వారాగ్రామాల్లో శాంతి భద్రతలకు కాపాడటానికి లోక్ ఆదాలత్ లు దోహదపడుతుందని అన్నారు. కేసులను సత్వరమే పరిష్కరించడం ద్వారా కక్ష దారులకు న్యాయ వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని తద్వారా కొత్త కేసులు ముందుకు వస్తాయని అన్నారు. గత లోక్ ఆదాలత్ లో రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానంలో ఉన్న కృష్ణాజిల్లాను మొదటి స్థానం స్థాయికి తీసుకురావాలని అందుకు న్యాయమూర్తులు న్యాయ వాదులు పోలీస్ అధికారులు కక్షిదారులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని అన్నారు. లోక ఆదాలత్ లో పరిష్కారం చేసుకున్న సివిల్ ధావాలకు కోర్టు ఫీజు తిరిగి కక్షిదారులకు చెల్లిస్తారని అందుకోసం కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తో కూడా మాట్లాడినట్లు జిల్లా జడ్జి తెలియజేశారు. దేశవ్యాప్తంగా మార్చి 14వ తారీఖున జాతీయ లోక్ ఆదా లత్ ద్వారా కేసులు పరిష్కరించబడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా న్యాయసే వాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ రామకృష్ణయ్య, కృష్ణా జిల్లా అదనపు జిల్లా జడ్జీలు జీ. వెంకటేశ్వర్లు, బి.బాబు నాయక్ ఎస్. సుజాత మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. పోతురాజు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్, పేర్ని సురేష్, మాజీ అసిస్టెంట్ గవ ర్నమెంట్ ప్లీడర్లు గంజి నాగేంద్రం, సిద్ధినేని సాయిబాబు, శిర్విశెట్టి నగధర్నాథ్, జి. రమాదేవి దేవి జి. వి రమణ, లంకి శెట్టి సాయి ఫణి సంతోష్, ఎం. సువర్ణ సోమరాజు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# "సీఎంఆర్ఎఫ్" నూతన జవజీవాలు అందిస్తుంది

## కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న కుటుంబాలకు నూతన జవజీవాలు అందిస్తుందని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు.కానూరు పంచా యతీ లో చిన్న కానూరు గ్రామంలో మంగళ వారం గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో వంకా సింధు కి 62500/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు.బైక్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన సింధూ కుటుంబాన్ని కలిసి ఆయన ఓదార్చారు. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండడం చూసి కలత చెందారు.కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబంపై వైద్య ఖర్చుల భారం పడకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ను చంద్ర బాబు సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు.వంకా కాశీ ,ఆముదాలపల్లి వెంకటేశ్వరావు, వంకా భాస్కరరావు, చిటికినేటి దేవి ప్రసాద్,బోట్ల వెంకటేశ్వరావు, వంకా నాదేశ్వరావు, మరీదు రఘువరావు, వంకా నాగమల్లేశ్వరావు, గుళ్ళపల్లి శరత్, వంకా శ్రీనివాసరావు, ఆముదాలపల్లి పిచ్చయ్య,ఆముదాలపల్లి భాస్కరరావు లు పాల్గొన్నారు.

# ముమ్మరంగా విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
మచిలీపట్నం మంగళవారం నగరంలో ముమ్మరంగా విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు డి వన్ సౌత్ సెక్షన్ పరిధిలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పి రవీంద్రబాబు, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సిహెచ్ వాసు, డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి .గోవిందరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ విద్యుత్ సిబ్బందికి భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. 34 బ్యాచ్ లుగా ఏర్పడి 3,281 సర్వీసులు తనిఖీ చేశారు. వాణిజ్యానికి అదనంగా 46 కిలోవాట్స్ లోడ్ వాడుతున్న 33 సర్వీసులకు గాను 1.12,750/- రూపాయలు, 359 కిలోవాట్స్ అధిక లోడ్ వాడుతున్న 239 ఇళ్ల సర్వీసులను గుర్తించి 6,28,250/- రూపాయల అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు.

విద్యుత్ చౌర్యం చేయటం నేరమని విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు .ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే 9440812362,9440812363,8331014951 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరినారు.ఈ కార్యక్రమంలో నగర డిఈఈ కె. రామకృష్ణ, డివిజన్ పరిధిలో ఉన్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నూతన సీఐగా సుబ్రహ్మణ్యం



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
ఇబ్రహీంపట్నం సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మొదట ప్రాధాన్యత ఇస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం ఇబ్రహీం పట్నం స్టేషన్లు బాధ్యతలు చేప ట్టిన ఆయనకు ఎస్ఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ నెల 16 నుంచి గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం

**- ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద జిల్లాలో ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 29వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా నిర్వహించే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 1,93,050 పశువులకు టీకాలు వేయాలనే లక్ష్యంతో 34 బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఒక్కో బృందంలో ఒక పశువైద్యుడు, ఒక పారా వెటర్నరీ సిబ్బంది, ఒక పశుసంవర్ధక సహాయకుడు ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్న విషయాన్ని వివరించాలని.. వ్యాధి లక్షణాలు, వ్యాధి వల్ల కలిగే నష్టాలు, వ్యాధి నిరోధక టీకాల వల్ల కలిగే లాభాలను వివరించాలని సూచించారు. నాలుగు నెలల వయసు దాటిన ప్రతి ఆవు లేదా గేదె జాతి పశువులకు తప్పనిసరిగా టీకా వేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా.ఎం.హనుమంతరావు, అధికారులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం

**-జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**
**-బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం**
**- రూ. 62,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**



ప్రజాభూమి ప్రతినిధి,కానూరు:
ప్రమాదాల్లో గాయపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉదయం కానూరు పంచాయతీ పరిధిలోని చిన్న కానూరు గ్రామంలో బైక్ ప్రమాదానికి గురైన వంకా సింధూ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.సింధూ వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 62,500/- ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కును బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రమాదంలో సింధూకు తగిలిన గాయాల తీవ్రతను చూసి సత్యనారాయణ కలత చెందారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సీఎం దార్శనికత: "పేద కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్నారు" అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో వంకా కాశీ, ఆముదాలపల్లి వెంకటేశ్వరావు, వంకా భాస్కరరావు, చిటికినేటి దేవి ప్రసాద్, బోట్ల వెంకటేశ్వరావు, వంకా నాదేశ్వరావు, మరీదు రఘువరావు, వంకా నాగమల్లేశ్వరావు, గుళ్ళపల్లి శరత్, వంకా శ్రీనివాసరావు, ఆముదాలపల్లి పిచ్చయ్య, ఆముదాలపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# UPSC లో 520 వ ర్యాంక్ సాధించిన విజయవాడ చిట్టినగర్ కి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్తె



విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :
UPSC యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ లో విజయవాడ చిట్టినగర్ కు చెందిన మేదర సుధాకర్ ( CI సర్కిల్ ఇన్స్పెక్టర్ ) కుమార్తె హర్షిత UPSC లో 520 ర్యాంకు సాధించడం జరిగింది... ఈరోజు హర్షిత ను జైభీమ్ రావ్ భారత్ పార్టీ JBP రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్, అధికార ప్రతినిధి వై. కొండలరావు, ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు, JBP సోషల్ మీడియా ఇంచార్జ్ పళ్ళెం సురేంద్ర , విజయవాడ సిటీ JBP యూత్ అధ్యక్షుడు మెండు అశోక్ , విజయవాడ JBP West ఇంచార్జి మెండెం విజయశేఖర్, సురేష్ హర్షిత కు భారత రాజ్యాంగంను బహుకరించి బొకే, శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

# స్వచ్ఛ రథం సద్వినియోగం చేసుకోవాలి

## పర్యావరణ పరిరక్షణకు పిలుపు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,కోడూరు:
స్వచ్ఛ రథం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. మంగళవారం కోడూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు అనువుగా, ప్లాస్టిక్ వ్యర్థాలు, పేపర్ వ్యర్థాలు స్వచ్ఛ రథానికి ఇచ్చి నిత్యావసర సరుకులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీడీఓ సుధాప్రవీణ్, ఇంచార్జి తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, జనసేన మండల అధ్యక్షు లు మర్రె గంగయ్య, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, సొసైటీ చైర్మన్ కోట సుబ్బారావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, నాయకులు గుడిసేవ సూర్యనారాయణ, ముద్దినేని చంద్ర రా వు, సిద్ధినేని అశోక్ నాయుడు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, అధికారులు పాల్గొన్నారు.



# ఎర్రకాలువ జలాశయ రొయ్యల సాగు వివాదం.

## అధికారుల హెచ్చరిక ఫ్లెక్సీల చింపివేత




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఎర్రకాలువ జలాశయం సాక్షిగా సాగుతున్న అక్రమ రొయ్యల సాగు బాగోతం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. అక్రమ సాగుదారులపై ఉక్కుపాదం మోపుతామని అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను (ఫ్లెక్సీలను) గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో చింపివేయడం స్థానికంగా కలకలం రేపుతోంది. ప్రభుత్వ ఆదేశాలనే సవాల్ చేస్తూ దుండగులు చేసిన ఈ పనిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఏం జరిగింది?**

జంగారెడ్డిగూడెం జలవనరుల శాఖ అధికారులు, టీ. నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం పక్కన ఒక బహిరంగ హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అందులో జలాశయంలో అనుమతి లేకుండా రొయ్యల సీడ్ వేయడం చట్టరీత్యా నేరం.

**నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.**

అని స్పష్టంగా పేర్కొన్నారు. అయితే, ఈ హెచ్చరికలు తమ అక్రమ వ్యాపారానికి అడ్డు తగులుతాయని భావించిన కొందరు వ్యక్తులు, రాత్రికి రాత్రే ఆ ఫ్లెక్సీని చింపివేసి తమ బరితెగింపును చాటుకున్నారు.

**సవాల్‌గా తీసుకున్న అక్రమార్కులు?**

ప్రభుత్వ యంత్రాంగం నిఘా పెంచామని చెబుతున్నా, అధికారుల బోర్డులనే ధ్వంసం చేయడం చూస్తుంటే.. అక్రమ సాగు వెనుక ఉన్న వ్యక్తులు ఎంతటి తెగింపుతో ఉన్నారో అర్థమవుతోంది. "అధికారుల హెచ్చరికలనే ఖాతరు చేయని వీరు, రేపు ఇంకెంతకు తెగిస్తారు?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**పోలీసుల యాక్షన్ కోసం ఎదురుచూపులు**

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు, విధి నిర్వహణలో ఉన్న అధికారుల ఆదేశాలను ధిక్కరించిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని పౌర సమాజం ఆసక్తిగా గమనిస్తోంది. ఫ్లెక్సీ చింపిన ప్రాంతంలో ఉన్న ఆధారాలను సేకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి, కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ వినిపిస్తోంది.

"చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ధ్వంసం చేయడం తీవ్రమైన నేరం. ఇలాంటి వారిపై ఉక్కుపాదం మోపకపోతే అక్రమ సాగును అరికట్టడం సాధ్యం కాదు." - స్థానిక గ్రామస్తుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేసిన ప్రజా హెల్త్ ఫౌండేషన్.



**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

ప్రజా హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన కిట్స్ పంపిణీ చేశారు. మండలంలోని దొరమామిడి హైస్కూల్ కు చెందిన పదవతరగతి విద్యార్థులు పబ్లిక్ ఎగ్జామ్స్ రాస్తున్న దృష్ట్యా పుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులు, ఫైల్ ఫోల్డర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బుట్టాయగూడెం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి.దుర్గా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోనే లక్ష్యాలను సాధించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరాలని, అది ఒక్క చదువు తోనే సాధ్యమని అన్నారు. ప్రజా హెల్త్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజా హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షుడు కడిమి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుకు పేదరికం అడ్డు రాకూడదనే సంకల్పంతో పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు అది ముందు ఎనౌన్ చేయాలి. భవిష్యత్తులో విద్యార్థుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దారా రాజు, సింగంశెట్టి మనోహర్, నార్లపాటి రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్‌తో గ్రామాలకు జీవనాడి.


-రూ.34.30 లక్షలతో మంచినీరు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన .



**ప్రజా భూమి ప్రతినిధి-కె.గంగవరం**

రామచంద్రపురం నియోజకవర్గం కె .గంగవరం మండలం శివల గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం కింద రూ. 34.30 లక్షలతో 40 వేల లీటర్ల నీటి సామర్థ్యంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్‌కు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మంగళవారం శంకుస్థాపన చేశారు. మండల ప్రజా పరిషత్ అధికారి ఎం. శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామారావు, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కూటమి పార్టీ నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సురక్షిత తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జల జీవన్ మిషన్ పథకం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే మహత్తర కార్యక్రమమని అన్నారు. శివల గ్రామంలో నిర్మించబోయే ఈ వాటర్ ట్యాంక్ పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు శుద్ధమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక దృష్టి సారి స్తున్నారని , ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి త్వరితగతిన ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ అధికారులు, డీసీ నిడదవోలు సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, బీసీ సెల్ మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేంద్ర, ఎంపీటీసీ వాసంశెట్టి నాగమణి, నిడదవోలు రవి, కాకి అప్పారావు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రి బాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి:యాట్ల.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు . మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి శ్రీమతి సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న పూలే దంపతులకు నియోజకవర్గం ఎం..బి. సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు ముఖ్యంగా మహిళలు విద్యకు మార్గదర్శకురాలు సావిత్రి బాయి పూలే. మహిళల చదువు కొరకు 1848 లో పూణే లో మొదటి పాఠశాల ను స్థాపించింది. అప్పుడే వితంతువులు కొరకు ఒక గృహాన్ని స్థాపించింది. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆమె అని తెలిపారు.అటువంటి మహనీయురాలుకి కేంద్ర ప్రభుత్వం తక్షణం అత్యంత ప్రతిష్టాత్మక మైన భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి మంగళవారం చివరి రోజు

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**




పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన సేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఈరోజే చివరి రోజు అని ఏలూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు.400 రూపా యలు చెల్లించి క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటే ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని చెప్పారు.ఫిబ్రవరి 26న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు ఏలూరులో 6 వేలకుపైగా సభ్యత్వాలు నమోద య్యాయని వెల్లడించారు.చివరి అవకాశంగా ఈరోజే సభ్యత్వం పొందాలని ప్రజలకు, యువతకు మరియు మహిళలకు ఆయన పిలుపునిచ్చారు.

# 135 ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు.

- జులై, ఆగస్టు నాటికి అందుబాటులోకి రానున్నాయి.
- ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.
- 135 ప్రాంతాల్లో 600 ఛార్జింగ్ యూనిట్లు
- పీఎం ఈ-డ్రైవ్ తొలిదశలో 135 చోట్ల ఏర్పాటు
- కారు, బైక్, ఆటోలు, భారీ వాహనాల ఛార్జింగ్‌కు సదుపాయాలు
- ఏప్రిల్‌లో టెండర్లు పిలిచేందుకు నెడ్‌క్యాప్ సిద్ధం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏపీ రాష్ట్రంలో నేషనల్ హైవే వెంట 135 ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పీఎం ఈ-డ్రైవ్ పథకం దశలవారీగా 444 ఛార్జింగ్ కేందాలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన రూపొందించింది. వివిధ ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్లు, జెన్‌కో, డిస్కంల దగ్గర అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను ఎంపిక చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో అధికారులు కేంద్రానికి ప్రతిపాదన కూడా పంపారు. కేంద్ర బృందం సుమారు 200 ప్రదేశాలను పరిశీలించింది. ఒక్కొక్క ఛార్జింగ్ యూనిట్ ఏర్పాటుకు సుమారు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో 80 శాతం కేంద్రం భరిస్తుంది. మిగిలిన 20 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వ వాటాగా డిస్కంలు సమకూర్చనున్నాయి. సప్లయ్,ఆపరేషన్, ఇన్‌స్టలేషన్ విధానంలో 5 ఏళ్ల పాటు వీటిని నిర్వహించేందుకు ఆపరేటర్లను టెండరు ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తారు. నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయంలో అధిక భాగం డిస్కం (విద్యుత్ పంపిణీ సంస్థ)లకు వెళ్తుంది. అందుచేత ఒప్పందం ప్రకారం కొంత మొత్తాన్ని ఆపరేటర్లకు చెల్లిస్తాయి.రాష్ట్రంలో ఏటా సుమారు 6,000 కొత్త ఎలక్ట్రికల్ కార్లు, 4,000 ఆటోలు, 40 వేల ద్విచక్ర వాహనాలు రోడ్డెక్కుతున్నాయని లెక్కలు చెబుతున్నాయి. రాబోయే ఏడాదిన్నరలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో భారీ పెరుగుదల ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా నెడ్‌క్యాప్ అధికారులు ఛార్జింగ్ నెట్‌వర్క్ అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారు.

# ఆక్వా రంగానికి...యుద్ధం దెబ్బ


- రెండు ఫీడ్ ప్లాంట్లు బహిష్కరణకు తీర్మానం
- 21వ తేదీలోగా సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన
- జై భారత క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఆక్వా రైతాంగానికి యుద్ధం దెబ్బ తగిలిందని, యుద్ధం పేరుతో కిలోకి రొయ్యల ధరను రూ. 50 తగ్గించి కొంటున్నారని, అలాగే మేత ధర పెంచి అమ్ముతున్నారని ప్రాసెసింగ్, ఫీడ్ ప్లాంట్ల వైఖరి ఈనెల 21వ తేదీలోగా మార్చుకోకపోతే ఈస్ట్, వెస్ట్, కృష్ణ జిల్లాల ఆక్వారైతాంగం 10,000మంది రైతుల తో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జై భారత్ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీభగవన్రాజు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంగళవారం నిర్వహించిన ఆక్వా రైతు సంఘ కార్యవర్గ సమావేశంకు గాంధీ భవన్ రాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. కిలోకూ రు. 4 తగ్గించి విక్రయించాలని కోరిన పట్టించుకోలేదని విమర్శించారు. రాబోయే కాలంలో ఆక్వారైతాంగాన్ని ధరలు పెంచి నడ్డి విరుస్తున్న రెండు ప్రముఖ ఫీడ్ కంపెనీలను త్వరలోనే రైతులు ఎవరూ కొనుగోలు చేయకుండా బహిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఆక్వా రైతాంగ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కమిటీ వేసిన సమస్యలను ఎవరు పట్టించుకున్న పాపానా పోలేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమస్యను స్థానిక మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం కూడా కృషి చేస్తామని గాంధీ భగవాన్ రాజు తెలిపారు. ఈ సమావేశంలో బోనం వెంకట నరసయ్య, మేడిది జాన్ రాజు, పి రాంబద్ర రాజు, పెన్మెత్స సత్యనారాయణ రాజు, అంగర విజయ ప్రసాద్, బుద్ధ రాజు శ్రీనివాస్ రాజు, పి సాయిరాజు, యాల్లమోహన్, ఆలీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కోలంక సొసైటీ మహాజన సభ.



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

గురువారం కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించనున్నట్టు ఆ సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ తమ సంఘం పరిధిలో గల కోలంక, పెద్దలంక, నామవానిపాలెం, రైతులు అంతా ఉదయం 11గంటలకు కోలంక సొసైటీ వద్ద నిర్వహించే ఈ సభలో పాల్గొని సభ జయప్రదం చేయాలని కోరారు.

# జీఎస్టీ వివరాలు సమర్పించాలి



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

జిల్లాలోని ఇంజనీరింగ్, తదితర శాఖల ద్వారా వసూలు కావలసిన జీఎస్టీ వివరాలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంజనీరింగ్, తదితర శాఖల ద్వారా చెల్లించిన బిల్లులకు సంబంధించి వసూలు కావలసిన జీఎస్టీ వివరాలపై మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ నాగార్జునరావులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు, రహదారులు భవనాలు, గృహ నిర్మాణ, ఆర్ డబ్ల్యు ఎస్., పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, తదితర ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించిన కాంట్రాక్టు ఏజెన్సీ ల వివరాలు, చెల్లించిన బిల్లులు, జీఎస్టీ బకాయిల వివరాలను వెంటనే వాణిజ్య శాఖ పన్నుల అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ ప్రైవేట్ సంస్థలు తమ ఉద్యోగుల నుండి వసువులు చేసిన వృత్తి పన్నుల వివరాలు కూడా వెంటనే సమర్పించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జీఎస్టీ అమలులోనికి ముందు జిల్లాలో వివిధ సంస్థల నుండి వసూలుచేయవలసిన 70. 31 లక్షల రూపాయల బకాయిలు కూడా వసూలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, రహదారులు భవనాలు, గృహ నిర్మాణ, ఆర్ డబ్ల్యు ఎస్., పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధుల చెక్కుల పంపిణీ



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

వేలేరుపాడు మండలంలోని శుద్ధ గుంపు, గుల్లవాయి గ్రామాలకు చెందిన ఇరువురికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం జనసైనికులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ మాట్లాడుతూ, శుద్ధ గుంపు గ్రామానికి చెందిన పూరేం దుర్గ, గుల్లవాయి గ్రామానికి చెందిన అంగరేకుల దుర్గమ్మలు అనారోగ్య తో ఆసుపత్రుల్లో వైద్యం పొందుతూ, సీఎం సహాయ నిధి కోసం ఎమ్మెల్యే చెర్రీ బాలరాజుకు విన్నవించుకున్నారని, వీరి నుంచి దరఖాస్తులు అందినది తడుఉగా ఎమ్మెల్యే సీఎం సహాయనిధి కింద పురం దుర్గమ్మకు 50వేల 700 రూపాయలు, అంగిరేకుల దుర్గమ్మకు 25 వేల 600 రూపాయలు మంజూరు చేపించారని పేర్కొన్నారు. తాము ఆ చెక్కులను బాధితులకు అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయటమే కుటమీ ప్రభుత్వ లక్షణం అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జనసైనికులు శ్రీదేవి, కొవ్వాల క్రాంతి కుమార్, షాను, ముత్యాల రావు తదితరులంతా పాల్గొన్నారు.

# మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే

- మహిళల జీవితాల్లో కాంతి జ్యోతి నింపిన ప్రేమ స్వరూపిణి
- వర్ధంతి పురస్కరించుకుని ఘన నివాళులు.




**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యమని, మహిళల హక్కుల కోసం పోరాడిన భారతీయ తొలి ఉపాధ్యాయిని, కవయిత్రి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే నేటితరానికి ఆదర్శమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం పేరుకొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే మహిళా విద్య అభివృద్ధికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమాజంలో మహిళలకు విద్య అందేలా ఎన్నో అవరోధాలను ఎదుర్కొని పోరాడిన మహానుభావురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళల సాధికారతకు, సమాన హక్కులకు ఆమె చేసిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.అలాంటి మహోన్నత మహిళను స్మరించుకోవడం ప్రతి ఒక్కరికీ గౌరవకరమని, ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, తెలుగుదేశం పార్టీ రామచంద్రపురం పట్టణ ఉపాధ్యక్షులు చందమామ వాసు, ద్రాక్షారామం సొసైటీ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకె సాంబశివరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీశంకర్, యువ నాయకులు కుడుపూడి ఫణి తేజ, ప్రకాష్ కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

బుధవారం 11, మార్చి 2026

# పుష్కరాలకు దేవాలయాల అభివృద్ధి వేగవంతం

- వానపల్లి, పొడగట్లపల్లి గ్రామాల్లో రూ.2.53 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మంగళవారం ఆయన వానపల్లి, పొడగట్లపల్లి గ్రామాల్లో సుమారు రూ.2.53 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, కొన్ని పనులను ప్రారంభించారు. మొదటగా ప్రముఖ పుణ్యక్షేత్రం వానపల్లి పళ్ళాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీజీఎఫ్ నిధులు రూ.18.67 లక్షలు, గ్రామస్తుల విరాళాలు రూ.9.33 లక్షలు కలిపి మొత్తం రూ.28 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఆలయ ప్రాకార గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే సీజీఎఫ్ నిధులతో రూ.85 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాకార మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ధర్మకర్తలు, దాతలను అభినందించారు. ఆలయం వద్ద రహదారి విస్తరణ, ఇన్ గేట్, ఔట్ గేట్ నిర్మాణాలపై స్థానికులు కోరినట్లు తెలిపారు. ఆ పనులు కూడా త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలయాన్ని సందర్శించిన సమయంలో ప్రహరీ గోడ, షెడ్లు, పార్కు వంటి అభివృద్ధి పనులు చేపట్టి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారని గుర్తుచేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమన్వయంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ వ్యాప్తంగా పుష్కర ఘాట్లు, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం వానపల్లి గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన రహదారి మరమ్మతు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తర్వాత పొడగట్లపల్లి గ్రామంలో 2027 గోదావరి పుష్కర నిధులతో రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న శ్రీ ఉప్పలపాటి జానకి అమ్మ అన్నదాన సత్రం భవనానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, వానపల్లి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్దింశెట్టి ఆదినారాయణ, సభ్యులు, ఉప్పలపాటి జానకి అమ్మ అన్నదాన సత్రం పాలకమండలి చైర్మన్ గోపిశెట్టి సత్యనారాయణ, సభ్యులు, అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి టీకాలు వినియోగించు కోవాలి.

-కాజులూరు ఎంపిడివో రాంబాబు.





ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

మహిళల్లో గర్భాశయ కాన్సర్ ప్రమాదాన్ని నీ వారించే హెచ్ పి వి టీకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని కాజులూరు ఎంపిడివో జె.రాంబాబు కోరారు. ఈమేరకు మంగళవారం కాజులూరు మండలం దుగ్గుదురు గ్రామపంచాయతీ పరిధిలోని గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నందు హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించారు . అనంతరం భారత ప్రభుత్వం సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ క్యాన్సర్) నివారణలో భాగంగా 14 సంవత్సరములు నిండి – 15 సంవత్సరముల లోపు ఉన్న బాలికలకు ఉచిత హెచ్ పి వి టీకా పై అవగాహన కల్పించారు. అనంతరం బాలికలకు టీకాలు వేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాజులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ మహిళల్లో వచ్చే ప్రాణాంతక గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను అరికట్టే లక్ష్యంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ ఉచిత హెచ్ పి వి వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రారంభించినదని పేర్కొన్నారు .బాలికలకు చిన్న వయసులోనే రక్షణ కల్పించడమే ఈకార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు హెచ్ పి వి టీకా తీసుకోవడం వల్ల గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని నివారించవచ్చుని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ టీకాలు అందుబాటులో ఉంటాయని, కావున గ్రామస్థాయిలో ఈ సమాచారాన్ని ప్రచారం చేసి బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గుదురు పి హెచ్ సి నుండి డాక్టర్ సుప్రియ, డాక్టర్ స్వాతి,గ్రామపంచాయతీ సర్పంచ్ పి. వెంకటలక్ష్మి , స్థానిక కూటమి నాయకులు,మెడికల్ సిబ్బంది తదితర గ్రామస్తులు హాజరయ్యారు.

## క్యాన్సర్ నివారణకు ఎచ్.పి.వి వాక్సిన్ అందజేత



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

బాలికలలో గర్భస్థ కేన్సర్ వ్యాధి సోకకుండా నివారణకు గాను 14 సంవత్సరాల బాలికలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అద్వర్యం లో ఉచితంగా ఎచ్.పి.వి. వాక్సిన్ అందించే కార్యక్రమాన్ని తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అంద చేశారు. ఈ సంధర్భంగా డిప్యూటీ డి.ఎం. అండ్ ఎచ్.ఓ జె.సంధ్య మాట్లాడుతూ ఈ వాక్సిన్ వల్ల రాబోయే తరం ఆడపిల్లలకు కేన్సర్ రాకుండా నిరోధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మద్దిపాటి ప్రకాశం, మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గారావు, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, బీజేపీ మండల నాయకులు ఇందుగుల రామకృష్ణ, తిగిరిపల్లి కనకరత్నం, అన్నంరెడ్డి రమణ, బోడపాటి గంగరాజు, కోడి శంకరం, హాస్పిటల్ డా. అన్నపూర్ణ, డా. సుచందన సిబ్బంది మరియు ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వంతోనే ప్రజలకు నాణ్యమైన వైద్యం




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

నియోజక వర్గం లో ప్రజలకు వైద్య ఖర్చులకై కోట్లాది రూపాయలు సి.ఎం రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం అందిస్తున్న ఘనత ఎన్డీయే ప్రభుత్వనిదే అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు పేర్కొన్నారు.తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన మైలవరపు వీర వెంకట సత్యనారాయణ అనే వ్యక్తి ఆరోగ్య ఖర్చులకై మంజూరైన 40 వేల రూపాయల చెక్కు ఎమ్మెల్యే అందించారు. కాగా పెద్దేవం మరియు సూరయ్యపేట గ్రామాల్లో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పాడే గేదెలకు సంబంధించి ఏ.ఈ.ఈ.పి.డి.సి.ఎల్ ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ ను పాడి రైతులు వనిమిరెడ్డి దుర్గా ప్రసాద్ రూ. 80,000, సూరయ్య పేటకు చెందిన అడ్డా చిన్నరాములుకు రూ. 3,00,000, దాసరి సుబ్బారావు కు రూ. 80,000 అందించారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, ఏ.ఎం.సి నాదెళ్ల శ్రీరామ్, మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గాప్రసాద్, కొటూరు వెంకట్రావు, బోడపాటి గంగరాజు, కోడి శంకరం, బిజెపి నాయకులు ఇందుగుల రామకృష్ణ, తిగిరిపల్లి కనకరత్నం, బట్టు రమేష్, నామన చిన బూరయ్య, శ్రీను, అన్నమరెడ్డి రమణ, ఎలక్ట్రికల్ ఏ.డి నాయక్, ఏ.ఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ఉపాధ్యాయుల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకోవటం తో పాటు, తనను గెలిపించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పుకునేందుకు ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ తాళ్లపూడి మండలానికి విచ్చేసారు. మంగళవారం తాళ్లపూడి మండలం లోని పలు పాఠశాలలో ఉపాధ్యాయులను కలిశారు. ఉపాధ్యాయులు చెప్పిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాళ్లపూడి హైస్కూల్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. బోధనేతర పనులు రద్దు చేసి, విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఐచ్ఛిక సెలవులు, స్థానిక సెలవులపై నిర్ణయాధికారాన్ని ఎంఈఓలు, హెచ్ఎంలకు కల్పించాలన్నారు. అలాగే, 11వ పీఆర్సీ గడువు ముగిసి 32 నెలలవుతున్నా పట్టించుకోని 12పీఆర్సీ కమిటీ చర్యలను దుయ్యబట్టారు. వెంటనే పీఆర్సీ వేసి 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలు ఇవ్వాలని, రూ.30 వేల కోట్ల బకాయిల చెల్లింపునకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, 2003 డీఎస్సీ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, ఎంటీఎస్, కేజీబీవీ కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అప్గ్రేడ్ అయిన పాఠశాలల్లో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని గోపీ మూర్తి డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.మనోజ్ కుమార్, మండల శాఖ అధ్యక్షులు బి శంకర్, ప్రధాన కార్యదర్శి టి క్రాంతి కుమార్, జిల్లా కౌన్సిలర్స్ సిహెచ్ శ్రీనివాస్, కె కృష్ణవేణి, ఎమ్ రాజకుమారి, కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి డి రాము మరియు యుటిఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిబద్ధతతో ప్రభుత్వ కార్యకలాపం నిర్వహించాలి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ప్రజల సమస్యల పరిష్కరించడం, ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడం లో నిబద్ధతతో పని చేయాలని మండల స్థాయి అధికారులకు కొవ్వూరు ఇన్చార్జి ఆర్డీవో ఎం.రాజారమేష్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. కోవ్వూరు ఆర్డీఓ గా భాద్యతలు చేబట్టిన అనంతరం మొదటి సారిగా తాళ్లపూడి మండలానికి విచ్చేసారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన తహశీల్ధార్ లక్ష్మీ లావణ్య , ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, ఎస్సై టి.రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ కె.ఎస్.వీరన్న, తాళ్లపూడి పంచాయతీ కార్యదర్శి సుభాషిణి లతో వివిధ అంశాల పై సమీక్షించారు.

## కుష్టు రోగులకు దుప్పట్లు ప్లాస్టిక్ టూల్స్ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ద్రాక్షారామంలో ముత్యాలమ్మ గుడి వద్ద సుమారు 130మంది కుష్టిరోగులకు దుప్పట్లు, టవల్స్, ప్లాస్టిక్ స్టూల్స్, బన్ ప్యాకెట్స్ మరియు భోజనాలను పొట్టి పోతుల రామకృష్ణ, శాకా బాబి,నామా వెంకన్న బాబు,కాకిలేటి సూరిబాబు, పోలిశెట్టి కృష్ణ, కర్రి శంకర్రావు, శేర్ తేజాల సహకారంతో ఏర్పాటు చేసి వారికి అందజేసారు. డిపిఎమ్ఆర్ కార్యక్రమంలో అదనపు వైద్యాధికారి డాక్టర్ భరత లక్ష్మి పాల్గొని ప్రారంభ దశలో వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని ఈసంధర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దాతలకు ఈసంధర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మాదవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో కుష్టి వ్యాధిగ్రస్తులకు సేవ చేయడానికి మాతోపాటు దాతలు కూడా ముందుకు రావడం అభినందనీయమని వ్యాధిగ్రస్తులు అంతా సమాజంలో మీకు తెలిసిన వారికి చర్మంపై ఎటువంటి మచ్చలున్న వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియపరిచి వ్యాధిని ప్రారంభ దశలో అరికట్టడానికి మీ వంతు కృషి చేయాలని కోరారు . తెలగాని తిలక్ బాబు పెద్దలు మాట్లాడుతూ ఈ డిపార్ట్మెంట్లో పని చేస్తున్న ఉద్యోగులంతా అభినందనీయులని కొనియాడారు .ఈ కార్యక్రమానికి సహకరించిన గందం సత్తిబాబు,అమలకట్ట గంగాధర్, నక్కాభీ శంకరంని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ముప్పనపల్లి గణేష్ ,చోడిశెట్టి శివాజీ, అడవి కుమార్, పెన్నాడ బుచ్చిరాజు, కొండమూరి కొండబాబు, ఆకేటిసురేష్ ద్రాక్షారామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లల త్వరిత గుర్తింపుపై విలేజ్ హెల్త్ వర్కర్లకు శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

దివ్యాంగ పిల్లలను తొలి దశలోనే గుర్తించి వారి వికలాంగత్వ తీవ్రతను తగ్గించేందుకు గ్రామ స్థాయిలో పనిచేసే ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పారా సంస్థ సీబీఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు అధ్యక్షతన ఉబలంక, ర్యాలీ సెక్టర్ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు, ఎంఎల్ హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలకు “దివ్యాంగ పిల్లల త్వరిత గుర్తింపు – సమన్వయం” అంశంపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీబీఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు మాట్లాడుతూ, మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో ఉండే సమస్యలను తొలిదశలోనే గుర్తిస్తే వారి వికలాంగత్వ తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పిల్లల అభివృద్ధిలో గ్రామస్థాయిలో పనిచేసే ఫ్రంట్ లైన్ హెల్త్ వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. దివ్యాంగ పిల్లలను ఎలా గుర్తించాలి, ఏ లక్షణాలను గమనించాలి, అవసరమైనప్పుడు ఎలాంటి వైద్యులకు రిఫర్ చేయాలి వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న ల్యాంప్ అడ్వకేసీ కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, వివిధ రాయితీలు, సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. అలాగే ప్రతి గ్రామస్థాయి కమిటీల్లో దివ్యాంగులకు భాగస్వామ్యం కల్పించడం అవసరమని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, గ్రామస్థాయి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కో ఆర్డినేటర్స్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర విద్యార్థి విభాగం మద్దింశెట్టి దుర్గాప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా నియమితులైన మద్దింశెట్టి దుర్గ ప్రసాద్ మంగళవారం మాజీ మంత్రి, అమలాపురం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వ రూప్‌ని మరియు అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ని మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విశ్వరూప్ మరియు అమలాపురం నియో జకవర్గం కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ. విద్యార్థి విభాగం ద్వారా యువతను ఏకం చేసి, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేయాలని దుర్గ ప్రసాద్ ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు సంసాని నాని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర ,కౌన్సిలర్ కొల్లాటి దుర్గాబాయి ,భరణకాని బాబు ,అల్లవరం మండల ఎంపీపీ ఇళ్ల శేషారావు,తిక్క ప్రసాద్ ,జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు తోరం గౌతం,కొల్లటి పట్టాభి ,కట్టోజు రాము ,ఇలకోటి రాంబాబు ,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ చింతా అనురాధ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ మహానాడు అధ్యక్షులు పిల్లి సుబ్రహ్మణ్యం వైయస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జున్నూరి బాబీ , మట్టపర్తి నాగేంద్ర , సత్యం కాపు ,అంబికా శ్రీను , గుత్తుల ధర్మ, గుత్తుల ఏసుబాబు , చప్పిడి శోభన్ బాబు, కుడుపూడి త్రినాధ్ , కుడుపూడి శ్రీనివాస్, దొంగ సింహాచలం , ముంగర ప్రసాద్ , పితాని చిన్నా రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పత్రా ముత్యం ఆశయాలు కొనసాగిస్తాం: సిపిఎం



ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

అమరజీవి కామ్రేడ్ పత్ర ముత్యం 12వ వర్ధంతి కార్యక్రమాన్ని తుమ్మల గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన స్థూపం వద్ద ముత్యం చిత్ర పటానికి పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, సీసం సురేష్ పూల మాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్ మాట్లాడుతూ బ్రతికున్నన్ని రోజులు ఆదివాసి ప్రాంత సమస్యలపై గిరిజనులను చైతన్యం చేస్తూ,ఐక్య పోరాటాలు నిర్వహించి ఎర్రజెండా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను పరిష్కరించే విధంగా ఎనలేని కృషి చేసిన వ్యక్తి అమరజీవి కామ్రేడ్ పత్ర ముత్యం అని అన్నారు. మావోయిస్టులు 2014 లో అర్ధాంతరంగ ముత్యంను హతమార్చడం దిగజారు తనానికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఆదివాసి ప్రాంత వ్యతిరేక విధానాలపై, ఆదివాసి హక్కులు చట్టాలు రక్షణకై ఎర్రజెండా ఆధ్వర్యంలో విస్తృతంగా పోరాటాలు నిర్వహించడమే ముత్యంకిచ్చే నివాళి అని వారన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ పేరుతో గిరిజనుల హక్కులు కాలరాయడమే కాకుండా, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఖనిజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకు ప్రభుత్వాలు సిద్ధపడుతున్నాయని విమర్శించారు. తుని కాకు పంటను, ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చడం ద్వారా గిరిజనులు సంపాదించే రెండో పంటల ఆదాయాన్నికి గండి కొడుతున్నాయని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పన గాలికి వదిలేసారని హెద్దేవా చేశారు. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసి ప్రాంతంలో జరుగుతున్న నష్టదాయకమైన విధానాలపై యువత మేలుకోవాలని, సిపిఎం చేసే పోరాటాలకు అండగా నిలబడి హక్కులు చట్టాలు రక్షణకు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆదివాసీలను ఐక్యం చేసి పోరాటాలు విస్తృతం చేయడమే ముత్యంకిచ్చే నివాళి అని, ఆ దిశగా ముత్యం ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మొట్టుం రాజయ్య, మల్లం సుబ్బమ్మ, పోడియం లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, వేక రాజ్ కుమార్,చింతా రాంబాబు, పత్రా రమేష్, కలుముల మల్లేష్, సోడి రాఘవయ్య, సోడి రెడ్డి, పొడియం జానీ, రామారావు, కలుముల ముత్తయ్య, సోడి దుర్గారావు, ముత్యం కుటుంబ సభ్యులు రాధాకృష్ణ, పాపారావు, చిట్టెమ్మ, నాగమణి, జయ తదితరులు పాల్గొన్నారు.

## 14, 15వ తేదీలలో గుత్తి కోట ఉత్సవాల నిర్వహణ -పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించాలి

### -ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఈనెల 14, 15వ తేదీలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఉత్సవాలను పెద్దఎత్తున జయప్రదంగా నిర్వహించాలని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుత్తి కోట ఉత్సవాలు – 2026పై సమన్వయ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శనివారం, ఆదివారంలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, గుత్తిలోని ఫుట్బాల్ గ్రౌండ్లో రెండు రోజులు పాటు భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సహకారం, సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. గుత్తి కోట ఉత్సవాల నిర్వహణ కోసం ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీ, ప్రోటోకాల్, రిసెప్షన్ అండ్ అకామిడేషన్ కమిటీ, పబ్లిసిటీ కమిటీ, స్టేజ్ కమిటీ, కల్చరల్ ప్రోగ్రామ్స్ కమిటీ, ఎగ్జిబిషన్ స్టాల్స్ కమిటీ, ఈవెంట్స్ కమిటీ, ఫోర్ట్ కమిటీ, ఫుడ్ కమిటీ, మెమెంటోస్ కమిటీ, శానిటేషన్ అండ్ డ్రింకింగ్ వాటర్ సప్లై కమిటీ, పబ్లిక్ మొబైలైజేషన్ కమిటీ, ట్రాన్స్పోర్టేషన్ కమిటీ, స్కూల్ కాంపిటీషన్స్ కమిటీ, సేఫ్టీ, సెక్యూరిటీ అండ్ పార్కింగ్ కమిటీ, మెడికల్ క్యాంపుల కమిటీ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సవాలను ఆయా శాఖల జిల్లా అధికారులు బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, ఆయా శాఖల పరిధిలో వివిధ కార్యక్రమాలను చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఖ్యాతి పెంపొందించేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు ఏర్పాటు ఉండాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, రోడ్లు పరిశుభ్రంగా ఉంచడం, క్లీనింగ్ అండ్ శానిటేషన్ ఏర్పాటు, విస్తృతంగా ప్రచారం నిర్వహించడం చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆయా శాఖలో పరిధిలో స్టాల్స్ ఏర్పాటుచేయాలని, వివిఐపి, ప్రోటోకాల్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఉత్సవాల కోసం బందోబస్తు జాగ్రత్తగా చేయాలని, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గుత్తి కోట ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఆర్బిఎస్కే.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్, మెప్మా పీడీ విశ్వజ్యోతి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎల్డివో విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారి శైలేంద్ర, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, గుత్తి తహసిల్దార్ పుణ్యవతి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ 2025 డిజిటల్ పంట నమోదు పూర్తి-పంట వివరాలు సరి చూసుకోండి : ఏవో కాత్యాయని



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో రబీ 2025 సీజన్ కు సంబంధించిన అన్ని సర్వే నంబర్లను డిజిటల్ పంట నమోదు లోనికి తీసుకురావడం జరిగినది. రైతు సాగు చేసిన అన్ని పంటలు, బీడుగా ఉన్న భూములు అన్ని కూడా నమోదు చేయడం జరిగినది. ఈ జాబితా మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు పొందుపరచడం జరిగినది. కావున రైతులందరూ తమ సర్వే నంబర్లను పంట వివరాలను సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని తెలియజేయడమైనది. మీ వివరాలు ఏవైనా తప్పుగా నమోదు అయి ఉంటే, మూడు రోజులలో తెలియజేస్తే మీ వివరాలు సరి చేయడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయడమైనది.

## అక్రమంగా మట్టి తరలించరాదు తహసిల్దార్ దేవేంద్ర నాయక్



ప్రజాభూమి, ఎన్ పి కుంట

అక్రమంగా మట్టి తరలించినట్లయితే తగు చర్యలు తీసుకోబడును అని తహసిల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు మంగళవారం మండల పరిధిలో అక్రమంగా మట్టి రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారంపై తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో మట్టి తరలింపుకు ఉపయోగిస్తున్న ఒక ట్రాక్టర్ మరియు ట్రాలీను స్వాధీనం చేసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయడానికి చర్యలు చేపట్టగా, అక్రమ తవ్వకానికి ఉపయోగించినట్లు భావిస్తున్న జెసిబి వాహన యజమానిని విచారించారు మండలంలో అక్రమ మట్టి తవ్వకం లేదా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## హౌసింగ్ లబ్ధిదారులకు సామాగ్రి పంపిణీ చేసిన కోటిరెడ్డి రాజారెడ్డి



ప్రజా భూమి ,ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని కొత్తపేట నందు గల శ్రీ సీతా రామాంజనేయ కళ్యాణ మండపం నందు మంగళవారం హౌసింగ్ లబ్ధిదారులకు సామాగ్రిని పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 36వ జనసేన పార్టీ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు కరెంటు వైర్లు, స్విచులు, స్విచ్ బోర్డులు, లెట్రిన్ బేషన్లు, బాత్రూం పి వి సి డోర్స్, పైపులు ఉచితంగా ఇంటికి కావాల్సిన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా 36వ జనసేన పార్టీ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి రెడ్డి ఆదేశాల మేరకు వార్డులోని అర్హులైన లబ్ధిదారులకు ఇంటి సామాగ్రిని పంపిణీ చేశామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయం గా పని చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన కొద్దిరోజుల్లోనే అనేక అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఆఫీస్ ఏఈ చిరంజీవి, డి ఈ, సచివాలయం అమినిటీస్ జగదీష్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఏసీబీ సోదాలు...!!!

### -హిందూపురంలో ఖాళీగా మారిన మున్సిపల్ కార్యాలయం
### -మధ్యాహ్నానికే మాయమైన అధికారులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనంతపురంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారనే వదంతుల నేపథ్యంలో హిందూపురం మున్సిపల్ కార్యాలయం మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఖాళీగా మారింది. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం సహా పలు విభాగాల అధికారులు మధ్యాహ్నానికే కార్యాలయంలో కనిపించకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సమాచారం ప్రకారం అనంతపురం కార్పొరేషన్లోని పట్టణ ప్రణాళిక విభాగంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బిల్డింగ్ అనుమతులు, ఫైళ్ల నిర్వహణలో అవకతవకలు జరిగాయా అనే కోణంలో అధికారులు



పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పలు కార్పొరేషన్లు, పురపాలక సంఘాల్లో కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని వార్తలు వెలువడటంతో మున్సిపల్ కార్యాలయాల్లో అప్రమత్తత నెలకొంది. ఈ పరిణామాల ప్రభావం హిందూపురం మున్సిపల్ కార్యాలయంపైనా కనిపించింది. సాధారణంగా ప్రజల రాకపోకలతో సందడిగా ఉండే కార్యాలయం మంగళవారం మధ్యాహ్నం తర్వాత నిర్మానుష్యంగా మారింది. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగంతో పాటు పలు విభాగాల అధికారులు, సిబ్బంది కార్యాలయంలో కనిపించకపోవడం గమనార్హం. మున్సిపల్ కమిషనర్ విధి నిర్వహణలో భాగంగా అనంతపురానికి వెళ్లినట్లు తెలిసింది. అయితే కమిషనర్ గైర్హాజరైన సమయంలోనే పలు విభాగాల అధికారులు కూడా కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఏసీబీ తనిఖీల నేపథ్యంలో హిందూపురం మున్సిపల్ కార్యాలయంపైనా తనిఖీలు జరగవచ్చనే భయంతో కొందరు అధికారులు కార్యాలయం విడిచిపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా పనుల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిరాశకు గురయ్యారు. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగంలో బిల్డింగ్ అనుమతులు, ఇతర ఫైళ్లకు సంబంధించిన పనుల కోసం వచ్చిన వారు గంటల తరబడి వేచి చూసి తిరిగి వెళ్లాల్సి వచ్చినట్లు తెలిపారు. ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు మధ్యాహ్నానికే గైర్హాజరు కావడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా విధులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనతో హిందూపురం మున్సిపల్ కార్యాలయ పనితీరుపై మళ్లీ చర్చ మొదలైంది. అధికారులు గైర్హాజరు కావడం వెనుక అసలు కారణం ఏమిటన్నది అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

## పట్టణాల్లో ప్రత్యేక పాలన..!!18తో ముగియనున్న కాల పరిమితి

### -అనంత కార్పొరేషన్ కు జిల్లా కలెక్టర్ -పురపాలక సంఘాలకు ఆర్డీవోలు -ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నగర పంచాయతీ మినహాయించి ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా అనంతపురం కార్పొరేషన్ తో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పురపాలక సంఘాల్లోనూ ఈ నెల 18 నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి రానుంది. అనంతపురం కార్పొరేషన్ కు అనంతపురం జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారిగా నియమించడంతోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పురపాలక సంఘాలకు ఆర్.డి.ఓ. లను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పెనుకొండ నగర పంచాయతీ మినహాయించి మిగిలిన అన్ని పురపాలక సంఘాల్లోనూ 2021 మార్చి 18న కౌన్సిల్ కొలువుదీరాయి. దీంతో ఈ నెల 18వ తేదీ నాటికి ఆయా పాలకవర్గాల కాలపరిమితిఐదు సంవత్సరాల పదవీకాలం ముగుస్తుంది. ఈ నేపథ్యంలో అనంతపురం కార్పొరేషన్ మినహాయించి అనంతపురం జిల్లాలోని రాయదుర్గం పురపాలక సంఘానికి అటవీ శాఖ అధికారిని, తాడిపత్రి పురపాలక సంఘానికి అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్, కల్యాణదుర్గం, గుంతకల్లు, గుత్తి పురపాలక సంఘాలకు రెవెన్యూ డివిజనల్ అధికారిని నియమించారు. సత్య సాయి జిల్లాలో సెలెక్షన్ గ్రేడ్ పురపాలక సంఘంగా ఉన్న హిందూపురం పురపాలక సంఘానికి పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారిని, ధర్మవరం, మడకశిర, కదిరి, పుట్టపర్తి పురపాలక సంఘాలకు ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికలు 2021 నవంబర్ నెలలో నిర్వహించడంతో వారి పదవీకాలం ఈ సంవత్సరం నవంబర్ వరకు ఉండడంతో పెనుకొండ నగర పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమించలేదు. 2021 మార్చి నెలలో జరిగిన పురపాలక సంఘ ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఒక కార్పొరేషన్ తో పాటు పది పురపాలక సంఘాల్లో ఆ సమయంలో అధికారంలో ఉన్న వైసీపీ కైవసం చేసుకుంది. అయితే తాడిపత్రి పురపాలక సంఘం లో టిడిపి జెండాను ఎగరవేశారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే అనంతపురం కార్పొరేషన్, పెనుకొండ నగర పంచాయతీ మినహాయించి హిందూపురం పురపాలక సంఘంతో పాటు మిగిలిన అన్ని పురపాలక సంఘాల్లో నూ వైసిపి వారిని నయానో... భయానో స్థానిక నాయకులు టిడిపి వైపు తిప్పుకొని అన్ని పురపాలక సంఘాల్లో టిడిపి జెండాను ఎగరవేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో హిందూపురం పురపాలక సంఘ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఈ సంవత్సరం 17 నుంచి మాజీలు కానున్నారు. 16వ తేదీన చివరి కౌన్సిల్ సమావేశం నిర్వహించడానికి మున్సిపల్ చైర్మన్ అధికారులకు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే అధికారులు సైతం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రోడ్ల విస్తరణకు సంబంధించి కౌన్సిల్ ఆమోదం తీసుకున్నారు. వీటితోపాటు ప్రస్తుతం మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించి కౌన్సిల్ ఆమోదం తీసుకోనున్నారు.

### ఆర్డీఓ నియామకంలో ఆంతర్యమేమి...?

పురపాలక సంఘంలో ప్రత్యేక అధికారులను నియామకం చేపడితే ఆయా పురపాలక సంఘాల గ్రేడును బట్టి అధికారుల నియామకాలు జరుగుతాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాగా ఉన్న సమయంలోనే హిందూపురం పురపాలక సంఘానికి ప్రత్యేక అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ను నియమించేవారు. జిల్లా విభజన అనంతరం శ్రీసత్య సాయి జిల్లాలోని అతిపెద్ద పురపాలక సంఘం హిందూపురం. జిల్లాలో కార్పొరేషన్ లేదు కాబట్టి జిల్లా కలెక్టర్ను హిందూపురం పురపాలక సంఘ ప్రత్యేక అధికారిగా నియమించాల్సి ఉంది. పాలనపరంగా సాధ్యం కాకపోతే కనీసం జిల్లా జాయింట్ కలెక్టర్ ను తప్పనిసరిగా హిందూపురం పురపాలక సంఘ ప్రత్యేక అధికారిగా నియమించాలి. అయితే పెనుకొండ ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించడంలో ఆంతర్యం ఏమి అన్నది అర్థం కావడం లేదు. స్పెషల్ గ్రేడ్, నగర పంచాయతీలకు ఆర్డిఓ స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి, సెలెక్షన్ గ్రేడ్ పురపాలక సంఘాలకు తప్పనిసరిగా జిల్లా స్థాయి అధికారులను నియమించాల్సి ఉంది. జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులుగా ఉంటే స్థానిక నాయకుల మాట వినరు అనే నేపథ్యంలోనే ఆర్డీవో స్థాయి అధికారులను ప్రభుత్వం నియమించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు -- 100 పడకల ఆసుపత్రిగా మారనున్న ధర్మవరం

### ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలుగా అప్‌గ్రేడ్ పై - అధికారుల పరిశీలన



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రి నుండి 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు వేగవంతం అవుతున్నాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఈ ప్రతిపాదనపై అధికారులు మంగళవారం పరిశీలన చేపట్టారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ రమేష్ నాథ్‌తో కలిసి ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి భవనం, అందుబాటులో ఉన్న సదుపాయాలు, వైద్య సేవల విస్తరణకు అవసరమైన వసతులపై అధికారులతో చర్చలు జరిపారు. ప్రస్తుతం 50 పడకలతో పనిచేస్తున్న పాత ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా ధర్మవరం పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశముందని అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, అదనపు పడకలు, వైద్య సిబ్బంది వంటి సదుపాయాలను పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అలాగే ధర్మవరం ప్రజలకు మరింత మెరుగైన ప్రసూతి మరియు శిశు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ( ఎం సి హెచ్) కు కొత్త భవనం మంజూరు చేసే అంశంపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నదని, త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..., ధర్మవరం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంత్రి గారి చొరవతో ధర్మవరం ప్రాంతంలో వైద్య రంగ అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం మరియు మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు కొత్త భవనం మంజూరు కావడం ద్వారా ధర్మవరం ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారులు కూడా మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వారు స్పష్టం చేశారు.

## సాయి నగర్ కాలనీ సమస్యలకు పరిష్కార దిశగా అడుగు

- ప్రజల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వం
- సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ పనులపై సాయి నగర్ కాలనీలో హరీష్ బాబు పరిశీలన
- ప్రజల మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారమే లక్ష్యం -- హరీష్ బాబు



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని సాయి నగర్ కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రజల అభ్యర్థన మేరకు మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టింది. సోమవారం సాయి నగర్ కాలనీకి చెందిన పలువురు కాలనీ వాసులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయాన్ని సందర్శించి తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా కాలనీలో పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ కాలువల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కొరత వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మంత్రి కార్యాలయం దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం అందజేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వం నేపథ్యంలో మంగళవారం ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా సాయి నగర్ కాలనీని సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన పనులను అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు తెలిపారు. అలాగే ధర్మవరం పట్టణంలోని ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిపై వెంటనే స్పందించి పరిష్కారం చూపడం తమ బాధ్యత అని ఆయన అన్నారు.

## 12న డ్రగ్స్ నిర్మూలనపై ర్యాలీ -గోడపత్రికల ఆవిష్కరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రోజురోజుకు పెరిగిపోతున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు, డ్రగ్స్ వాడకం వల్ల చోటుచేసుకుని పరిణామాలను ప్రజలకు వివరించేందుకు 12వ తేదీన హిందూపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం ఇందుకు సంబంధించిన గోడపత్రికలను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలతోపాటు కూటమి నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 12వ తేదీన పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ర్యాలీ పట్టణంలోని మేళాపురం తెలుగు తల్లి సర్కిల్ వరకు కొనసాగుతుందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనపై జరిగే ఈ ర్యాలీలో పుర ప్రజలు, యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలని, మన దేశ భావితరాల భవిష్యత్ కోసం నేటి యువత డ్రగ్స్ పైన అవగాహన కల్పించి, డ్రగ్స్ నిర్మూలన చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు రామాంజనేయులు, ఐటీడీపీ అసెంబ్లీ అధ్యక్షులు నజీర్, సూగూరు ఆలయ కమిటీ చైర్మన్ వైసీ చంద్ర శేఖర్, బీజేపీ నాయకులు ఆదర్శ్, జనసేన నాయకులు ఆకుల ఉమేష్, టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, కొల్లకుంట సూరి, చింటూ, భజరంగ్ దళ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏవియస్ హైస్కూలులో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ







ప్రజాభూమి,ఒంటిమిట్ట: కొత్తమాధవరం గ్రామంలోని ఏవియస్ హైస్కూలులో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవ్వారు వెంకటేశ్వర వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఈ నెల 16 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయుడు సోమశేఖర్ సొంత ఖర్చుతో ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయగా, పాఠశాల యాజమాన్యం తరపున పెన్నులను అందజేశారు. గడిచిన పదేళ్ల పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు ఉద్వేగానికి లోనయ్యారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విడిచి వెళ్తున్నందుకు విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉపాధ్యాయుల ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులు ప్రతినబూని జనగణమన జాతీయ గీతంతో సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అవ్వారు వెంకటేశ్వర వరప్రసాద్, రాజు ప్రభాకర్ రెడ్డి, అవ్వారు గోపాలకృష్ణ మూర్తి, మందూరు వెంకటేశ్వర్లు, మద్దూరి హేమలత, బోడగల కోటేశ్వరరావు, మేరువ సోమశేఖర్, రూపా వెంకటలక్ష్మి, అవ్వారు బాబూరావు, మనోజ్ కుమార్, జయలక్ష్మి, రిటైర్డ్ టీచర్ కశెట్టి శివయ్య, అవ్వారు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి ఫూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### - కరస్పాండెంట్ కొట్టె.నారాయణ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె: దేశంలో మహిళల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే అని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కొట్టె.నారాయణ రెడ్డి కొనియాడారు. మంగళవారం సావిత్రిబాయి ఫూలే వర్ధంతి సందర్భంగా నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొట్టె నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానంగా విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలు అమూల్యమని తెలిపారు. మహిళల విద్య కోసం ఆమె ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా సమాజంలో మార్పుకు నాంది పలికిన మహనీయురాలని అన్నారు. మహిళలకు విద్య అందించడంలో ఆమె చూపిన పట్టుదల నేటి తరానికి ఆదర్శమని, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సావిత్రిబాయి ఫూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని చదువులో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, మున్నా, సుదర్శన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి కాలేజీ ఫీజు చెల్లింపు



ప్రజాభూమి, సిద్దవటం: చదువుపై మక్కువ ఉన్నా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థినికి కడపకు చెందిన సమేరిటన్ ట్రస్ట్ అండగా నిలిచింది. సిద్ధవటం మండలం మాధవరం-1 (ఎస్.కె.ఆర్ నగర్)కు చెందిన ఆలూరు లక్ష్మి శైలజ ఒంటిమిట్ట ఎస్.కె.యం డిగ్రీ కాలేజీలో బీకాం కంప్యూటర్స్ చదువుతోంది. ఆమె పరిస్థితిని తెలుసుకున్న ట్రస్ట్ అధ్యక్షుడు భరత్ కుమార్, రెండో సెమిస్టర్ ఫీజు రూ.1500 చెల్లించడంతో పాటు పాఠ్యపుస్తకాలను అందజేశారు. మంగళవారం 'మన ఊరి కోసం' స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవ్వారు రవిశంకర్, పుత్తా సుధీర్ రాయల్ కాలేజీకి వెళ్లి ఈ మొత్తాన్ని అందజేశారు. విద్యార్థిని నేపథ్యాన్ని తెలుసుకున్న ప్రిన్సిపాల్ సురేష్ సానుకూలంగా స్పందిస్తూ.. వచ్చే ఏడాది నుంచి ఆమెకు అవసరమైన పుస్తకాలను తన సొంత ఖర్చుతో ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దాతలకు, ప్రిన్సిపాల్‌కు స్థానిక స్వచ్ఛంద సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవ్వారు రవిశంకర్, పుత్తా సుధీర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## భవితా కేంద్రంలో రంజాన్ తోఫా కార్యక్రమం

### - దివ్యాంగ చిన్నారులకు దుస్తులు అందజేత



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక భవితా దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా రంజాన్ తోఫా కార్యక్రమం నిర్వహించబడింది. హైదరాబాదుకు చెందిన సంఘమిత్ర అధ్యక్షులు సిరాజుద్దీన్ దివ్యాంగ చిన్నారుల కోసం సుమారు రూ.15,000 విలువ గల దుస్తులను అందజేశారు. ఆయన కుమారుడు ఎస్. మహమ్మద్ రఫీ విద్యార్థులందరికీ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు వెంకట రామిరెడ్డి, స్టాలిన్ ఐజాగ్, డాక్టర్ భాష, డాక్టర్ షాహిన్, ఫిజియోథెరపిస్ట్ డా. ఆనంద్ పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. డాక్టర్ షాహిన్ వాటర్ బాటిల్స్ మరియు స్వీట్స్ పంపిణీ చేసి చిన్నారుల్లో ఆనందాన్ని నింపారు. కేంద్ర నిర్వాహకులు, ఇలాంటి సేవా కార్యక్రమాలు దివ్యాంగుల పట్ల అవగాహన పెంచడంలో మరియు దాతల సహకారం విద్యార్థులకు గొప్ప ప్రోత్సాహం అందించడంలో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐఈఆర్పి యశోద, సుజాత, సిజివి సుజాత, సోహెల్ తల్లిదండ్రులు, తదితరులు హాజరయ్యారు.

## దోమల నియంత్రణ... మనందరి భాద్యత

### సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల అర్బన్ పరిధిలోని వెంకటాపురం లో ఇంటింటా లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించి, ఇంటి పరిసరాలలో దోమల పెరుగుదలకు కారణ మయ్యే నీటి నిల్వలను తొలగించడం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రైడే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైన ర్లలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశు భ్రం గా ఉంచుకోవాలని రాత్రి సమయంలో దోమతెరలు వాడాలి అని సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమము లో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి,నాగమణి ఆశా కార్యకర్త రాజమ్మ పాల్గొన్నారు.

## కడప ప్రభుత్వ సర్వజన వైద్యశాల (రిమ్స్) తొలగించిన వర్కర్లకు న్యాయం చేయాలి

### - కడప మేయర్ పాక సురేష్ కుమార్



ప్రజా భూమి, కడప సిటీ :

కడప ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో క్యాన్సర్ కేర్ యూనిట్ లో పనిచేస్తున్న 50 సంవత్సరాల పై బడిన కాంట్రాక్ట్ వర్కర్స్ నీ తొలగించిన నేపథ్యంలో వారికి మద్దతుగా ఏపీ మెడికల్,హెల్త్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్, సిఐటియు యూనియన్ ల ఆధ్వర్యం లో జరుగుతున్న ఆమరణ నిరాహార దీక్ష కు కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి సంఘీభావం తెలిపారు. పాక సురేష్ కుమార్ మాట్లాడుతూ రిమ్స్ఏర్పాటినప్పటినుంచి కాంట్రాక్టర్లు వస్తుంటారు పోతుంటారు కానీ పనిచేసే వర్కర్స్ ఇక్కడే శాశ్వతంగా ఉంటారు అన్నారు.సదరు కాంట్రాక్టర్ ఏభాస్కర్ నాయుడు సీఎం బంధువు అని, అధికారులు నా చెప్పుచేతుల్లో ఉంటారని 50 సంవత్సరాల పై బడిన కార్మికులను తొలగిస్తానడం అధికార గర్వంతో ఎక్కడినుంచో వచ్చి పెత్తనం చేయాలని చూస్తే ఊరుకోనె ప్రసక్తే లేదని ఆయన తెలియజేశారు.ప్రభుత్వంలోపనిచేస్తున్న ఉద్యోగులకు 62 నుంచి 65 సంవత్సరాలు వరకు పదవి కాలం పెంచుతూ పోతుంటే కాంట్రాక్టు బేసిస్ లో పనిచేస్తున్న కార్మికులకు 50 సంవత్సరాలు దాటితే పని చేయవద్దని హక్కు మీకు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు.50సంవత్సరాలు పైబడిన 111 మందిని తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారికి రావలసిన వేతన బకాయిలను చెల్లించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు. కార్మికుల హక్కు కోసం చేసే ప్రతి ఒక్క ఉద్యమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు.ఫ్రఅదేవిధంగా కడప నగరపాలక సంస్థ నందు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆమరణ నిరాహార దీక్షలో డిమాండ్స్‌లో భాగంగా,విధుల్లో ఉండగా మరణించిన కార్మికుల కుటుంబంలోఒకరికి ఉద్యోగం, తదితర అంశాల పైన సర్వసభ్య సమావేశంలో తీర్మానించి వారికి న్యాయం చేసే విధంగా మా పాలకవర్గం ముందుందని ఆయన తెలిపారు.మీ యొక్క ఈ ఆమరణ నిరాహార దీక్షకు గురించి ఎంపి గారికి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు వారి దృష్టికి తీసుకెళ్లి మరింత ఉధృతం చేసి కార్మికులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని ఆయన ఎతెలియజేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి వైయస్సార్ టి యు సి జిల్లా అధ్యక్షులు జాషువా, నగర అధ్యక్షులు -1 నాగరాజు సీఐటీయూ యూనియన్ నాయకులు శ్రీను, నగర అధ్యక్షుడు సుంకర రవి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిళ్ళా వెంకటేశ్వరరావు జయంతి





ప్రజాభూమి, విజయవాడ

ప్రముఖ కాపు నాయకుడు పిళ్ళా వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా సోమవారం విజయవాడ గాంధీ నగర్ లోని కౌతవారి సత్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సభ్యులు, నాయకులు మరియు పలువురు ప్రముఖులు హాజరై ఆయన సేవలను స్మరించుకున్నారు. పిళ్ళా శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, పిళ్ళా వెంకటేశ్వరరావు మనవడు చిరంజీవి జ్ఞానేష్ కేక్ కటింగ్ చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేడిశెట్టి శేషగిరి మాట్లాడుతూ పిళ్ళా వెంకటేశ్వరరావు కాపు సమాజ హక్కుల కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు నడిపిన అసలైన నాయకుడని పేర్కొన్నారు. ఆయన కేవలం కాపులకే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలందరికీ నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి అని తెలిపారు. నేటి తరం నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సంగీత కచేరి సభ్యులను ఆకట్టుకుంది. ఇందులో రేణు ఉమా, రాయి రాజు, నాగేందర్ పాల్గొన్నారు. ఈ వేడుకను లంకా రాంబాబు పర్యవేక్షించగా, ఆర్జా పాండురంగారావు, వేల్పూరి శ్రీనివాస్, రాఘవ, మంగళగిరి రమణ, సూర్యలక్ష్మి, పిడుగు లక్ష్మి, జయప్రద, ఈశ్వర్, చిన్నా, జమ్మలమూడి దాస్, కృపాదనం, ఖాజావల్లి, చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి కొండంత అండ

### - ఎమ్మెల్యే మాధవి రెడ్డి



ప్రజా భూమి, కడప సిటీ :

కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు మానవీయ కోణంలో ఒక భారీ కార్యక్రమం జరిగింది. అనారోగ్య సమస్యలతో పోరాడి, భారీ వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 82 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ. 79,79,695 విలువైన చెక్కులను ఆమె అందజేశారు.ఆమె మాట్లాడు తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తోంది అన్నారు. వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఈ ఆర్థిక సాయం ఒక గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. గతంలో వైద్యం కోసం చేసిన అప్పుల నుండి ఈ నిధులు బాధితుల కు ఉపశమనం కలిగిస్తాయని, కష్టకాలంలో ప్రభుత్వం ఎప్పు డూ ప్రజల పక్షాన ఉంటుంద ని భరోసా ఇచ్చారు.తమ కష్టాన్ని గుర్తించి ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్య కర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైఎస్.షర్మిలమ్మ మహాత్మా గాంధీ ఉపాధి హామీ యాత్రలో పాల్గొన్న పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో నిత్యం ఆమె వెంట ఉంటూ యాత్ర విజయవంతం చేయుటలో కాంగ్రెస్ పార్టీ సైనికుల వలే భాగస్వాములై విజయవంతంగా నాల్గవ షెడ్యూల్ పూర్తి చేసుకున్న సందర్భంగా అమలాపురం వద్ద షర్మిల రెడ్డిని కలిసిన ఉపాధీ హామీ పరిరక్షణ యాత్ర కమిటీ సభ్యులు పులివెం దుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టా రామిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రీడా విభాగపు చైర్మన్ జివివిఎస్ కమలాకర్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి తదనశీతరం వారు మాట్లాడుతు ఎపిసిసి రథసారధి వై .యస్.షర్మిలా రెడ్డి ఫిబ్రవరి 2 న అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం బండ్లపల్లి నుండి మొదలు పెట్టిన ఉపాధీహామీ పరిరక్షణ 4 వ షెడ్యూల్ ఈ రోజు ముగిసింధీ.ఈ యాత్రలో ఉపాధీహామీ కార్మికులు వారి బాధలను, ఈ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని షర్మిలమ్మ కు వివరిస్తున్నారు.ప్రజలందరు కుడా రాష్ట్రవ్యాప్త పర్యటనలో వైఎస్ షర్మిల రెడ్డి గారి మీధ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మీద ఏ విధముగా అభిమానం, ప్రేమ , అనురాగాలు చూపిస్తున్నారో అధే విధముగా చూపిస్తున్నారన్నారు. 5 వ షెడ్యూల్ 13 వ తేది నుంచి ప్రారంభం అవుతుంది అని అన్నారు



## కడప కమీషనర్ ఆకస్మిక తనిఖీ

### కడప కమిషనర్ రాకేష్ చంద్ర



ప్రజా భూమి, కడప సిటీ :

కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నేడు నగరంలోని 33వ డివిజన్ స్వర్ణ వార్డు కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు నమోదును పరిశీలించి,టాక్స్ కలెక్షన్, వివిధ సర్వేల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా టాక్స్ వసూలు,సర్వేలు అత్యంత ప్రాధాన్యత అంశాలుగా భావించి, ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అలాగే పనులను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు.

## శ్రీ దుర్గమ్మ ఆలయంలో 22 వరకు నిత్య అభిషేకాలు

### - ఆలయ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని సాయినగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ ఆలయంలో ఈ నెల 22వ తేదీ వరకు నిత్య అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు, జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో శ్రీ దుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు ఆలయంలో ప్రతిరోజూ అర్చనలు, అభిషేకాలు, మండల పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉభయదారులుగా పూజలు చేయాలనుకునే భక్తులు ఆలయ పూజారిని 9177193318 నంబర్‌లో సంప్రదించి తేదీలను నిర్ణయించుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి భక్తుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## కడప ఆర్టీసీ బస్టాండ్ లో భద్రతా లోపం



ప్రజా భూమి, కడప సిటీ :

కడప ఆర్టీసీ బస్టాండ్లో ఒక్కసారిగా పైనుంచి ఓడి కిందపడ్డ భారీ హోర్డింగ్. ఈ సంఘటన ప్రత్యక్షంగా చూసినబస్టాండ్‌లో ప్రయాణికుల్లో భయానుకూల మొదలైనది.బోర్డు పడే సమయంలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకునారు.అదే బోర్డు ఎవరి మీదైనా పడితే తీవ్ర ప్రమాదం జరిగేదని ప్రయాణికులు వాపోయారు. ప్రమాదం తృటిలో తప్పిందని ప్రయాణికుల అన్నారు. కిందపడిన హోర్డింగ్‌ను ఆర్టీసీ అధికారులు ఎంతసేపైనా పట్టించుకోకపోవడం వలన ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇప్పటికైనా బస్టాండ్‌లో భద్రతా చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని ప్రయాణికుల డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### చింతకొమ్మ దిన్నె సీ ఐ బాల మద్దిలేటి



ప్రజాభూమి, కడప సిటీ :

జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం చింతకొమ్మ దిన్నె సీ.ఐ బాల మద్దిలేటి ఊటుకూరు ఆర్టీఓ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు. యూనిపా మ్ తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలి.తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.తప్పనిసరిగా ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. డ్రైవర్ సీటు ప్రక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.నిబంధనలు ఉ ల్లంఘించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామ ని చింతకొమ్మ దిన్నె సీ.ఐ బా ల మద్దిలేటి హెచ్చరించారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



ప్రజాభూమి, సిద్దచటం: మార్చి 26 నుండి ప్రారంభం కానున్న ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భాకరాపేట గ్రామ సచివాలయంలో మంగళవారం చిరు వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సుధీర్ మాట్లాడు తూ.. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దుకాణదారులు తమ పరిసరాలను అపరిశుభ్రత లేకుండా చూసుకోవాలని సూచించారు. కడప-చెన్నై జాతీయ రహదారిపై జేఎంజే కళాశాల నుండి మిట్టపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి, మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉత్సవాల విజయవంతానికి సహకరించాలని కోరారు.

## నిత్యపూజ కోనలో ముమ్మరంగా పారిశుధ్య పనులు -ఇన్చార్జి ఈవో శ్రీధర్

ప్రజాభూమి, సిద్దవటం, మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు వదిలి వెళ్లిన ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను కూలీల సహాయంతో ఇన్చార్జి ఈవో శ్రీధర్ ఆధ్వర్యంలో తొలగించారు. లంకమల అభయారణ్యంలోని వన్యప్రాణులకు ప్లాస్టిక్ వల్ల ముప్పు కలగకుండా పంచలింగాల గుడి, సన్నిధానం పరిసరాలను మంగళవారం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో ఎవరూ నిప్పు పెట్టరాదని, వన్యప్రాణుల మనుగడను కాపాడటం అందరి బాధ్యతని ఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది చంద్ర మరియు ఇతర కూలీలు పాల్గొన్నారు.



## మాతృశ్రీ విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



శ్రీ మాతృశ్రీ విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, అంకితభావం అలవరుచుకోవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని అన్నారు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువులకే అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని, ఇది వారి మానసిక వికాసానికి తోడ్పడుతుందని సూచించారు. విద్యా రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని వివరిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవనికి తుడా చైర్మన్ కు ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి నగరంలోని పరసాల వీధిలో వెలసియున్న శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మంగళవారం తుడా ఆఫీసు ఆలయ అర్చకులు, కమిటీ ప్రతినిధులు దివాకర్ రెడ్డి ని కలిసి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు ఆయన సూచించారు.

## రామదాసు కాలనీలో ఐదవ క్రైస్తవ వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీలోని రామదాసు కాలనీలో 5వ క్రైస్తవ వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధన కార్యక్రమం .ముఖ్య అతిథిగా



హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ఘన స్వాగతం పలికిన క్రైస్తవ సోదరులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమన కూటమి ప్రభుత్వం కులమతాలకు అతీతంగా పాలన కొనసాగిస్తుంది అన్నారుఅనంతరం క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి సమస్యల పరిష్కారానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి వినతి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

శెట్టిపల్లి గ్రామంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో అభివృద్ధి పనులపై తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని శెట్టిపల్లి గ్రామస్తులు మరియు రైతు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. తుడా కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. శెట్టిపల్లి పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారుల నిర్మాణం మరియు వీధి దీపాల ఏర్పాటుపై చర్చించారు. ప్రాంతంలో తుడా మాస్టర్ ప్లాన్ రోడ్ల అమలు వల్ల స్థానికులకు కలిగే ప్రయోజనాలు, ఇబ్బందుల గురించి వివరించారు. శెట్టిపల్లి ప్రజలకు నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి గ్రామ ప్రముఖులు, రైతులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి స్మార్ట్ సిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతి, అమలులో ఉన్న ప్రాజెక్టులు మరియు చేపట్టాల్సిన తదుపరి కార్యక్రమాలపై ఈ సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పరిధిలో చేపట్టిన



అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా అమలు చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నగరాభివృద్ధికి దోహదపడే మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్టుల అమలు జరగాలని తెలిపారు. అదేవిధంగా స్మార్ట్ సిటీ కింద చేపడుతున్న పనుల నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనులు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అమలు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తిరుపతి ఎస్.పి. ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య, స్మార్ట్ సిటీ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏళ్లు దాటితే పని చేయొద్దా? కాంట్రాక్ట్ కార్మికుల ఆవేదన

### కోర్టు తీర్పు ఉన్నా ఉద్యోగాలు లేవు -- రుయా ఆసుపత్రి వద్ద సిఐటియు ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతిలోని రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ సేవలను నిర్వహిస్తున్న పద్మావతి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీ అన్యాయంగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు రుయా ఆసుపత్రి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు ఎస్.జయచంద్ర, రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వేణుగోపాల్, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్, నగర అధ్యక్షులు పి.బుజ్జి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



పద్మావతి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీ 2025 అక్టోబరులో రుయా ఆసుపత్రిలో టెండర్ దక్కించుకున్న వెంటనే సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను లక్ష్యంగా చేసుకుని అన్యాయ చర్యలకు పాల్పడిందన్నారు. దాదాపు 25 నుండి 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను 50 సంవత్సరాలు పైబడిందన్న సాకుతో రుయా ఆసుపత్రిలో 48 మందిని, మెటర్నటీ హాస్పిటల్‌లో 12 మందిని టెండర్ వచ్చిన కొద్ది రోజుల్లోనే విధుల నుండి తొలగించడం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచిన సమయంలో కాంట్రాక్ట్ కార్మికులు మాత్రం 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదని నిబంధన పెట్టడం కార్మికులపై జరుగుతున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. రాయలసీమ జిల్లాల్లో తాను కాంట్రాక్ట్ తీసుకున్న ఆసుపత్రులలో కూడా ఇదే విధంగా 50 సంవత్సరాలు పైబడిన కార్మికులను తొలగిస్తూ కార్మికుల



జీవితాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. రాయలసీమ జిల్లాలలోనే తలమానికంగా ఉన్న 1600 పడకల సామర్థ్యం గల రుయా ఆసుపత్రిలో ఇప్పటికే తగినంత సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులపై తీవ్రమైన పని భారం పడుతోందని తెలిపారు. తొలగించబడిన కార్మికులు హైకోర్టును ఆశ్రయించగా వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, అయినప్పటికీ ఆ తీర్పును కూడా లెక్కచేయకుండా కంపెనీ యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పును గౌరవించి తొలగించబడిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులపై జరుగుతున్న వేధింపులను నిలిపివేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. సమస్య పరిష్కారం కాకపోతే కార్మిక ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సీఐటీయూ నేతలు కార్మికులు కలిసి వినతి పత్రం సమర్పించి జరుగుతున్న పరిణామాలపై చర్చించడం జరిగింది . నా స్థాయిలో ఉన్న సమస్యలను నేను నేరుగా పరిష్కరిస్తామని ఈ సమస్యలపై కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నేతలు వి ప్రభాకర్ జి వాసు సిద్దు కేశవులు రాము సుబ్రహ్మణ్యం శేషయ్య మురళి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు,వయోవృద్ధుల కోసం మార్చి 12న సహాయక పరికరాల గుర్తింపు శిబిరం...

### -సత్యవేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మార్చి 12వ తేదీన దివ్యాంగులు,వయోవృద్ధుల కోసం సహాయక పరికరాల గుర్తింపు శిబిరం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు కృత్రిమ అవయవాల తయారు సంస్థ(అలిమ్కో) ఆధ్వర్యంలో సహాయక పరికరాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో శిబిరంలో దివ్యాంగులకు,వయోవృద్ధులకు వారి శారీరక అవసరాన్ని అనుసరించి గుర్తించిన వారికి కొంతకాల వ్యవధిలోనే సహాయక పరికరాలను పంపిణీ చేస్తారన్నారు. ఇందులో ప్రధానంగా చేతి కర్రలు,చంక కర్రలు,వీల్ చైర్లు,వినికిడి యంత్రాలు,బ్యాటరీ ట్రై సైకిల్,మూడు చక్రాల సైకిల్,ఎంఎస్ కిడ్స్, అందుల చేతి వాచి,వాయిస్ ఫోన్,లెప్రసీ వ్యాధి నయమైన వ్యాధిగ్రస్తులకు కిట్లు తదితర ఉపకరణాలు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. శిబిరానికి వచ్చే దివ్యాంగులు వారి యూడిఐడి గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు,సదరం



వైద్య ధ్రువీకణ పత్రం,రేషన్ కార్డు,ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఫోటోలు రెండు,మొబైల్ నెంబరుతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో రావాలన్నారు. ఇదే తరహాలో వయవృద్ధులు కూడా ధ్రువీకరణ పత్రాలతో నాలుగు ఫోటోల, రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా శిబిరానికి తీసుకురావాలన్నారు. పైగా ఈ శిబిరానికి దివ్యాంగుల పింఛన్ల మంజూరుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. 80 శాతం అంతకన్నా అంగవైకల్యం ఉన్న వారికి మాత్రమే బ్యాటరీ సైకిల్కు అర్హులన్నారు. మార్చి 12వ తేదీన గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు శిబిరం జరుగుతుందన్నారు. సత్యవేడు,బుచ్చినాయుడు కండ్రిగ,వరదయ్యపాలెం మండలాలకు సంబంధించిన దివ్యాంగులు,వయోవృద్ధులు ఈ శిబిరానికి హాజరై వారి భౌతిక అవసరాలు బట్టి జీవన సహాయ పరికరాల కోసం నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూషన్ మరియు యోగా ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ...



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి నగరంలొ జరగనున్న "యోగా భారత్ – ఒక జాతీయ మిషన్" కార్యక్రమం లో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి. ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూషన్ మరియు యోగా ఫౌండేషన్ ప్రతినిధులు అందించిన ఆహ్వానాన్ని ఆయన సాదరంగా స్వీకరించారు. స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యోగాను ఒక జాతీయ ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యోగా ఫౌండేషన్ సభ్యులు మరియు యోగా సాధకులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను కాపాడుకుందాం -- చదివిద్దాం - ఆశా కార్యకర్తలకు అవగాహన సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి–బుచ్చినాయుడు కండ్రిగ


తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల నిర్వహించే ఆశా సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించబడింది. ఈ సమావేశం డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా "ఆడపిల్లలను చదివిద్దాం -- పౌష్టికాహారం అందిద్దాం -- సరైన వయసులో వివాహం చేద్దాం" అనే అంశంపై ఆశా కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రస్తుతం దేశంలో ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో లింగ వివక్షను నిరోధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను అమలు చేస్తోందని తెలిపారు.



ఎక్కడైనా ఆరోగ్య కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, చేయించినా సంబంధిత డాక్టర్లు మరియు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లలు కూడా మగపిల్లలతో సమానంగా చదువుకుని శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా స్వయం స్థిరత్వం సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమ్మాయిలకు 21 సంవత్సరాలు, అబ్బాయిలకు 25 సంవత్సరాలు పూర్తయ్యాకే వివాహం జరిపితే మాతా మరణాలు, శిశు మరణాలు తగ్గి ఆరోగ్యవంతమైన కుటుంబాలు ఏర్పడతాయని వివరించారు. ఈ విషయంపై గ్రామాల్లో తల్లిదండ్రులు, యువత మరియు గ్రామస్తులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఇక ఎండాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గ్రామాల్లోని తాగునీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరిచి క్లోరినేషన్ ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. పైపుల్లో ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేయాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. అదేవిధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అంగన్‌వాడీలు, పాఠశాలలు, ఉపాధి హామీ పనుల వద్ద అందుబాటులో ఉంచి వాటిని ఎలా ఉపయోగించాలో ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలపై ఎంఈఓ ఆకస్మిక సందర్శన -- విద్యార్థుల మూలభూత విద్యా కార్యక్రమాల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల విద్యాశాఖ అధికారి ఎ. మునిసుబ్రమణ్యం కారణి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్కై ,స్ట్రీమ్ విద్యార్థుల ఫౌండేషన్ లెర్నింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థులు చదవడం, రాయడం మరియు గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను ఎలా అభ్యసిస్తున్నారో ప్రత్యక్షంగా గమనించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పద్ధతులను పరిశీలించి విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా సృజనాత్మక బోధనా విధానాలను అనుసరించాలని సూచించారు. అలాగే విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించి హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో ప్రాథమిక చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు బలపడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఐక్యవేదిక మహాసభకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఫిజికల్లీ ఛాలెంజ్డ్ యునైటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించనున్న పి.డబ్ల్యూ.డి ఫెడరేషన్ 3వ వసంతోత్సవ వేడుకలు మరియు ఆంధ్ర--తెలంగాణ రాష్ట్రాల దివ్యాంగుల ఐక్యవేదిక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిని అసోసియేషన్ ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.సి.యు.ఏ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు ఇతర నేతలు పాల్గొన్నారు.

## నల్ల గంగమ్మ జాతర మహోత్సవానికి సారి సమర్పించిన చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్




ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణం బహుదూర్‌పేటలో గల శ్రీ శ్రీ శ్రీ నల్లగంగమ్మ తల్లి జాతర మహోత్సవానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ సారి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఆనవాయితీగా ఈ జాతరకు సారీ సమర్పించడం ఆనందంగా ఉందని, దీన్ని ఇలానే కొనసాగిస్తామని, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధితోపాటు అనుబంధ ఆలయాలు, పరిసర ప్రాంతాల ఆలయాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల గంగమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ కంటా రమేష్ , ఆలయ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు భక్తులు తదితరులుపాల్గొన్నారు.

## వేరుశనగ సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని నెలవాయి గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ సీడ్స్ వ్యాల్యూ చైన్ క్లస్టర్ కార్యక్రమంలో భాగంగా, వేరుశనగ రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు కే. షణ్ముగం, శ్రీకాళహస్తి ఏ డి ఏ రమేష్ రెడ్డి, సులూరుపేట పిఎఫ్ఓ, తుమ్మల కన్నయ్య నాయుడు, జి అనిల్ కుమార్ ఎంటమాలజీ సైన్స్ నిపుణులు, పాల్గొని రైతులకు పంట సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు వేరుశనగ పంటలో నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తే సరైన కాలం, భూమి సిద్ధం చేసే విధానం, ఎరువుల సరైన మోతాదులు, నీటి నిర్వహణ వంటి అంశాలపై విపులంగా వివరించారు. అలాగే పంటకు వచ్చే వివిధ రకాల పురుగులు, తెగుళ్ల నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సకాలంలో చేపట్టాల్సిన నివారణ చర్యల గురించి కూడా వివరించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే పంట దిగుబడి పెరగడంతో పాటు నాణ్యత కూడా మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ సీడ్స్ వ్యాల్యూ చైన్ క్లస్టర్ ద్వారా రైతులకు అందిస్తున్న సాంకేతిక సహాయం, మార్కెటింగ్ అవకాశాలు మరియు ప్రభుత్వ పథకాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను వ్యవసాయ అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. వేరుశనగ సాగులో మెరుగైన పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నెలవాయి గ్రామానికి చెందిన పలువురు వేరుశనగ రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఏపీ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ .లక్ష్మీరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఏపీ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి . తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులతో కలిసి ఐసిడిఎస్ పరిధిలోని వడమాలపేట, యానాది సెంటర్ మరియు బట్టి కండ్రిగ . అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా యానాది మరియు బట్టి కండ్రిగ అంగన్వాడీ కేంద్రాల్లో గత 10 రోజులుగా పాలు సరఫరా లేకపోవడం గమనించబడింది. దీనిపై సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సభ్యులు, చిన్నారులకు అందించే ఆహారంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని సూచించారు. పోషకాహార సరఫరా మరియు రికార్డుల నిర్వహణపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ మరియు సీడీపీఓ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పిడి) కి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పాఠశాలలను తనిఖీ చేసిన సందర్భంగా పలు అవకతవకలు గుర్తించబడినట్లు తెలిపారు.



ఎం.పి.పి పాఠశాల, వడమాలపేట: పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ మార్గదర్శకాలకు విరుద్ధంగా అందిస్తున్నట్లు గమనించబడింది. ఈ విధమైన నిర్లక్ష్యంపై వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సభ్యులు, మెనూ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ అంశంపై విచారణ జరిపి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సంబంధిత మండల అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) ను ఆదేశించారు.

**జెడ్.పి.హెచ్ బాయ్స్ హై స్కూల్, వడమాలపేట:**

పాఠశాలలో పేస్-1 కు చెందిన 324 బ్లూ కలర్ గుడ్లు నిల్వలో ఉన్నట్లు గుర్తించారు. అలాగే వెండర్ ద్వారా ఎస్--1 మరియు పేస్--2 గుడ్లు ఒకేసారి సరఫరా చేయడంపై సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణ జరిపి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సంబంధిత మండల అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) ను ఆదేశించారు. ఈ అవకతవకలపై సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి . తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (హెచ్ఎం), జూనియర్ అసిస్టెంట్ మరియు ఎగ్ వెండర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) కి ఆదేశాలు జారీ చేశారు.



**జెడ్.పి.హెచ్ గర్ల్స్ హై స్కూల్, పుత్తూరు:**

పాఠశాలలో పేస్‌కు చెందిన 1635 బ్లూ కలర్ గుడ్లు నిల్వలో ఉన్నట్లు గుర్తించారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ మార్గదర్శకాలకు విరుద్ధంగా అందిస్తున్నట్లు గమనించబడింది. ఆహారాన్ని రుచి చూసినప్పుడు తినడానికి అనువుగా లేకపోవడం గమనించి సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

సిబ్బందిని విచారించగా ఆహారం ఇస్కాన్ వంటశాలలో తయారవుతున్నట్లు తెలియడంతో సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి . ప్రత్యక్షంగా ఇస్కాన్ వంటశాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఇస్కాన్ కార్యదర్శి మధుగోపాల్ .హరి దాస్ .తో ఫోన్‌లో మాట్లాడి, భోజనం నాణ్యత తక్కువగా ఉండటం, ఉప్పు మరియు మసాలా వంటి కనీస పదార్థాలు సరైన విధంగా ఉపయోగించకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. మెనూ మార్పులు చేయకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సరఫరా అధికారి ఏ . శేషచలం రాజు .(డి సి ఎస్ ఓ), జిల్లా మేనేజర్ డి .బాలకృష్ణ(ఎండి), జయరాజ్ డిటి ,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ (విద్యాశాఖ), మండల విద్యా అధికారి (ఎంఈఓ), ప్రాజెక్ట్ డైరెక్టర్ (పిడి), సీడీపీఓలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తిలో పూలే వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

మహిళా హక్కుల సాధనకు విద్యే సరైన ఆయుధమని, అణచివేతకు గురైన మహిళా శక్తిని ఆధునిక విద్య ద్వారానే విముక్తి చేయాలని సామాజిక ఉద్యమం చేసిన సావిత్రిబాయి పూలే ఒక సామాజిక విప్లవ జ్యోతి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. జి. దశరథాచారి మరియు వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పేర్కొన్నారు. సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే మరియు ఆయన సహధర్మచారిణి క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని పూసల వీధి కూడలిలో వారి చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఎం. ఉమేష్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే దంపతులు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహిళలను సామాజిక రుగ్మతల నుండి విముక్తి చేయడం, లింగ వివక్షను ఎదుర్కొనేలా చైతన్య పరచడం, పితృస్వామ్య వ్యవస్థ నిర్మూలన చేసి మహిళా సాధికారత సాధించడమే లక్ష్యంగా సావిత్రిబాయి పూలే 1852లో సేవా మండల్ అనే సంస్థను స్థాపించి మహిళా హక్కుల కోసం పోరాటం సాగించారని గుర్తు చేశారు. అగ్రవర్ణ దురహంకారపు కులవ్యవస్థ కారణంగా అన్యాయానికి గురైన బాలికల పరిస్థితిని మార్చేందుకు పూలే దంపతులు 'సత్యశోధక్ సమాజ్'ను ప్రారంభించి బాల్య వివాహాల నిర్మూలన, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు వితంతువుల పునర్వివాహాలకు బలమైన సామాజిక ఉద్యమాన్ని నడిపారని తెలిపారు. అలాగే మహారాష్ట్రలో కరువు మరియు ప్లేగు వ్యాధి తీవ్రంగా వ్యాపించిన సమయంలో ప్రజలకు



అండగా నిలిచి విరాళాలు సేకరించి వైద్య శిబిరాలు నిర్వహించారని, ప్లేగు బారిన పడిన వేలాది చిన్నారులకు సేవలందించిన పూలే దంపతులు నిజమైన సామాజిక సేవకులని కొనియాడారు. ప్లేగు వ్యాధి బాధితులకు సేవలందిస్తూ అదే వ్యాధి బారిన పడి సావిత్రిబాయి పూలే మరణించడం అత్యంత విచారకరమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యుడు ఎం. సుబ్బయ్య, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, టీఎన్‌టీయూసీ తిరుపతి పార్లమెంటు నాయకులు వెంకటరమణ, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్, సోంపల్లి మురళీ నాయుడు, హరి, సయ్యద్ అహ్మద్, సులేమాన్, మహమ్మద్ రఫీ, ఆనంద్, నూర్ మొహమ్మద్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కనబడకుండా పోయిన గిరిజన బాలికను గంటల్లోనే గుర్తించి కుటుంబానికి చేర్చిన పోలీసులు -- బాలిక భవిష్యత్తుకు భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**గిరిజన బాలిక, ఆమె సోదరుడి కోసం రూ.1 లక్ష ఫిక్స్ డిపాజిట్ ప్రకటించిన కలెక్టర్**

**-- పోలీస్ శాఖ తరపున రూ.10 వేల నగదు సహాయం, నూతన వస్త్రాల పంపిణీ**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

గిరిజన బాలికకు భరోసా కల్పిస్తూ ఆమె భవిష్యత్తుకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మానవతా దృక్పథంతో సహాయం అందించారు. తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామానికి చెందిన పూజ అనే 10 సంవత్సరాల గిరిజన బాలిక ఈ నెల 3వ తేదీన కనబడకుండా పోయిన ఘటనను జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ చారి మరియు రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల చురుకైన చర్యలతో గంటల వ్యవధిలోనే బాలిక ఆచూకీ కనుగొని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాలిక కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న జిల్లా యంత్రాంగం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఐఏఎస్., మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., బాలిక పూజ, ఆమె సోదరుడు వెంకటేశులు మరియు కుటుంబ సభ్యులను కలుసుకుని వారి పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు. బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి 50,000 చొప్పున మొత్తం ?1,00,000 ఫిక్స్ డిపాజిట్ అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. అలాగే గురుకుల పాఠశాలలో ఉచిత విద్య, వసతి కల్పించేందుకు ట్రైబల్ వెల్ఫేర్ పీడీ రాజా సోము . బీసీ వెల్ఫేర్ పీడీ ఎం. భరత్ కుమార్ రెడ్డి .కి తగిన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పోలీస్ శాఖ తరఫున జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పిల్లలకు 10,000 నగదు సహాయం అందించడంతో పాటు నూతన వస్త్రాలను అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు అవసరమైన సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి నానమ్మ పొల్లమ్మ, తాతయ్య పోలయ్యకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేశ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పేదల దాహం తీరుస్తున్న జూలియన్ రాజు సేవలు ప్రశంసనీయం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం లోని గుత్తి వారిపల్లి పంచాయతీ, మోడివారి ఇండ్లులో మంగళవారం కడప జిల్లా ఖాజీ పేట లోని పద్మ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన త్రాగునీటి బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల, టిడిపి సీనియర్ నాయకులు మునస్వామి నాయుడు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, పద్మ మహిళా మండలి ప్రాజెక్ట్ ఆఫీసర్ జూలియన్ రాజు ప్రత్యేక పూజలు చేసి బోర్,వెల్నను ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ వేసవిలో పేద ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదు అన్న, ఉద్దేశంతో తాగునీటి చేతి బోరును వేస్తున్నామని అన్నారు. గతంలో ఈ పంచాయతీలో 4 బోర్లు వేసామని తెలిపారు. సర్పంచ్ మంజుల, మునస్వామి నాయుడు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. మునస్వామి నాయుడు మాట్లాడుతూ మండలంలో జూలియన్ రాజు చేస్తున్న సేవలు ఆదర్శ ప్రాయమనిఅన్నారు. స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరలోనే తాగునీటి పైప్ లైను, వాటర్ ట్యాంక్,ను నిర్మిస్తామని తెలిపారు. సర్పంచ్ మంజుల మాట్లాడుతూ అడిగిన వెంటనే కాదనుకుంటా బోర్ వేస్తున్న రాజు సార్ కి, మా గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు



# ప్రైవేటు బిల్డింగ్ నిర్మాణానికి అడ్డొస్తోందని పచ్చని చెట్టు పై గొడ్డలి వేటు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలకు ముఖ ద్వారమైన రేణిగుంట రైల్వే స్టేషన్ కు ఎంతోమంది యాత్రికులు వస్తుంటారు. రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద ఎన్నో సంవత్సరాలుగా వేసవికాలంలో ఎంతోమందికి నీడనిస్తూ ఉన్న మహా వృక్షమును మంగళవారం పట్ట పగలు ఎటువంటి అనుమతులు లేకుండా నరికి వేస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆటో డ్రైవర్లు ఎంత ఎండలో తిరిగిన ఆ మహా వృక్షం నీడలో ఉంటుంటే తమ సొంత





ఇంటి గూటిలో ఉన్నంత ఆనందం పొందుతుంటారు. రాబోవు వేసవికాలంలో ఎండ తీవ్రత పెరుగుతున్న సమయంలో నీడనిచ్చే చెట్లను నరకడంపై ఆటో డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేణిగుంట పట్టణం నడిబొడ్డునే ఇలా ఉంటే ఇంక మారుమూల ప్రాంతాలలో పర్యావరణం ఎలా ఉంటుందో అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఎటువంటి అనుమతులు లేకుండా వృషమును తొలగించినందుకు తగిన జరిమానా విధించారు.





# ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేట పర్యటన

**నాయుడుపేటలో టిడ్కో, ఇళ్లను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి -జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి జిల్లా కలెక్టరేట్.



ఈ నెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .తిరుపతి జిల్లా నాయుడుపేట నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం నాయుడుపేట మండలంలోని టిడ్కో ఇళ్లు ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తదితరులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్లను ప్రారంభించేందుకు రానున్నారని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు హెలిప్యాడ్, సభా స్థలాలను పరిశీలించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు శానిటేషన్, మొక్కలు నాటడం, విద్యుత్, ఆర్ ఓ బి మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గరుడ వారధి పై తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు.


**- గరుడ వారధి పైన ఇక పైన ద్విచక్ర వాహనాలు మరియు భారీ వాహనాలు నిషేధం. - ప్రజల భద్రత కు అధిక ప్రాధాన్యత.**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

- తిరుపతి స్మార్ట్ సిటీ అమలు లో భాగంగా జిల్లా కలెక్టర్, యస్పీ మరియు కార్పొరేషన్ కమిషనర్ ల కీలక నిర్ణయం. - తిరుపతి స్మార్ట్ సిటీ అమలులో భాగంగా ఈ రోజు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఐఏఎస్., తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి శ్రీ మౌర్య, ఐఏఎస్., మరియు సంబంధిత విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. - అందులో వివిధ అంశాలతో పాటు గరుడ వారధి పైన జరిగే రోడ్డు ప్రమాదాల పైన చర్చించడం జరిగింది. - గరుడ వారధి ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు జరిగిన ప్రమాదాల వివరాలను పరిశీలించి ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలు మరియు భారీ వాహనాల కారణంగా ప్రమాదం జరుగుతున్నట్లు గుర్తించడం జరిగింది. - ఈ నేపథ్యంలో ప్రజల భద్రతే ధ్యేయంగా గరుడ వారధి పై ద్విచక్ర వాహనాలు మరియు భారీ ట్రాన్స్పోర్ట్ వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించడం జరిగింది. - ప్రజల భద్రత దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ నిబంధనను ఖచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణకు సహకరించ వలసిందిగా కోరడమైనది. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.



# చంద్రగిరిలో నిర్మిస్తున్న కైలాస ధామంకు లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన లవ్లీనాథ్ రెడ్డి.



ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి పట్టణంలో నిర్మిస్తున్న కైలాస ధామంకు దాతలు ముందుకువస్తున్నారు.కైలాస ధామం నిర్మాణంలో నేను సైతం అంటూ ముందుకు వచ్చిన లవ్లీనాథ్ రెడ్డి కైలాస ధామంకు లక్ష రూపాయలు విరాళం అందజేశారు.విరాళం ప్రకటించిన లవ్లీనాథ్ రెడ్డికి కైలాస ధామం కమిటీ సభ్యులుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సావిత్రి బాయి పూలే ఆశయాలు సాధన అందరి బాధ్యత: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:(తిరుపతి)

సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా మహిళ యూనివర్సిటీ సమీపంలోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి మంగళవారం ఉదయం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలు జరిగాయి. విద్యతో సమాజ మార్పు సాధ్యమని నమ్మి మహిళా విద్య కోసం జీవితాంతం పోరాడిన గొప్ప యోధురాలు సావిత్రి బాయి పూలే అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. బీసీ, ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతికి సావిత్రి బాయి పూలే ఎంతో కృషి చేశారని ఆయన చెప్పారు. మహిళా విద్య, సామాజిక న్యాయం కోసం ఎన్నో అవమానాలు పొందినా ఆశయ లక్ష్య సాధనలో వెనకడుగు వేయని గొప్ప నాయకురాలు సావిత్రి బాయి పూలే అని ఆయన తెలిపారు. సావిత్రి బాయి పూలే ఆదాయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, అశోక్ సామ్రాట్ యాదవ్, అక్కినపల్లి లక్ష్మయ్య, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, కందాటి సురేష్ రెడ్డి, బుజ్జిబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలి

## - పెద్దకాపు ఆర్కేటి మహేంద్ర, కాపుల ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పణ

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని తూపిలిపాలెం మత్స్యకారులు తమ జీవనోపాధిని కాపాడాలని కోరుతూ మంగళవారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రతిపాదిత దుగ్గరాజుపట్నం పోర్టు నిర్మాణంతో తమ గ్రామంలోని వేలాది మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో పడతాయని, వేట సాగించే అవకాశం లేక తమ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తూపిలిపాలెం పెద్దకాపు మరియు జెమిని కొత్తపాలెం మాజీ సర్పంచ్ ఆర్కేటి మహేంద్ర ఆధ్వర్యంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి అధికారులకు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్కేటి మహేంద్ర మాట్లాడుతూ, తరతరాలుగా సముద్రంపైనే ఆధారపడి బతుకుతున్న మత్స్యకారులకు పోర్టు నిర్మాణం ఒక శాపంగా మారిందని పేర్కొన్నారు. పోర్టు రాక వల్ల మత్స్యకారుల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని, ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకుని తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం పరిహారంతో సరిపెట్టకుండా, మత్స్యకారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని శాశ్వత జీవనోపాధి మార్గాలను చూపాలని, న్యాయం జరిగే వరకు ప్రభుత్వం తమకు భరోసా కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల సమస్యలను సావధానంగా విన్న తహశీల్దార్, వారి వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. తమ గోడును ప్రభుత్వ పెద్దలకు చేరవేసి, పోర్టు వల్ల నష్టపోయే ప్రతి కుటుంబానికి బాసటగా నిలవాలని గ్రామస్థులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యకాపు పామంజి గోవిందయ్య, చిన్నకాపు వావిల్లా సుబ్రహ్మణ్యం మరియు తూపిలిపాలెం గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంపై సివిల్ ఇంజనీర్ మురళీకృష్ణారెడ్డి ఆగ్రహం

## ఊరి బాగు కోసం అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి.

ప్రజాభమి ప్రతినిధి, వాకాడు

విదేశాల్లో సివిల్ ఇంజనీర్‌గా ఉన్నత శిఖరాలను అధిరోహించి,అపారమైన పేరు ప్రఖ్యాతలు సంపాదించిన బాలిరెడ్డి పాలెం వాస్తవ్యులు గుండాల మురళీకృష్ణారెడ్డి, ప్రస్తుతం తన వృత్తిపరమైన అనుభవాన్ని సామాజిక సేవకు మళ్లించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అడుగులు వేస్తున్న ఆయన, తాజాగా ఆముదాలపాడు గ్రామస్తుల విన్నపం మేరకు అక్కడి ప్రాథమిక పాఠశాల మరియు ప్రభుత్వ ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ పర్యటనలో పాఠశాల దుస్థితిని చూసిన మురళీకృష్ణారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిధులు మంజూరైనప్పటికీ,అవి సక్రమంగా వినియోగం కాకపోవడంపై ఆయన అధికారుల తీరును తప్పుబట్టారు.పాఠశాలలో జరిగిన పనులు అత్యంత నాసిరకంగా ఉన్నాయని, సగం సగం పనులు పూర్తి చేసి వదిలేయడం వల్ల అటు విద్యార్థులకు,ఇటు ఉపాధ్యాయులకు ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన విమర్శించారు.ముఖ్యంగా పాఠశాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, అపరిశుభ్రమైన బాత్రూంలను చూసి ఆయన చలించిపోయారు.మన పిల్లలు చదువుకునే విద్యా దేవాలయాలను ఇలాంటి దుస్థితిలో ఉంచడం మనందరి బాధ్యతారాహిత్యమేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయాల పట్ల తనదైన స్పష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం కావాలని, కానీ ఊరి బాగు విషయానికి వస్తే అందరూ ఒక్కటవ్వాలని మురళీకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రాణాలు పోసే ఆసుపత్రులు, భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలలు, మరియు ప్రతి ఇంటికి అవసరమైన తాగునీటి వంటి కనీస వసతుల విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన ఆయన, వారి చదువుల గురించి, ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదలకు, సామాజిక సేవకు తాను ఎల్లప్పుడూ అంకితమై ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణారెడ్డి వెంట రౌతు వెంకటరమణయ్య, కృష్ణయ్య, కోటయ్య, మనోహర్‌లతో పాటు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు.

# అల్లా దయ ముస్లీం సోదరులపై మెండుగా ఉండాలి

## -ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరపతి):



రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా గాలి వీధి షాదీమహాల్ లో మంగళవారం రాత్రి ముతవల్లి ఇస్మాయిల్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. గాలివీధి రబ్బానీ మసీద్ లో నమాజ్ తరువాత ఇఫ్తార్ విందులో ముస్లీం సోదరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే, గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మలు పాల్గొని ప్రార్థనలు అనంతరం ముస్లీం సోదరులకు పండ్లు తినిపించారు. రంజాన్ మాసం ముస్లీంలకు ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మైనార్టీ సోదరలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండటం ద్వారా స్వీయనియంత్రణ, స్వీయక్రమశిక్షణ అలవడుతుందని ఆయన చెప్పారు. అలాగే జకాత్ అనుసరించడం వల్ల తమ సంపదలో కొంత దానం చేసే గొప్ప సంస్కృతిని రంజాన్ మాసం గుర్తు చేస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లీం సోదరులపై అల్లా దయ మెండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ఎస్ కే బాబు, అయూబ్ ఖాన్, సహాయ ముతవల్లి ఎస్ కే బాబు, టైలర్ బాబు, మస్తాన్, నూరుల్లా, ఇమామ్, హబీబ్, మునాఫ్, బ్యాంక్ శాంతమ్మ, రాజా రెడ్డి, ఆముదాల వెంకటేష్,ఆముదాల తులసి, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, జేకే రాయల్, నీలాద్రి, రమేష్ నాయుడు, వినోద్ రాయల్, ప్రభాకర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



# ఈనెల 13వ తేదీన విశ్వకర్మ ప్రదర్శనమేళా

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం



ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి శిల్పారామం, మదనపల్లి సిటిఎం రోడ్ శివాజీ నగర్ లోని పద్మావతి కల్యాణ మండపంలో ఎంఎస్ ఎంఈ డెవలప్మెంట్ మరియు ఫెసిలిటేషన్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో (మార్చి 13వతేది నుండి 15 వతేదీ వరకు) మూడు రోజులపాటు ప్రధానమంత్రి విశ్వకర్మ ప్రదర్శన మేళాను నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ మురళీమోహన్ (చినబాబు) తెలిపారు. మంగళవారం రామచంద్రాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ అసంఘటిత రంగ చేతి వృత్తి కళాకారులకు ఆర్థిక స్వాలంబన కల్పించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో తిరుపతి తో పాటు అన్నమయ్య జిల్లా పరిశ్రమల కేంద్రం డిఆర్డిఏ మెప్మా సహకారంతో కుటుంబ ఆధారిత చేతివృత్తుల వారికి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడాకి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కుమ్మరి, వడ్రంగి,చెప్పులు కుట్టడం, చర్మకారులు, బట్టలు కుట్టే దర్జీలు, మత్స్యకారులు, చేప వలలు తయారీదారులు, బుట్టల అల్లకం దారులు, బీగాలు తయారీదారులు, శిల్పాలు చెక్కు వారు, రజకులు, తాపీ మేస్త్రిలు, మంగళ షాప్ నిర్వాహకులు, పడవల తయారీదారులు వంటి 18 రకాల చేతి వృత్తుల వారు ఈ మేళాను సందర్శించడానికి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని చేతి వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కనుల పండుగగా ముత్యాలమ్మ వార్షికోత్సవాలు.....

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



శ్రీకాళహస్తి నియోజకవర్గం మండలంలో కొత్త కండ్రిగ గ్రామంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మ వార్షికోత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి ప్రతి సంవత్సరం అమ్మవారి మీద ఉన్న అపారమైన భక్తితో గ్రామానికి చెందిన వాసు రెడ్డి. విద్యుత్ దీపాలంకరణ అంగరంగ వైభవంగా సర్వాంగ సుందరంగా ముత్యాలమ్మ అమ్మవారి మీద భక్తిశ్రద్ధలతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ప్రజలందరి మనల్ని పొందుతున్నారు. ఈ కార్యక్రమం గూర్చి వాసు రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపతో నాకు ఇలాంటి అవకాశం రావడం నా పూర్వ జన్మ సుకృతం అని భావిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి. వాసు రెడ్డి తో పాటు సహకరించిన గ్రామస్తులకు వాసిరెడ్డి. అభినందనలు తెలియజేశారు.



# విద్యా ప్రమాణాలను నిర్మాణాత్మకంగా అమలు చేద్దాం

## -బోర్డు ఆఫ్ స్టడీస్ మీటింగ్ లో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం




ఆదికవి నన్నయ యూనివర్సిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆధ్వర్యంలో మంగళవారం డిగ్రీ బోర్డు ఆఫ్ స్టడీస్ మీటింగ్ ను యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వహించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలల నుండి బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్స్, మెంబర్స్ హాజరయ్యారు. డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి సురేష్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై బీఓఎస్ చైర్మన్స్, మెంబర్స్ దిశ నిర్దేశం చేశారు. సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం యొక్క విద్యా ప్రమాణాలు మరియు సాధ్యాసాధ్యాలను కొనసాగిస్తూ అన్ని డిగ్రీ ప్రోగ్రామ్‌లలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి మార్గదర్శకాల నిర్మాణాత్మక అమలుకు కృషి చేద్దామన్నారు. కోర్సు నిర్మాణం మరియు సిలబస్ పునర్నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 4 సంవత్సరాల యూజీ ప్రోగ్రామ్ పునాది నుండి అధునాతన అంశాల వరకు తార్కిక పురోగతిపై చర్చించుకోవాలన్నారు. పరిశ్రమ, విద్యాపరమైన ఔచిత్యం, సిలబస్ కంటెంట్‌ను నవీకరించడానికి, వాడుకలో లేని అంశాలను తొలగించి, సమకాలీన అంశాలను జోడించడానికి యాప్షీ మరియు ఎన్.ఇ.పి. నిబంధనలు పాటిస్తూ పూర్వ విద్యార్థులు మరియు పరిశ్రమ నిపుణులతో సంప్రదించమని సూచించారు. అలాగే అన్ని యూజీ ప్రోగ్రామ్‌లకు సాధారణ ఫ్రేమ్‌వర్క్ నియమాలు, ఉత్తీర్ణత ప్రమాణాలను నియంత్రించే "యూనివర్శిటీ కామన్ కోర్ ఫ్రేమ్‌వర్క్"ను సృష్టించడం, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం క్రెడిట్‌ల నిల్వ, బదిలీ విముక్తికి సంబంధించి ప్రత్యేకంగా నియమాలను రూపొందించాలని తెలియజేశారు. పరీక్ష నిబంధనల పునర్నిర్మాణం, గ్రేడింగ్ మరియు భాషలు, స్కిల్ డెవలప్మెంట్, భారతీయ జ్ఞాన వ్యవస్థలు వంటి సాధారణ పత్రాల పునర్నిర్మాణం దృష్టి సారించాలన్నారు. అలాగే సెమిస్టర్ ప్రారంభం అయ్యే ముందు ఉపాధ్యాయులకు నిర్దిష్ట సూచనలు తెలియజేస్తూ ఫ్యాకల్టీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను తప్పనిసరి నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు కేవలం చాక్-అండ్-టాక్ కాకుండా అనుభవపూర్వక అభ్యాసం, ఫీల్డ్ ప్రాజెక్ట్‌లు మరియు కేస్ స్టడీలను కలిగి ఉన్న "ఎన్.ఇ.పి-అలైన్డ్ లెసన్ ప్లాన్‌లను" సిద్ధం చేసేలా విభాగాధిపతులు కృషి చేయాలన్నారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య పి సురేష్ వర్మ మాట్లాడుతూ డిగ్రీలోని 46 రకాల సబ్జెక్టులకు సంబంధించిన, 23 బోర్డ్స్ తో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ జరుగుతుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులకు సంబంధించి సిలబస్ తయారీ, మోడల్ పరీక్షా పత్రాలు, సాఫ్ట్ వేర్ టోల్స్ మొదలైన అంశాలు చర్చించి సమర్థవంతంగా బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

# శ్రీవారినే నిలువునా దోచేస్తున్నారు

## చంద్రబాబు ప్రభుత్వంలో మరో హేయం -: భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:

భక్తులు శ్రీవారికి నిలువ దోపిడీ ఇచ్చుకుంటుంటే ఇంకోపక్క పరకామణిలో దేవుడి సొమ్ము ఆయనకే దక్కకుండా కొంతమంది దొంగలు కాజేస్తున్నారని, ఈ వరుస చోరీలు చూస్తుంటే దీని వెనుక పెద్దల హస్తం ఉండే ఉంటుందని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. పెంచలయ్య వంటి వారు ఆరు నెలల్లోనే 24 సార్లు చోరీకి పాల్పడ్డాడంటే మామూలు విషయం కాదని ఆయన స్పష్టం చేశారు.

మూడేళ్ల క్రితం రవికుమార్ చోరీ చేసినట్టు సీసీ టీవీ ఫుటేజ్ రిలీజ్ చేసిన అధికారులు ఏడాది కిందట చోరీ చేసిన పెంచలయ్య వీడియో ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు. ఇంకా చెన్నై పరకామణిలో కృష్ణకుమార్ అనే సీనియర్ అసిస్టెంట్ విదేశీ కరెన్సీ తక్కువగా చూపించి రూ.87 లక్షలు కాజేసినా, అతణ్ని ఇంకా ఉద్యోగంలో కొనసాగడం టీటీడీ వైఫల్యమేనని తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి తేల్చి చెప్పారు. ప్రెస్‌మీట్‌లో భూమన కరుణాకర్‌రెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే'' వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పరకామణిలో చోరీకి పాల్పడిన రవికుమార్ నుంచి 100 కోట్ల విలువైన ఆస్తులు రాయించుకున్నాం. అది కూడా చట్టబద్ధంగానే లోక్‌అదాలత్ ద్వారా జరిగింది. అయినా దాన్ని అడ్డం పెట్టుకుని మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయాలని చూస్తున్నారు. మరి ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వ హయాంలో పరకామణిలో ఏకంగా కోటి రూపాయల విలువైన బంగారం, వెండి కానుకల చోరీ జరిగింది. వాటిపై ఏం చర్య తీసుకున్నారు? పరకామణి చోరీలపై ఏం సమాధానం చెబుతారు? పరకామణి చోరీలపై సీబీఐ విచారణ కోరే దమ్ము చంద్రబాబుకి ఉందా? పరకామణిలో చోరీలపై ఫిర్యాదు చేస్తాం. ఆ హేయమైన చర్యలను విడిచిపెట్టబోము. ఆ చోరీలకు పాల్పడిన నిందితుల వెనక ఉన్న తిమింగళాలను కూడా బయటకు తీస్తాం.

నేరం చేసినా.. తొలగించలేదు:

తిరుమల పరకామణిలో చోరీ జరిగినట్టు పత్రికల్లో పెద్ద ఎత్తున కథనం వచ్చింది. దీంతోపాటు చెన్నైలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఉన్న పరకామణిలోనూ విదేశీ నోట్లను విలువను తక్కువగా చూపించి రిజిస్టర్‌లో నమోదు చేసి ఎస్.కృష్ణకుమార్ అనే సీనియర్ అసిస్టెంట్ అవకతవకలకు పాల్పడినట్టు నా వద్ద ఆధారాలున్నాయి. అయినా ఆ ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేశారు. దీంతో ఆయన సుప్రీంకోర్టు నుంచి అరెస్టు కాకుండా యాంటిసిపేటరీ బెయిల్ తెచ్చుకుని ఉద్యోగంలో కొనసాగుతున్నాడు. 2024, అక్టోబరు 6న, ఆ ఘటన జరిగితే 2025, మార్చి 14న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 950 విదేశీ కరెన్సీ నోట్లను తక్కువ డినామినేషన్‌గా చూపించి టీటీడీ రిజిస్టర్‌లో నమోదు చేశాడని విజిలెన్స్ అధికారుల రిపోర్టు సారాంశం. కానీ ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా ఆ 950 నోట్ల డినామినేషన్‌ని ఏమిటనేది మెన్షన్ చేయలేదు. కేవలం రూ.6,74,047 మేర నష్టం చేసినట్టు మాత్రమే పేర్కొన్నారు. దీంతో అసలు ఏం జరిగిందని వాకబు చేస్తే అవి 950 వంద డాలర్ల నోట్లని, వాటి మొత్తం విలువ దాదాపు రూ.87.21 లక్షలని తెలిసింది. ఆ ఘటన 2024, అక్టోబరు 6న జరగ్గా, దాదాపు నెలన్నర తర్వాత అదే ఏడాది నవంబరు 17న సెక్యూరిటీ గార్డులు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత మూడు నెలలకు 2025, ఫిబ్రవరి 19న, ఈవోకి విజిలెన్స్ రిపోర్టు అందజేశారు. ఇంత కాలయాపన వల్ల ఏకంగా రూ.87.21 లక్షలు కాజేసినా, ఆ నిందితడు కృష్ణకుమార్ అరెస్ట్ కాకుండా ఉండటమే కాకుండా, ఇంకా ఉద్యోగంలో కొనసాగుతున్నాడు. ఇంకా తను సుప్రీంకోర్టు వరకు బెయిల్ తెచ్చుకోవడం చూస్తుంటే, ఆయన వెనక ఏదో పెద్ద మతలబుపై అనుమానాలు వస్తున్నాయి.

తిరుమలలో 6 నెలల్లో 24 సార్లు దొంగతనం!:

తిరుమల పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారంపై సాక్షిలో కథనం రావడంతో టీటీడీ అధికారులు స్పందించారు. చోరీ నిజమంటూనే కోట్లాది రూపాయల కుంభకోణం కాదని సమర్థించుకోవడం సిగ్గుచేటు. పరకామణిలో చోరీకి పాల్పడిన పెంచలయ్య ఏదో ఒకటి రెండుసార్లు కాకుండా, ఏకంగా 24 సార్లు బంగారం దొంగతనం చేశాడు. అతడి నుంచి సొత్తు రికవరీ చేసినట్లు కూడా టీటీడీ చెబుతోంది. నిజంగా అతడు ఒక్కసారే దొంగతనం చేస్తే 550 గ్రాముల బంగారు, 117 గ్రాముల వెండి కానుకలు దొరకడం సాధ్యమయ్యే పనేనా? కానీ టీటీడీ అధికారులు మాత్రం కేవలం ఒక్క బంగారు బిస్కెట్ మాత్రమే చోరీకి గురైందని ప్రకటించారు!

గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రవికుమార్ అనే వ్యక్తి ఎనిమిది 100 డాలర్ల నోట్లు చోరీ చేస్తే, దానిపై విచారణ జరపడమే కాకుండా టీటీడీకి రూ.14 కోట్ల రవికుమార్ ఆస్తులు రాయించాం. ఆ ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్లకుపైనే ఉంది. అయినా మాపై ఎన్నో కేసులు పెట్టి అరెస్టు చేయాలని కుట్ర చేస్తున్నారు. మరి ఏకంగా 24 సార్లు దొంగతనం చేసిన పెంచలయ్య మీద ఒకటే కేసు ఎందుకు పెట్టారో టీటీడీ, కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఇప్పుడు అతడు బెయిల్‌పై యథేచ్ఛగా తిరుగుతున్నాడు. మరి, పెంచలయ్య అనే చిన్న చేప వెనుక పెద్ద తిమింగలాలను పట్టుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం ఎందుకు చేయడం లేదు? ఈ తప్పులన్నింటికీ పరిహారంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తన ఆస్తులను స్వామివారికి రాసివ్వాలి.

పెంచలయ్య వెనుక ఎవరున్నారో తేలాలి:

భక్తులు శ్రీవారికి నిలువ దోపిడీ ఇచ్చుకుంటారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక శ్రీవారినే నిలువునా దోచుకుంటున్నారు. దేవుడి సొమ్మును దేవుడే తీసుకోకుండా కాపాలా కాస్తున్నారేమో అనిపిస్తుంది. అపచారాలకు పాల్పడే వారికి గ్రహచారం చుట్టుకుంటుందని చెప్పడానికి చంద్రబాబు ప్రభుత్వం చుట్టూ ముసురుకుంటున్న అవినీతి చీకట్లే సాక్ష్యం. స్వామివారి కానుకలు చోరీ చేయడం ఎంత పాపమో, ఆ చోరీని చోద్యంలా చూసిన పాలకమండలిది కూడా అంతే పాపం. ఆరు నెలల్లోనే 24సార్లు యథేచ్ఛగా దొంగతనానికి పాల్పడేంత బరితెగింపు పెంచలయ్యకి ఎక్కడిది? కల్తీ నెయ్యి పేరుతో తప్పుడు ప్రచారం చేసి ఎలాగైతే రేట్లు పెంచి ఇందాపూర్ ముసుగులో హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచి పెట్టారో, అదే విధంగా పరకామణి చోరీ కేసులో రవికుమార్ విచారణ ముసుగులో పెంచలయ్య వంటి వారిని మోహరించి పరకామణి సొమ్ము కాజేసే కుట్ర చేస్తున్నారేమోనని అనుమానాలు కలుగుతున్నాయి. అందుకే పెంచలయ్య వెనక ఉన్న తిమింగళాలు బయట పడాల్సి ఉంది.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు.. తహసిల్దార్

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు... దళారులు మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు.మంగళవారం వాకాడు మండలం నెల్లిపూడి రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని రైతులు ధాన్యం కొనుగోలలో దళారులు చేతివాటం చూపిస్తారన్నారు,మాటలు విని రైతుల మోసపోవద్దని సూచించారు.ఏవో దీప మాట్లాడుతూ మండలంలోని వాకాడు,నెల్లిపూడి, దుగ్గరాజుపట్నం,నిడిగుర్తిలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో క్లస్టర్ గా ఏర్పాటు చేశామన్నారు,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని, 17% అంతకంటే తక్కువ తేమ శాతం వరి ధాన్యాన్ని క్వింటా 2389/- రూపాయలు కొనుగోలు కేంద్రాల ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు, ఈ క్రాప్ లో నమోదైన రైతులు డేటా పిపిసి లాగిన్ లోకి రావడం జరుగుతుంది,షెడ్యూల్ ఇచ్చిన తర్వాత వాకాడు ఎం ఈ ఎస్ ద్వారా తేమశాతం ట్రాక్ షీట్ (లోడింగ్) మిల్లర్ ట్యాపింగ్ జరుగుతుందన్నారు, రైతులు అమ్మిన 48 గంటల్లోనే రైతులు ఖాతాలో అమౌంట్ క్రెడిట్ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభు కిరణ్ తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## - తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ..!

ప్రజాభూమిప్రతినిధి,
చంద్రగిరి:(తిరుపతి)



రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.నేడు దేశంలో మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారని తెలిపారు.కేవలం ఇంటికే పరిమితం కాకుండా, దేశ బడ్జెట్‌ను నిర్ణయించే స్థాయికి మహిళలు ఎదిగారని పేర్కొన్నారు. దీనికి నిదర్శనం మన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అని ఆయన ఉదహరించారు.ప్రస్తుతం దేశంలో మహిళలు పెద్ద ఎత్తున బిజినెస్ రంగంలోకి అడుగుపెట్టి విజయవంతమైన 'బిజినెస్ ఉమెన్'గా గుర్తింపు పొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.మహిళల అభ్యున్నతి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. "మీకు ఏ అవసరం వచ్చినా, డాలర్స్ దివాకర్ రెడ్డి ఎప్పుడూ తోడుగా ఉంటాడు.. నాకు తోచిన సాయం మీకు ఖచ్చితంగా చేస్తాను" అని ఆయన భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా రాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు వీల్ చైర్స్, వాకింగ్ స్టిక్ వంటి అవసరాలను అందించారు. ఈ కార్యక్రమంలో బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్,తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ,రాస్ సేవా సమితి ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నేడే మాదిగ యువకుల అనుమానాస్పద మరణాలపై బాధిత కుటుంబాలను పరామర్శించనున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బ్రహ్మంగారి మఠం మండలంలో జరిగిన మాదిగ యువకుల జంట హత్యలు మరువకముందే కడప జిల్లాలో జిలేల మృత్యువాత పడ్డ ఇద్దరు మాదిగ యువకుల అనుమానాస్పద మరణాలు మాదిగ జాతి యావత్తును తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేశాయి. బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలం ముద్దంవారిపల్లె గ్రామానికి చెందిన సగిలి ఇమ్మానియేలు మరియు కాశినాయన మండలం గంగనపల్లె గ్రామానికి చెందిన కందుల దిలీప్ అనే మాదిగ యువకుల దుర్మరణాలు అత్యంత దురదృష్టకరమని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ ఘటనల నేపథ్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి అండగా నిలబడేందుకు మహాజనుల ఆత్మబంధువు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రేపు బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ల ప్రాంతంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8.30 గంటలకు పోరుమామిళ్ళ అంబేద్కర్ సర్కిల్ వద్ద నుంచి ప్రారంభమయ్యే కాన్వాయ్‌లో బద్వేలు నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మాదిగ యువకుల అనుమానాస్పద మరణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సభ్యులు ఓబులాపురం శోభన్ కుమార్, నియోజకవర్గం అధ్యక్షులు యరబల్లె ఓబయ్య, ప్రధాన కార్యదర్శి గడికోట బాల ఓబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కమలాపురం ప్రసాద్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సగిలి జాకోబ్ పోరుమామిళ్ళ ఎంఆఎస్ఎఫ్ అధ్యక్షుడు ఈరి ఆనంద్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వీరపోగు రాజేష్, ప్రధాన కార్యదర్శి ఈరి బాలుడు, ఉపాధ్యక్షులు రాహుల్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నారిపోగు మనోజ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికల కోసం ఉద్యమం

### -జీపు జాతకు ఘన స్వాగతం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో దళితులకు ప్రత్యేక శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న జీపు జాతకు మంగళవారం హిందూపురంలో దళిత సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 5న కళ్యాణదుర్గం నుంచి ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ జీపు జాత హిందూపురానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ కూడలిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాకే హరి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా జిల్లాలోని అనేక మండలాలు, గ్రామాల్లో దళితులకు ప్రత్యేక శ్మశానవాటికలు లేకపోవడం బాధాకరమన్నారు. పుట్టుక నుంచి అనేక అవమానాలు, అస్పృశ్యతను ఎదుర్కొంటున్న దళితులు మరణించిన తర్వాత కూడా ఆరు అడుగుల స్థలం దక్కని పరిస్థితి కొనసాగుతుండటం సమాజానికి మచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల కోసం కేటాయించిన శ్మశానవాటికలను కొందరు కబ్జా చేసిన ఘటనలపై ప్రభుత్వం వెంటనే చట్టపర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామంలో దళితులకు ప్రత్యేక శ్మశానవాటికలు ఏర్పాటు చేసేలా నివేదిక సిద్ధం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు నారాయణ, జైభీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగరాజు, ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, దళిత నాయకులు బాపూజీనగర్ శ్రీరాములు, ఎంఎస్ఆర్ మధు, గోపాలకృష్ణ, ఊటుకూరు మూర్తి, శశి, అంజి, లోకేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ం

## రాష్ట్ర పద్మశాలి యువజన విభాగ కార్యదర్శిగా అవ్వారు రవిశంకర్ నియామకం



ప్రజాభూమి, సిద్ధవటం: కడప జిల్లా సిద్ధవటం మండలం మాధవరం–1 గ్రామానికి చెందిన అవ్వారు రవిశంకర్ కు రాష్ట్ర స్థాయిలో కీలక పదవి దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా ఆయన నియమితులయ్యారు. గత ఏడాది డిసెంబర్ 28, 2025న తిరుపతిలో జరిగిన సంఘం మొదటి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోగా, ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని జనవరి 8, 2026న అధికారికంగా జారీ చేశారు. తన నియామకం పట్ల అవ్వారు రవిశంకర్ మంగళవారం స్పందిస్తూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘం పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సామాజిక వర్గ యువతను ఏకం చేస్తూ, వారి సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సంఘం ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, రాష్ట్ర యువజన విభాగానికి మంచి పేరు తీసుకువస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటూ, సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సంఘం ఈ సందర్భంగా సూచించింది. రవిశంకర్ నియామకం పట్ల మాధవరం గ్రామస్తులు, పద్మశాలి సంఘం నేతలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఐ శ్రీరామ్ ని కలిసిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పేద ప్రజలకు సేవ చేయడంలో నిరంతర కృషి చేస్తానని అర్బన్ సీఐ శ్రీరామ్ అన్నారు. పులివెందుల అర్బన్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీరాంను స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం కలిసి దుశాల వాతో ఘనంగా సత్కరించారు. ప్రజ లకు స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ తాను కూడా ప్రతి సేవా కార్యక్రమాలలో ఒక సామాజిక బాధ్యతగా పాల్గొంటానని, అందరం కలిసికట్టుగా సేవా కార్యక్రమాలు విస్తృతం చేద్దాం అని సీఐ శ్రీరామ్ సేవాసమితి బృందం ని అభినందించారు. అనం తరం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,డైరెక్టర్‌లు చాంద్ బాషా, రాజాలు ఆయనను దుశ్యాలువాతో సత్కరించారు.

## దుమ్ముతో నిండిపోయిన తొండూరు ప్రధాన రహదారి -- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ప్రజా భూమి తొండూరు :



తొండూరు మండలంలోని ప్రధాన రహదారిపై జరుగుతున్న నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. నిర్మాణ పనుల కారణంగా రహదారిపై భారీగా దుమ్ము ఎగసిపడుతూ, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే స్థానికులు, ఉద్యోగులు, విద్యార్థులు దుమ్ము మధ్యే ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

హెచ్చరిక బోర్డులు లేక ప్రమాద భయం : రహదారి విస్తరణ పనుల కోసం పలు ప్రాంతాల్లో పెద్ద గుంతలు తవ్వినప్పటికీ అక్కడ ఎలాంటి హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. వెలుతురు తక్కువగా ఉండటం, ఎదురుగా వచ్చే భారీ వాహనాల కాంతి కారణంగా రహదారిపై ఉన్న గుంతలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేకంగా రాత్రి వేళల్లో జాగ్రత్తగా ప్రయాణించకపోతే ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే దుమ్ము తగ్గించేందుకు తరచూ నీరు చల్లే చర్యలు చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. పీవిఎల్: దుమ్ముతో నిండిపోయిన తొండూరు ప్రధాన రహదారి -- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.

## అబాకస్ -- వేదిక్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో రిషి విద్యాలయ విద్యార్థుల జిల్లా స్థాయి విజయాలు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయ విద్యార్థులు అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో మంచి ప్రతిభను ఘనపరిచారని పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం పట్టణంలో మాస్టర్స్ లెర్నింగ్ సొల్యూషన్స్ నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో రిషి విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో బహుమతులు సాధించారు. డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పోటీల్లో మొత్తం 56 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. అబాకస్ విభాగంలో గ్రేడ్--1 విద్యార్థి నియుక్త నందన్ రెడ్డి జిల్లా స్థాయిలో 4వ బహుమతి, 3వ తరగతి విద్యార్థి వి. కార్తిక్ 3వ బహుమతి సాధించారు. వేదిక్ మ్యాథ్స్ విభాగంలో 6వ తరగతి విద్యార్థులు గగన్ గీత్ రెడ్డి 1వ బహుమతి, జతిన్ కుమార్ 4వ బహుమతి సాధించి రిషి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఇలాంటి విజయాలు సాధించడం సాధ్యమవుతుందని రిషి విద్యార్థులు అన్ని విభాగాల్లోనూ ముందుంటారని నిరూపించారని, సిఏఓ రవీంద్ర మాట్లాడుతూ.. అబాకస్, వేదిక్ మ్యాథ్స్ విద్యార్థుల మేధస్సును పెంపొందించే ముఖ్యమైన అంశాలని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి మాట్లాడుతూ.. ఈ విజయాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల సహకార ఫలితమని పేర్కొని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి, సిఏఓ రవీంద్ర విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ రంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ నుండి బాలికలకు ఆరోగ్య రక్ష

### వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు

ప్రజా భూమి, కడప సిటీ :




మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె నాగ రాజు, కడప శాసనసభ్యులు రెడ్డప్ప గారి మాధవిరెడ్డి మహిళలలో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నుండి ముందస్తుగా విజయం సాధించుటకై జిల్లాలో మార్చి నెల 12వ తేదీ నుండి ప్రారంభం కానున్న హెచ్.పి.వి టీకాల కార్యక్రమము పైన ప్రజలకు అవగాహన కల్పించుటకై హెచ్.పి.వి టీకా ల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది. గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారించు టకు ఖరీదైన హెచ్.పి.వి వ్యాక్సిన్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో మూడు నెలల వరకు, ఉచితముగా 14 సంవత్సరముల బాలికల కు హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయ డంజరుగుతుందని తెలిపారు. ఈ అవకాశమును సద్వినియ గం చేసుకోవాలని మాధవి రె డ్డి ప్రజలకు పిలుపునిచరు.జి ల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా రి డాక్టర్ నాగరాజు 12వ తే దీనప్రారంభమయ్యేహెచ్.పి.వి టీకాలకార్యక్రమంకుసంబంధించిన అన్ని ఏర్పాట్లను సంసిద్ధ శీచేశామని,జిల్లాలోని ప్రాథమికఆరోగ్యకేంద్రాలవైద్యాధికారులకు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు 14 సంవత్సరములబాలికలందరికీ హెచ్.పి.వి టీకాలు వేయిం చాలని ఆదేశాలు జారీ చేశామని,14 సంవత్సరముల బా లికలకు,తల్లిదండ్రులకు, పాఠ శాల అధ్యాపకులకు, ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్యకర్తల కు,అంగనవాడి కార్యకర్తలకు అవగాహన కల్పించామని, హెచ్.పి.వి వ్యాక్సిన్ బాలికల ఆరోగ్య రక్షణకు ఒక వరం లాంటిదని,ఈ వ్యాక్సిన్ వేయి శీచుకోవడం వలన గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పై విజ యం సాధించవచ్చు అని తేలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కే ప్రోగ్రామ్ ఆఫీస ర్ డాక్టర్ ఆరిఫ్ పాల్గొనడం జరిగినది.

## తొండూరులో ప్రత్యేక ఆరోగ్య శిబిరం: గర్భిణీలకు కీలక పరీక్షలు, యువతులకు క్యాన్సర్ నివారణపై అవగాహన!

ప్రజా భూమి తొండూరు :



2026 మార్చి 10వ తేదీన తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ సుభాషిణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి, సురక్షిత గర్భధారణ మరియు ప్రసవంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు హీమోగ్లోబిన్ పరీక్షలు, మధుమేహ రక్తపరీక్షలు, రక్తపోటు పరీక్షలు మరియు ఇతర గర్భిణీ సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ ప్రమాదకర (హై రిస్క్) గర్భధారణలను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యమని తెలిపారు. అలాంటి గర్భిణీలకు సమయానికి వైద్య సేవలు అందిస్తే తల్లి మరియు బిడ్డను సురక్షితంగా కాపాడవచ్చని ఆమె చెప్పారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచడం అవసరమని, ఎన్టీఆర్ వైద్య సేవలు (ఆరోగ్యశ్రీ) పథకం ద్వారా ఉచిత ప్రసవ సేవలను ప్రజలు ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్ పి వి టీకా వేయించుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, మలద్వార క్యాన్సర్ మరియు రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించవచ్చని అవగాహన కల్పించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య ముఖాముఖి కౌన్సిలింగ్ ద్వారా గర్భిణీలు సుఖప్రసవం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారి విజయ, సమాజ ఆరోగ్య అధికారి సోమేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి, స్టాఫ్ నర్స్ మేరీ, ఫార్మసీ అధికారి మోహన్ మూర్తి, ఆరోగ్య కార్యకర్త మంజుల మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజమండ్రి బస్సు స్టేషన్ లో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



రాజమండ్రి ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మంగళవారం పరమేష్ బయోటెక్ ఢ భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి వై.ఎస్.ఎన్. మూర్తి, రాజమండ్రి డిపో మేనేజర్ కె. మాధవ్ పాల్గొని, ప్రయాణికులకు, ప్రజలకు తక్కువ ఖర్చుతో శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడం వల్ల ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ సూపర్వైజర్లు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పులివెందుల మున్సిపాలిటీ స్పెషల్ అధికారిగా ఆర్డీవో చిన్నయ్య

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ స్పెషల్ అధికారిగా ఆర్డీవో చిన్నయ్యను ప్రభుత్వం నియమించింది. పులివెందుల మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ఈ నెల మార్చి 17వ తేదీతో ముగియనుండడంతో, పరిపాలన సౌలభ్యం కోసం ఆర్డీవో చిన్నయ్యను స్పెషల్ అధికారిగా నియమిస్తున్నట్లు నియామకా లు జారీ చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే కృషి చేస్తానని ఆర్డీవో చిన్నయ్య అన్నారు.

## ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కీలక సమీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావత:లి రాష్ట్ర అభివృద్ధి దిశగా పని చేస్తోన్న అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేసేలా ఈ నెల 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, జీఎస్డీపీ గ్రోత్, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, మౌలిక సదుపాయాల కల్పన, శాంతిభద్రతలపై సమగ్రంగా చర్చించనున్నారు. కాన్ఫరెన్స్ మొదటి రోజు ఉదయం 10 గంటలకు జజూూ స్వాగత ప్రసంగంతో ప్రారంభమవుతుంది. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ శాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఉదయం 10:30 గంటలకు ముఖ్యమంత్రి కీనోట్ అడ్రస్ ఇవ్వనున్నారు. అనంతరం వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించనున్నారు. స్వర్ణాంధ్ర ఏ2047 - పది సూత్రాల అమల్లో భాగంగా పేదరిక నిర్మూలన, నైపుణ్యాభివృద్ధి, జల భద్రత, వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వంటి అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్ర +ూఞూ, జిల్లాల వారీగా సాధించిన లక్ష్యాలపై సమీక్షిస్తారు. ఇక డిజిటల్ గవర్నెన్సులో భాగంగా ఈ-ఆఫీస్ ఫైళ్ల పరిష్కారం, డేటా డ్రివెన్ గవర్నెన్స్, పెట్టుబడి ప్రతిపాదనల గ్రౌండింగ్‌పై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు. సదస్సు రెండో రోజున ప్రజారోగ్యం, సంక్షేమ పథకాలపై ప్రత్యేక సమావేశంలో కీలక చర్చ జరగనుంది. దీంతో సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, మధ్యాహ్న భోజన పథకం, వేసవిలో తాగునీటి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమీక్ష చేపడతారు. అలాగే భూ పరిపాలన, రెవెన్యూ ఆర్జన శాఖల పనితీరుతో పాటు విద్య, ఉపాధి అవకాశాల కల్పనపై చర్చలు జరగనున్నాయి. రెండో రోజు సాయంత్రం వేళ రాష్ట్రంలోని శాంతిభద్రతలపై ప్రత్యేక సెషన్ ఉంటుంది. ఈ సెషనులో జిల్లా ఎస్పీలు హాజరుకానున్నారు. రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిపై డీజీపీ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ రెండు రోజుల సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, హెచ్వోడీలు పాల్గొననున్నారు.

## జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల




కడప జిల్లా జాయింట్ కలెక్టరేట్ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ భేటీలో జిల్లాలోని పలు ప్రజా సమస్యలు గురించి చర్చించా రు. అలాగే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారుఈ కార్యక్రమంలో కడప జిల్లా డీసీఎంస్ ఛైర్మన్ జయప్రకాష్ నారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు .

## పిఎస్ శ్రీనివాసులుకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజ సేవకు నిరంతరం కృషి చేస్తున్న పాంచ జన్య పాఠశాల అధినేత పిఎస్ శ్రీనివాసులుకు జర్మనీ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా మంగళవారం హిందూపురం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శ్రీనివాసులు సమాజ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ విద్యా రంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. హిందూపురం ప్రైవేట్ స్కూల్స్ సభ్యులు అందరూ ఆయనను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నందకుమార్, వేణుగోపాల్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.





# నగరంలో రంగా విగ్రహ ఏర్పాటు పట్ల హర్షం

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ న్యాయవాది సోడిశెట్టి బాలాజీ రావు, ఉభయ రాష్ట్రాల ఆధారంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు తదితరులు**

ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం:

రంగా విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల ప్రముఖ న్యాయవాది బిజెపి బందరు నియోజకవర్గ ఇన్చార్జి సోడిశెట్టి బాలాజీ రావు, రాధా రంగా మిత్రమండలి ఉభయ రాష్ట్రాల అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు లు కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నగరంలో మూడు స్తంభాల సెంటర్ నందు స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానాన్ని చేసిన మేయర్, డిప్యూటీ మేయర్లు, అన్ని పార్టీలకి చెందిన కార్పొరేటర్లు, కుల మతాలకు అతీతంగా మహిళలు అందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాధా రంగా మిత్రమండలి రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు & జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు మహిళా కమిటీ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ప్రముఖ న్యాయవాది సోడిశెట్టి బాలాజీరావు హాజరై స్థానిక రేవతి సెంటర్ నందు గల వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద నివాళులర్పించి, ఏకగ్రీవం చేసినందుకు మేయర్లకు, కార్పొరేటర్లకు, మహిళలకు, అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సోడిశెట్టి బాలాజీ రావు, ధర్మారావులు మాట్లాడుతూ నగరంలో ఇది ఎంత శుభ పరిణామం అని దీనికి ముఖ్యంగా మూడు స్తంభాల సెంటర్ కు చెందిన తూర్పు కాపుల సంఘం వారు ముందుకు రావడం గొప్ప శుభ పరిణామం అని తూర్పు సంఘం నాయకులైన లంకా సూరిబాబుకి, కిలాని అచ్చయ్య నాయుడు కి, పల్లి శేఖర్ కి, అయినం తాతారావు కి, వి.మురళికి, తూర్పు సంఘం నాయకులకు పెద్దలకు అందరకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఈ విగ్రహం ఏర్పాటుకు రాధా రంగా మిత్రమండలి అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి పినిశెట్టి రమేష్, ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి, షేక్ షిరాజుద్దీన్, వల్లభుని శేఖర్, మత్తి వెంకటేశ్వరరావు, బడుగు ఉమాదేవి, ముంగాడ బాల కుమారి, జూపూడి శాంతా కుమారి, ఏల్చూరి సుధారాణి, సూరిశెట్టి హరికృష్ణ, విన్నకోట సుబ్బారావు, కటకం ఆంజనేయులు, అనభం సాయి, నిడదవోలు శ్రీనివాసరావు, జరుగు వెంకటసుబ్బారావు,బొమ్మిడి శంకర్, షేక్ బాజీ, కొల్లు శ్రీనివాస్, వన్నెంరెడ్డి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణ కోసం మంత్రి రవీంద్ర చేసే కృషి అనన్య సామాన్యం

**బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్**

ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం:



మచిలీపట్నం హిందూ ధర్మ పరిరక్షణలో మంత్రి కొల్లు రవీంద్ర చేసే కృషి అభినందనీయమని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ అన్నారు. శ్రీ గాయత్రి బ్రాహ్మణ పురోహిత సేవా సంఘం వారి కార్యాలయంలో మంగళవారం రాజారత్నపురం, బందరు కోట శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం లో శిలా రాజ గోపుర శిఖర ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి సంఘ సభ్యులకువి. వి. ఫణి కుమార్పంపిణీ చేశారు.ఫణి కుమార్ మాట్లాడుతూబందరు కోట నందు రామాలయం నిర్మించి, ఆ దేవాలయంలో ధర్మ పరిరక్షణ కోసం మంత్రి రవీంద్ర చిత్తశుద్ధితో కృషి చేస్తున్నార న్నారు.నియోజకవర్గంలో అన్ని దేవాలయాలకు ఆధ్యాత్మిక భావాలు కలిగిన వారిని దేవాలయ కమిటీలలో మంత్రి కొల్లు రవీంద్ర ఏర్పాటు చేసి, దేవాలయాల అభివృద్ధికి మంత్రి కొల్లు రవీంద్ర ఆ కమిటీల ద్వారా విశేష కృషి చేస్తున్నారు అన్నారు. బందరు కోట శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం శిలా రాజగోపుర శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఈ నెల 12వ తేదీ శ్రీరామ జన్మభూమి అయోధ్య నుండి శ్రీ రాజ్ నాథ్ పాండే, శ్రీ పీఠం కాకినాడ నుండి పూజ్యశ్రీ పరిపూర్ణా నంద సరస్వతి స్వామి వారు, శ్రీ విద్యాపీఠం, శ్రీ ప్రణ వాశ్రమము గుడివాడ నుండి శ్రీ శ్రీ శ్రీస్థైర్యానంద సరస్వతీ స్వామి వారు, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ మాత్యులు, ఆనం రామనారాయణ రెడ్డి తదితర ప్రముఖులు శిలా రాజగోపుర శిఖర ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేయుచున్నందున అందరూ ఈ మహోత్తర కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ పురోహిత సేవా సంఘం అధ్యక్షుడు, లోల్లా కుటుంబ శాస్త్రి, గౌరవ అధ్యక్షులు, లక్కావజ్జుల రామకృష్ణ, కోశాధి కారి, తంగిరాల సుబ్రమణ్య కుమార శాస్త్రి, జొన్నలగడ్డ శ్రీనివాస శాస్త్రి, కార్యదర్శి , సీమశాస్త్రి, సభ్యులు, కుప్పా శ్రీకృష్ణమూర్తి లు పాల్గొన్నారు.


# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి.!

అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా ను అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టిన జిల్లా ఎస్పీ.

ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం

యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా చేసే వ్యవస్థలపై ఉక్కు పాదం మోపుతామని కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు. కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం లో గంజాయి తరలిస్తూ పట్టుబడిన అంతరాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠాను మీడియా ముందు ప్రవేశపెట్టారు.యువత గంజాయి మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు హితవు పలికారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఇటీవల పమిడిముక్కల మండలంలో పట్టుబడిన అంతర్రాష్ట్ర గంజాయి సరఫ రా చేసే ముఠా సభ్యులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు మాట్లాడుతూ తెనాలి ప్రాంతానికి చెందిన మనబోటి ఈశ్వర ప్రసాద్ తమిళనాడుకు చెందిన దురై మోహన్ కుమార్ విశాఖపట్నంకి చెందిన అల్లా అమీన్ లు గతంలో తమిళనా డు సెంట్రల్ జైల్లో ఉన్న సమయంలో స్నేహితులుగా మారారన్నారు.సులభ పద్ధతిలో డబ్బును సంపాదించాలనే దురుద్దేశంతో గంజాయి సరఫరాను ఎంచుకున్నార న్నారు.నిందితులు ముగ్గురు కలిసి 52 కేజీల గంజాయి 26 ప్యాకెట్లుగా పార్సిల్ చేసి కారులో తరలిస్తున్న క్రమంలో తోట్లవ ల్లూరు ఎస్సై పి కిషోర్ నేతృత్వంలోని సిబ్బంది అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా ముఠాను పట్టుకు న్నట్లు తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రెండు లక్షల అరవై వేల మేర ఉంటుందని తెలిపారు. గంజాయి సరఫరాకు వినియోగించిన కారు నిందితులకు చెంది న మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనపరచుకున్నట్లు వెల్లడించారు. యువతను మత్తుపదార్థాలకు బానిసలు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవన్నారు.గంజాయిని తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను పట్టుకోవడంలో ప్రతిభను చాటిన తోట్లవల్లూరు పోలీస్ సిబ్బందిని అభినందించారు.



# చోరీ కేసును ఛేదించారు

## విలేకరుల సమావేశంలో ఏడిసిపి గుండం రామకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురైన ఓ యాత్రికురాలి బంగారు నగల చోరీ కేసులో పాత నేరస్థురాలును అరెస్టు చేసినట్లు విజయవాడ వెస్ట్ జోన్ ఎడిసిపి గుణ్ణం రామకృష్ణ వెల్లడించారు. మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం లో ఏ డి సి పి గుణ్ణం రామకృష్ణ దుర్గ గుడిలో చోరీకి గురైన బంగారు నగల కేసు వివరాలను పాత్రికేయులకు తెలియజేశారు. ఈనెల ఆరో తేదీన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మహాకుంభాభిషేక మహోత్స వాలకు విచ్చేసిన హైదరాబాద్ కు చెందిన కాకర్ల సుష్మ తన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తమకు ఫిర్యాదు చేసిందని తెలిపారు. విజయవాడ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు మేరకు వెస్ట్ జోన్ ఎసిపి దుర్గారావు ఆధ్వర్యంలో వన్టౌన్ ఇన్స్పెక్టర్ బి గుణ రాము, సిబ్బంది బృందాలుగా ఏర్పడి దొంగతనం తీరుని క్షేత్రస్థాయిలో విచారించి 24 గంటల్లోపు కేసును ఛేదించినట్లు వెల్లడించారు. హైదరాబాదు వాసి కాకర్ల సుష్మ తన కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మ దర్శనార్థం ఇంద్రకీలాద్రి కి విచ్చేసిన తరుణంలో అమ్మవారి దర్శనం ఆనంతరం ఆలయ ప్రాంగణంలోని రావి చెట్టు వద్ద నుండి బయటకు వస్తుండగా తన హ్యాండ్ బాగ్ లోపల చిన్న ప్లాస్టిక్ బాక్స్ లో పెట్టుకున్న సుమారు 125 గ్రాముల బంగారు ఆభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలిం చినట్లు గుర్తించిందని తెలిపారు. ఫిర్యాదుదారుని తెలిపిన నేరం జరిగిన సమయం ఆధారంగా రావి చెట్టు వద్ద నుండి సుమారు నేరం జరగడానికి ముందు పది నిమిషాలు ఆ తర్వాత సమయంలో రావి చెట్టు ప్రాంతం నుండి వచ్చిన ప్రతి వ్యక్తిని నిశితంగా గమనించి వారి కదలికను గుర్తించడం జరిగిం దన్నారు. కేసు విచారణ లో భాగంగా తమ సిబ్బందిసుమారు 20 గ్రూపులుగా విభజించి ఆలయ పరిసర ప్రాంతాల సిసి ఫుటేజ్ లు స్కానింగ్ పాయింట్లను నిశితంగా గమనించడం జరిగిందన్నారు. ఈ తరుణంలో ఒక అనుమానిత యువతిని ట్రాక్ చేయగా ఆమె గుడి రాజగోపురం నుండి వడివడిగా బయలుదేరడం మెట్ల మార్గం కు ఎదురుగా వెళ్లి కనకదుర్గ నగర్ ఆటో స్టాండ్ లో ఆటో ఎక్కటం గుర్తించడం జరిగిందన్నారు. దీంతో పూర్తిస్థాయిలో అనుమానితురాలి ఇమేజిని సేకరించి దానిని నాట్ గ్రిడ్ లో అప్లై చేయగా ఆమె ఫోన్ నెంబర్ను గుర్తించడం జరిగిందని వెల్లడించారు. ఈ క్రమంలో నిందితురాలు వన్టౌన్ లిమిట్స్ లో గల మల్లేశ్వర లాడ్జిలో బస చేసినట్లు వివరాలు సేకరించామని పేర్కొన్నారు. ఆమె యూపీఐ పేమెంట్ సేకరించి దానిద్వారా ఫోన్ నెంబర్ గుర్తించి సదరు ఫోన్ నెంబరు వైజాగ్ కు చెందిన కోవెల కొండ నీరజ గా గుర్తించడం జరిగిందన్నారు. తమ సిబ్బంది విశాఖపట్నం పోలీసుల సహాయంతో ఆమెను విశాఖపట్నంలో అదుపులో తీసుకొని దొంగిలించిన మొత్తం సొత్తును వివిధ ప్రాంతాలలో రికవరీ చేసి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితురాలు నుంచి సుమారు 18 లక్షల రూపాయల విలువైన 125 గ్రాముల బంగారాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకున్నామని మీడియాకు వివరించారు.నిందితురాలపై విశాఖపట్నంలోని మహారాణి పోలీస్ స్టేషన్, గోపాలపట్నం, పోలీస్ స్టేషన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లలో మూడు దొంగతనం కేసులు ఉన్నాయని ఎడిసిపి వివరించారు. ఈ కేసును ఛేదించటంలో వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి గుణ రాము, క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్లు కె రఘునాథ్, భాగ్యశ్రీ తోపాటు క్రైమ్ స్టాఫ్ ప్రతిభ కనపరిచి 24 గంటల్లో కేసు ఛేదించడం జరిగిందని ఈ సందర్భంగా గుణ్ణం రామకృష్ణ అభినందించారు. విలేకరుల సమావేశంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సత్యనారాయణ, శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.



# దుర్గ గుడి లో చోరీ కేసులో రికవరీ

వన్ టౌన్ సీఐ గుణ రాము నీ అభినందించిన పోలీస్ కమిషనర్
మీడియా సమావేశంలో ముద్దాయి వివరాలు వెల్లడించిన ఎడిసిపి గుణ్ణం రామకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



కోవెలకుంట్ల నీరజ అనే మహిళ వైజాగ్ లో 05.03.2026 న బయలుదేరి 06.03.2026 న విజయవాడ వన్ టౌన్ మరియు దుర్గ గుడి పరిసర ప్రాంతాలలో ఉన్నట్లు గుర్తించి, ఓఎస్ఐఎన్ టి ద్వారా తనయొక్క అడ్రస్ ను గుర్తించి, ముద్దాయి నీరజను విశాఖపట్నం లో అదుపులోకి తీసుకొని దొంగిలించిన మొత్తం సొత్తును వివిధ ప్రాంతాలలో రికవరీ చేసి స్వాధీన పరచుకోవడం జరిగించి. ఫిర్యాది అజాగ్రత్త వల్ల అనగా తన హ్యాండ్ బ్యాగ్ జిప్ తీసి, వేయకుండా ఉండడంవలన అది గమనించి ముద్దాయి సులువుగా దొంగతనం చేసినది. మొత్తం దొంగిలించబడిన బంగారు నగల విలువ షుమారు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారంగా షుమారు 18 లక్షలు వరకు ఉంటుంది.



ముద్దాయి నీరజ వివరాలు :1. కోవెలకొండ నీరజ, భర్త. వేణు, 27సం.లు, కులం, వైష్ణవులు, మధురవాడ, విశాఖపట్నం జిల్లా, Cr.No.173/2022 U/s 379 IPC, 2 5 5 Cr.No.253/2023 U/s 379 IPC విశాఖపట్నం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో Cr.No.155/2023 U/s 379 IPC అను మూడు దొంగతనం కేసులు నమోదు అయి ఉన్నవి. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం క్యూలైన్ లో రావిచెట్టు వద్ద ఫిర్యాది బ్యాగ్ లోని బంగారపు వస్తువులు దొంగిలించిన కేసులో నిందుతురాలిని టెక్నాలజీ ఆదరంగా పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.గుణ రాము, క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ కె.రఘునాథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. భాగ్యశ్రీ ని, మరియు సిబ్బందిని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీష నరేట్, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,మరియు ఎడిసిపి గుణ్ణం రామ కృష్ణ, వెస్ట్ జోన్ ఏ.డి.సి.పి దుర్గారావు ప్రత్యేకంగా అభినందిం చారు.



# రాష్ట్రంపై యుద్ధ ప్రభావం తగ్గించేలా చర్యలు

**పౌల్ట్రీ, హార్టీకల్చర్ రంగాల్లో సంక్షోభం తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ**
**గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రుల క్షేమ సమాచారాలపై నిరంతరం ఆరా**
**ఉగాదికి 2.50 లక్షల సామూహిక గృహ ప్రవేశాలు**
**సీసీ కెమెరా నెట్వర్క్ ద్వారా నేర నియంత్రణ ప్రణాళిక**
**రియల్ టైమ్ గవర్నెన్స్పై**



**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

ఇరాన్ యుద్ధ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తగిన నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గల్ఫ్ దేశాలతో ఉన్న అన్ని అంశాలూ ప్రభావితం అయ్యే అవకాశం ఉంటుందని వాటి వల్ల సంక్షోభం తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మంగళవారం వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎల్పీజీ, గుడ్లు, అరటి వంటి వాటి ఎలాంటి ప్రభావం ఉందోననే అంశంపై నిరంతరం పరిశీలించాలని సీఎం సూచించారు. యుద్ధ ప్రభావిత దేశాలతో పాటు ఇతర ప్రాంతాల్లో తెలుగు వారు ఉన్న చోట పరిస్థితిని ఎప్పటికప్పుడు గుర్తించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. విదేశాంగ వ్యవహారాల శాఖతో సంప్రదించి ప్రవాసాంధ్రుల క్షేమంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంతో పాటు ఉన్నతాధికారులు ఓ బృందంగా ఏర్పడి ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేయాలని సూచించారు. అంతకుముందు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థలు అందిస్తున్న పౌర సేవలు, విద్యుత్ సరఫరా, పాఠశాల, ఉన్నత విద్య, ఇసుక సరఫరా లాంటి అంశాలపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుత ఏడాదిలో విద్యుత్ వినియోగం గరిష్టంగా 14,013 మెగావాట్లకు చేరుకుందని అధికారులు వివరించారు. విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఎనర్జీ ఆడిట్ నిర్వహించి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి డిస్కంలను ఆదేశించారు. ఈ విషయంలో వినియోగదారులకు పూర్తి సమాచారం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని డిస్కంలకు సూచించారు. అటు పాఠశాల, కళాశాల విద్యకు సంబంధించిన అంశాల్లో సిలబస్, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రమైన తరగతి గదులు వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తృణ ధాన్యాలతో చిక్కీ లాంటి పౌష్టికాహారం అందించే అంశాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. డీజీసీఏ సహకారంతో డ్రోన్ పైలట్ ట్రైనింగ్ సెంటర్ ఉగాది రోజున 2.50 లక్షల మంది లబ్దిదారుల సామూహిక నూతన గృహ ప్రవేశ కార్యక్రమం చేపడుతున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు అందించేలా అధికారిక లేఖ వెళ్లేలా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ఇసుక సరఫరా జరగాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని సీఎం సూచించారు. ఇటీవల ఢిల్లీలోని ఏఐ ఇంపాక్ట్ ఇండియా సమ్మిట్లో కుదుర్చుకున్న ఒప్పందాలు సాకారం అయ్యేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుకు భారత్ జెన్, నెక్స్ జెన్, ఐబీఎం లాంటి సంస్థలు ముందుకు వచ్చాయని వచ్చే విద్యా సంవత్సరం నుంచే కోర్సులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని సీఎం అన్నారు. అటు కాలిబో సంస్థ ఏర్పాటు చేయదలచిన ఏఐ శాండ్ బాక్స్ వచ్చే నాలుగు నెలల్లో స్టార్టప్ ల కోసం అందుబాటులోకి వచ్చేలా చూడాలన్నారు. ఎన్విడియా సంస్థ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో భాగసామ్యం వహించేలా చూడాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ రైతుకూ సహకారం అందించేలా ఏఐ అగ్రానమిస్ట్, విద్యా బోధనకు సహకారం అందించేలా ఏఐ ట్యూటర్, ప్రాథమికంగా వైద్య సలహాలు అందించేలా ఏఐ డాక్టర్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పేషెంట్ ప్రిస్క్రిప్షన్ కూడా యాప్ ద్వారా వచ్చేలా చూడాలన్నారు. సీసీ టీవీ యాప్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 14 వేల సీసీ కెమెరాలను అనుసంధానించి నేర నియంత్రణ చేపట్టేలా చూడాలన్నారు. నేరస్థులను గుర్తించి నేరాలకు అడ్డుకట్టే వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీని త్వరితగతిన అందుబాటులోకి తేవటంతో పాటు డ్రోన్ ఫ్లైయింగ్ ట్రాక్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రిమోట్ పైలట్ ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ సహకారంతో అత్యుత్తమ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏటీసీ తరహాలోనే డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థను కూడా రూపొందించాలన్నారు. వాట్సప్ గవర్నెన్స్ వినియోగం మరింత పెంచేలా పౌరులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు మంత్రి కొలుసు పార్ధసారధి, సీఎస్ సాయి ప్రసాద్, ఐటీ, ఆర్టీజీఎస్, గనులు, విద్య, ఆర్థిక, ప్రణాళిక శాఖల అధికారులు హాజరయ్యారు.

# రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో ఎంపీలు

## అల్పాహార సమావేశం



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము మంగళవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి పలు రాష్ట్రాల ఎంపీలకు ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో సహచర ఎంపీలతో కలిసి ఎంపీ అంబిక పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇతర పార్లమెంట్ సభ్యులతో ఆత్మీయంగా చర్చలు జరిపి, దేశ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలు పంచుకోవడం జరిగింది. ఈ ఆత్మీయ ఆతిథ్యానికి రాష్ట్రపతి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# రాంకో సిమెంట్స్ లో జాతీయ భద్రతా వారోత్సవాలు







జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి రాంకో సిమెంట్స్ జయంతిపురం నందు 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ను ఈనెల నాలుగవ తేదీ నుంచి మంగళవారం వరకు ఘనంగా నిర్వహించారు. జాతీయ భద్రతా వారోత్సవాలు లో భాగంగా ఉద్యోగస్తులకు వారి యొక్క కుటుంబ సభ్యులకు అదేవిధంగా కాంట్రాక్టు ఉద్యోగులకు వివిధ రకాల కాంపిటేషన్స్ నిర్వహించడం జరిగినది. భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా కర్మాగారం నందు నిర్వహించిన జాతీయ భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో కాంపిటీషన్స్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా .తెనాలి రాజు (ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విజయవాడ) మరియు చీఫ్ గెస్ట్ . ఉషశ్రీ (జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విజయవాడ) హాజరయ్యి ఉద్యోగులకు సేఫ్టీ యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ కొన్ని కంపెనీలలో వార్షికోత్సవాలు మాస ఉత్సవాలనుజరుపుకుంటారు అని తెలియ జేశారు. అదేవిధంగా విద్యార్థులకు చిన్నతనం నుంచి భద్రత అలవాట్లు నేర్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు .ఆశిష్ కుమార్ శ్రీవత్సవ (సీనియర్ ప్రెసిడెంట్ - మ్యానుఫ్యాక్చరింగ్), ఎస్ వి ఆర్ కె మూర్తి రావు (ప్రెసిడెంట్ - వర్క్స్) మరియు ఫరూక్ మహమ్మద్ (సీనియర్ జీఎం అకౌంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్), రామకృష్ణ సాయి (జి.ఎం. హెచ్.ఆర్) పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## డిఈఓ చేతులు మీదగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మహిళా ఉపాధ్యాయులు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,వన్నె చింతల పూడి/సమనస నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగ సత్యనారాయణ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తమ పాఠశాల నుండి డీఈవో చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మహిళా ఉపాధ్యాయులు ఎస్.రాజేశ్వరి, డి.సీతారత్నం లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పాఠశాలలో పనిచేస్తున్న ఇతర మహిళా ఉపాధ్యా యులు బి.శారద, ఎన్.వి జయలక్ష్మి, ఓ యస్. అచ్యుత, సీఆర్పీ. కుమారి, ఆయా నాగలక్ష్మిలను ఉపాధ్యాయులు సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి,రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకర స్వామి, బి.వి.వి సత్యనారాయణమూర్తి పాల్గొని మహిళా ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమం అనంతరం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పాఠశాలలో నిర్వహించి ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సావిత్రిబాయి పూలేకి ఘనంగా నివాళు లర్పించారు.

## భూదేవిపేటలో నూతన గౌతమేశ్వర ఆలయ నిర్మాణంకు శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు

మండలంలోని భూదేవిపేట గ్రామంలో శ్రీ అపర్ణాంబ సమేత శ్రీ గౌతమేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శాస్త్రవేత్తంగా మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆలయ ధర్మకర్తలు తుమ్మూరి నాగమణి, మణికంఠ, కర్ణాటకకు చెందిన పండితులు సాయిరాం, ,మనోహర్ శర్మ, రుద్రంకోట గ్రామానికి చెందిన భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ఆలయ శంకుస్థాపన కార్యక్రమాలు, హోమాలు, అభిషేకాలు సోమ మంగళ వరాలు జరిగాయి. ఆలయానికి కావాల్సిన కోనేరు , ఆలయ నిర్మాణంకు



సోడే వెంకయ్య, సీతా దంపతులు ఒక ఎకరం పొలం ఆలయానికి ఇచ్చారు. గర్భాలయ నిర్మాణా నిమిత్తం కామినేని వెంకటేశ్వరరావు లక్ష పదహారు రూపాయలు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి, అలాగే పునాదికి 10వేలు పసుపులేటి లక్ష్మయ్య, రమాదేవి దంపతులు సహాయం అందించారు. హోమం పూజా ఖర్చులు మేడవరపు నాగేశ్వరరావు 10 వేల రూపాయలు పునాది నిమిత్తం సోడే లక్ష్మణ్ 5000, ముత్యాల సత్యనారాయణ 5116, వాళ్ల లక్ష్మీదేవి రెడ్డి 5116 తదితరులు సహాయ సహకారాలు అందించారు. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి సహకరించిన దాతలకు ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరిన పైలెట్ ప్రాజెక్టు రిజర్వాయర్

### మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని 14 ఆవాస ప్రాంతాలకు ఫ్లోరైడ్ రహిత సురక్షితమైన మంచినీటిని అందించేందుకు సుమారు 30 సంవత్సరాల క్రితం ఆగిరిపల్లి దేవుని చెరువు భూమిలో దాదాపు 27 ఎకరాల విస్తీర్ణంలో ఎన్ఎస్పి జలాలతో పైలెట్ ప్రాజెక్టు వాటర్ స్కీం రిజర్వాయర్ ఏర్పాటు చేశారు. ఈ రిజర్వాయర్‌లోని నీటిని శుద్ధి చేసి ఆగిరిపల్లి మండలంలోని 14 ఆవాస ప్రాంతాలతో పాటు నూజివీడు మండలం రావిచెర్ల గ్రామానికి సరఫరా చేస్తున్నారు. అయితే కాలక్రమేణా రిజర్వాయర్ శిథిలావస్థకు చేరుకుని కరకట్ట దెబ్బతినడంతో పాటు కరకట్టపై మరియు లోపల తుమ్మ చెట్లు పెరిగిపోయాయి. అవి కుళ్లిపోయి నీటిలో కలవడంతో నీరు కలుషితమై అదే నీరు ప్రజలకు సరఫరా అవుతుండటంతో ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే రిజర్వాయర్ చుట్టూ పెరిగిన చెట్ల కారణంగా ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు కూడా ఆశ్రయంగా మారుతోందని చెబుతున్నారు. కావున రిజర్వాయర్‌ను అధికారులు పరిశీలించి లోపల, కరకట్టపై పెరిగిన చెట్లను తొలగించి మరమ్మతులు చేపట్టి ఆధునీకరించాలని, కరకట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తే రిజర్వాయర్ పరిశుభ్రంగా ఉండటంతో పాటు గ్రామస్తులకు ఉపయోగపడేలా పర్యాటక ప్రాంతంగా కూడా మారుతుందని ఆగిరిపల్లి గ్రామానికి చెందిన వెంకటరావు మరియు గ్రామస్తులు నూజివీడు సబ్ కలెక్టర్‌ను కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఆనంద్‌బాబును సంప్రదించగా ఈ రిజర్వాయర్ సి.పి.ఎస్.డబ్ల్యూ.ఎస్ స్కీమ్ పరిధిలో ఉందని, ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం...

### ఒకే రోజు 95 మందికి రూ.55 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి రామానాయుడు.

ప్రజాభూమి ప్రతి నిధి–పాలకొల్లు

కూటమి ప్రభుత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా అండగా నిలుస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన పేద మరియు మధ్యతరగతి వర్గాలైన 95 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.55 లక్షల విలువైన చెక్కులను మంత్రి నిమ్మల రామానాయుడు ఒకే రోజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందన్నారు. వైద్య చికిత్సల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి



ద్వారా తక్షణ సహాయం అందుతున్నదని తెలిపారు. ప్రజలు సమస్యలతో తమ వద్దకు వస్తే ప్రభుత్వం తరఫున సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తున్నామని చెప్పారు.గతంలో ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేకపోయినా, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజలకు చేరువగా ఉండి సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మంత్రి రామానాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.నీటిసంగం అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల వెంకట మురళి, సర్పంచులు రాపాక నగేష్ కరుణాకర్, స్వామినాయుడు,సందీప్కుమార్,మండెల త్రిమూర్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో కాకినాడకు మంచి ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలి

### జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్

ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ,

కాకినాడ నగరం స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశవ్యాప్తంగా మంచి ర్యాంకు వచ్చేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు. మంగళవారం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన స్వచ్ఛ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై అవగాహన కార్యక్రమానికి జేసీ అపూర్వ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటి వద్దనే కంపోస్ట్ యార్డ్‌ను ఎలా ఏర్పాటు చేసుకోవాలి, తడి--పొడి చెత్తను వేరు చేసి నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవచ్చనే అంశాలపై కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అవగాహన కల్పించారు. గృహ స్థాయిలోనే చెత్తను వర్గీకరించడం, కంపోస్టింగ్ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచవచ్చని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్‌లో దేశవ్యాప్తంగా కాకినాడ నగరానికి మంచి ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో



పాటు చెత్త వర్గీకరణ, కంపోస్టింగ్ వంటి చర్యలను విస్తృతంగా అమలు చేయాలని పేర్కొన్నారు.

అనంతరం మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని 233 మంది రిసోర్స్ పర్సన్లకు స్వచ్ఛ సర్వేక్షన్ కిట్స్ ను పంపిణీ జేసీ అపూర్వ భరత్, కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కిట్స్ ద్వారా రిసోర్స్ పర్సన్లు ప్రజల్లో పరిశుభ్రత, చెత్త నిర్వహణ, కంపోస్టింగ్ వంటి అంశాలపై మరింత అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ సైట్ మధ్యలో నుండి ప్రైవేట్ లే అవుట్ లోకి సి సి రోడ్ నిర్మాణం

### అధికారులకు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ నీరుకొండ సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సర్వే నెంబర్ 313/1బి 27ఎకరాల లేఅవుట్ నందు 27 సెంట్లు కమ్యూనిటీ సైట్ గా ప్రజల అవసరాల కోసం గ్రామ పంచాయితీ కేటాయించారని, ఈ కమ్యూనిటీ స్థలం మధ్యలోంచి నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేని ప్రైవేట్ లేఔట్ కు పంచాయితీ సిమెంట్ రోడ్డు వేయించడము పట్ల కూటమి నాయకులు మాజీ సర్పంచ్ నీరుకొడ వీర వెంకట సత్యనారాయణ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి తీర్మానంపై ఆరా తీయగా ఎటువంటి తీర్మానం లేదని కార్యదర్శి తెలిపారని నీరుకొండ సత్యనారాయణ తెలిపారు. ఈ రోడ్డు మధ్యలో సాగునీటి కాలువపై ఇరిగేషన్ శాఖ అధికారులతోఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డు వేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కొంతమంది కాసులకు కక్కుర్తి పడి ఈ వ్యవహారం నడిపించాలని నీరుకొండ బహిరంగంగా తెలిపారు. గ్రామాలలో ఇల్లు నిర్మాణాలు ఉన్నచోట చాలా చోట్ల రోడ్డు నిర్మాణం చేపట్టవలసి ఉండగా వాటిని పట్టించు కోకుండా అనుమతులేని అక్రమ లేఔట్ లోకి రోడ్డు వేయటంపై ప్రశ్నించారు. నా భార్య నీరుకొండ రామకుమారి మండల జడ్పిటిసి గా పనిచేస్తున్నారని రోడ్డు శంకుస్థాపన చేసే విషయం తెలుపకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుందని, మేము ఈ గ్రామానికి చెందిన వారిమేనని అన్నారు. గ్రామ ప్రజలతో రోడ్డు నిర్మాణ ప్రదేశాన్ని



పరిశీలించారు. పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని ఈ పనికి పూనుకున్నారని విమర్శించారు. ఇదే విషయంపై ఈరోజు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కు జరిగిన విషయంపై కంప్లైంట్ ఇవ్వటం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ధనాన్ని ప్రజాధనాన్ని ప్రైవేటు వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా కొంతమంది అధికారులు నాయకులు పనిచేస్తున్నారని ఇటువంటి పనులను చేపట్టిన అధికారులపై విచారణ జరిపి వారిపై చర్యలు చేపట్టాలని, ప్రజలకు సంబంధించిన కమ్యూనిటీ స్థలాన్ని ఫెన్సింగ్ వేసి ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని ఉన్నతాధికారులను కోరుతున్నామని అన్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టని ఎడల కోర్టును ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా నీరుకొండ సత్యనారాయణ మీడియాతో తెలిపారు.

## నేడే కాకినాడ లో జరుగుతున్న సమావేశాన్ని జయప్రదం చేయండి

### జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రాచర్ల రమేష్..

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, జిల్లా అధ్యక్షులు సిట్టిబత్తుల కుమార్ రాజా లా ఆధ్వర్యంలో 11వ తేదీ కాకినాడ సూర్య కళామందిర్ లో నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, రాచర్ల రమేష్, పిలుపు నిచ్చారు, ఉదయం 8 గంటల నుండి



సాయంత్రం 4 వరకు జరిగే సమావేశానికి వైఎస్ ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని అన్నారు.

## పేకాటపై పోలీసుల దాడి.. అదుపులో ఇద్దరు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్ఐ శుభశేఖర్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని వట్టిగుడిపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి నిర్వహించి ఇద్దరు వ్యక్తుల ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.1100 నగదును స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ శుభశేఖర్ వెల్లడించారు.

## వయోవృద్ధులకు వసతి గృహంలో ఆహారము వైద్య సదుపాయాలు కల్పించి వారికి బాసటగా నిలవండి

–జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాదు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాదు ఏలూరులోని నిరాశ్రయుల వసతి గృహాన్ని మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వయోవృద్ధులతో మాట్లాడి వసతి గృహంలోని పరిశుభ్రత, ఆహారం, వైద్య సదుపాయాల గురించి వివరాలు తెలుసుకు న్నారు. వయోవృద్ధులకు సరైన సౌకర్యాలు కల్పించి వారికి బాసటగా నిలవాలని సూచించారు. అలాగే మరుగు దొడ్ల సౌకర్యాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని యాజమాన్యానికి సూచించారు.కొంతమంది వయోవృద్ధులకు కోర్టుల్లో ఉన్న కేసులపై అవగాహన కల్పించి, అవసరమైతే ఉచిత న్యాయవాది ఏర్పాటు చేసి సహాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది బి.సంగీతరావు, వసతి గృహ మేనేజర్ రేణుక వయోవృద్ధులు పాల్గొన్నారు.

## ఎల్‌పీజీ సిలిండర్ బుకింగ్ గడువు పెంపు



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

ఎల్‌పీజీ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం సిలిండర్‌కు సిలిండర్‌కు మధ్య ఉన్న బుకింగ్ గడువును 21 నుంచి 25 రోజులకు పెంచింది.సిలిండర్లకు కొరత ఏర్పడొచ్చన్న భయాలతో కొందరు ముందస్తుగా గ్యాస్ బుక్ చేస్తున్నారు. గతంలో సగటున 55 రోజులకోసారి సిలిండర్ బుక్ చేసుకునే వాళ్లు సైతం ప్రస్తుత పరిస్థితుల్లో 15 రోజులకే బుక్ చేస్తుండడం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో 21 రోజుల లాకిన్ నిబంధన తీసుకొచ్చారు. తాజాగా ఆ గడువును 25 రోజులకు పెంచారు.ఇళ్లలో వినియోగించే వంటగ్యాస్ సిలిండర్‌పై కేంద్రం ఇటీవల రూ.60 భారం మోపింది. వాణిజ్య సిలిండర్లపై రూ.114.5 పెంచింది. మరోవైపు గృహ వినియోగదారుల ఎల్‌పీజీ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, కమర్షియల్ వినియోగదారులకంటే గృహ వినియోగదారులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయిల్ రిఫైనరీలకు కేంద్రం సూచించింది. ఎల్‌పీజీ విక్రయానికి అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే వంటి దేశాలు ముందుకొచ్చాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ ఇప్పటికిప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే అవకాశం లేదని పేర్కొన్నాయి. ప్రస్తుతానికి దేశంలో సరిపడా పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ నిల్వలు ఉన్నాయని వెల్లడించాయి.

## సుధీర్ కు గౌరవ డాక్టరేట్ పురస్కారం




ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

కాలనాదభట్ల సుధీరమణ (సుధీర్) కు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది.సుధీర్ గత 37 సంవత్సరాలు భారతీయ స్టేట్ బ్యాంకులో వివిధ హోదాల్లో పనిచేసి ఏప్రిల్ 2023లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు ఉద్యోగం చేస్తూ తీరిక సమయాల్లో సెలవు రోజుల్లో చాలా సేవా కార్యక్రమంలో పాలుపంచుకునేవారు ఎక్కడ ఏ కార్యక్రమం జరుగుతున్న తన వంతు సాయం అందించేవారు రిటైర్ అయ్యాక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేసి జాతీయ తెలుగు సారస్వత పరిషత్ మరియు జాతీయ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ పాలకొల్లు మరియు రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి పాలకొల్లు మొదలైన సంస్థల ద్వారా సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్నారు. ఈ సేవలకు గుర్తింపుగా సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ న్యూఢిల్లీ వారు గౌరవ డాక్టరేట్ అందించారు. ఈనెల 8వ తారీఖు ఆదివారం నాడు సుధీర్ గారు ఢిల్లీలో ఈ అవార్డు అందుకున్నారు. ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ప్రతినిధి–దెందులూరు



గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దెందులూరు నియోజక వర్గంలో సుమారు రూ.20 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు,అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.పెడవేగి, ఏలూరు రూరల్, దెందులూరు, పెదపాడు మండలాల్లో రహదారులు, డ్రెయిన్లు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవల దాదాపు రూ.20 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించి, అవి చురుకుగా కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే పనులు నాణ్యతతో, పారదర్శకంగా జరిగేలా అధికారులను అప్రమత్తం చేశారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళా సాధికారతపై శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం మండలం మహిళా సమాఖ్య ప్రాంగణంలో మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళా సాధికారతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బోస్కో సేవా కేంద్రం (బీఎస్కే), వేజ్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో "స్థానిక అభివృద్ధిలో మహిళా సాధికారత – సమర్థవంతమైన నాయకత్వం" అనే అంశంపై ఎన్నుకోబడిన సర్పంచులు, సభ్యులకు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బీఎస్కే స్టేట్ కోఆర్డినేటర్ సోడబత్తిన అంబేద్కర్ ఆధ్వర్యంలో, వేజ్ డైరెక్టర్ పోతు మూడి శేషరత్నం అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా హైకోర్టు అడ్వకేట్ నక్క హేమలలిత హాజరై శిక్షణ అందించారు. మహిళల వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలు



వంటి అంశాలపై ఆమె వివరంగా అవగాహన కల్పించారు. రాజ్యాంగం మహిళలకు కల్పించిన సమాన హక్కులు, రిజర్వేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఎటువంటి ఆధిపత్యాలకు లోనుకాకుండా రాజకీయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. మూఢనమ్మకాల వ్యతిరేక జాతీయ కన్వీనర్ డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ, పిల్లల పెంపకం సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. చిన్నప్పటి నుంచే పిల్లల్లో క్రమశిక్షణ, విలువలు పెంపొందిస్తే భవిష్యత్తులో క్రైమ్ రేటు తగ్గుతుందని అన్నారు. ముఖ్యంగా బాలురకు మహిళల పట్ల గౌరవం నేర్పాలని, మహిళలపై హింసకు వ్యతిరేకంగా సమాజం మొత్తం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. వేజ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పోతు మూడి శేషరత్నం మాట్లాడుతూ, మహిళలకు సాధికారత లభించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు అబలలుగా మిగిలిపోతే సమాజానికి భవిష్యత్తు ఉండదని, అందువల్ల వారు తమ నాయకత్వాన్ని పెంపొందించుకుని రాజకీయంగా ఎదగాలని, ఆ ఎదుగుదల సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. బీఎస్కే స్టేట్ కోఆర్డినేటర్ సోడబత్తిన అంబేద్కర్ మాట్లాడుతూ, మహిళలు లేని చరిత్ర లేదని, వారు సమాజంలో సగభాగమని తెలిపారు. మహిళల వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ సామర్థ్యం ఈ కాలంలో ఎంతో అవసరమని, సమాజ మార్పుకు వారు నాంది కావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన అవగాహన, శిక్షణను బీఎస్కే, వేజ్ సంస్థలు సంయుక్తంగా అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మహిళా ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లోనూ ఎదగాలి

–ఎం జి జి ఓ ట్రెజరర్.కిరణ్మయి



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు ఎన్ జి జి ఓ అసోసియేషన్ అధ్యక్షులు గుడాల హరిబాబు ఆధ్వర్యంలో లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా డే కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకుని డాక్టర్ ఎం నవ్య జీవన్ ను. ఏఎన్ఎం సుజ్ఞానమణిన ఆశా కార్యకర్త చింతపల్లి లక్ష్మిని నాయకులు కిరణ్మయి మార్తమ్మ అనిత తదితరులు సత్కరించారు ఈ సందర్భంగా ఎన్జి జీవో కోశాధికారి కిరణ్మయి మాట్లాడుతూ మహిళలు అందరు అన్ని రంగాల్లోనూ ఎదగాలని వారు మనోధైర్యంతో ప్రతి కార్యక్రమంలో ముందుండాలని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ గతంలో మహిళలు ఇంటి నుంచి బయటకు రావడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రస్తుతం కాలానుగుణంగా మహిళల్లో చైతన్య వచ్చి ప్రతి రంగంలోనూ ముందుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుడాల హరిబాబు. అసోసియేట్ అధ్యక్షులు కే బి కే రమేష్ రెడ్డి. ఆయుష్ డాక్టర్ గిరీష్. సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వర రావు. కే సత్తిబాబు. ఎల్ టి రమణ. మధు కుమార్. టి.హరిబాబు. లక్ష్మీనారాయణ. అంజిబాబు. మార్తమ్మ. అనిత. రోజా. ఎం ఎల్ హెచ్ పి లు. ఏఎన్ఎంలు. ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా డేలో ఆరోగ్య అవగాహన... గర్భిణీలకు వైద్య పరీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి,



అగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర ప్రాథమిక వైద్యశాలలలో మంగళవారం డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ మంజుల దేవి, డాక్టర్ సునంద ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యత, వేసవి కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మరియు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒఆర్ఎస్ ద్రావణం వినియోగంపై అవగాహన కల్పించి రోజువారీ ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించారు. అదే రోజు పీఎంఎస్ఎంఏ కార్యక్రమం కూడా నిర్వహించి గర్భిణీ స్త్రీలకు డాక్టర్ జగన్ మోహన్ రక్తపోటు, హీమోగ్లోబిన్, మూత్ర పరీక్షలు తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న గర్భిణీలకు ఐరన్ సుక్రోస్ ఇంజెక్షన్ ఇవ్వాలని సూచించి ఐరన్, కాల్షియం మాత్రలు అందజేసి పోషకాహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

## రాష్ట్రపతి భవన్‌లో
## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఎంపీలు అల్పాహార సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి–అనంతపురం



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము మంగళవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి పలు రాష్ట్రాల ఎంపీలకు ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో సహచర ఎంపీలతో కలిసి ఎంపీ అంబిక పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇతర పార్లమెంట్ సభ్యులతో ఆత్మీయంగా చర్చలు జరిపి, దేశ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలు పంచుకోవడం జరిగింది. ఈ ఆత్మీయ ఆతిథ్యానికి రాష్ట్రపతి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పెదపాడు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే.

ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు.




పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న రహదారుల నిర్మాణ పనులను దెందు లూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మంగళవారం ఉదయం స్వయంగా పరిశీలించారు. పెదపాడు మండలంలోని తోటగూడెం నాయుడుగూడెం గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధు ల ద్వారా జరుగుతున్న పలు రహదారుల నిర్మాణాలతో పాటు అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన పనులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. పెదపాడు మండలంలోని పును కొల్లు గ్రామం నుంచి పెదపాడు వెళ్లే రహదారి, నాయుడుగూడెంలో చేపట్టిన పలు సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. రహదార్ల నిర్మాణంపై పలు అంశాలను ఇంజనీరింగ్ సిబ్బం దితో చర్చించి పలు సూచనలు చేశారు. పూర్తి నాణ్యత ప్రమాణాలతో రహదారి నిర్మాణం చేపట్టా లని సూచించారు. పునుకొల్లు నుండి పొలాల మీదగా మండల హెడ్ క్వార్టర్ అయిన పెదపాడు వెళ్లే రహదారి, పెదపాడు పునుకొల్లు తోటగూడెం గ్రామాల ప్రజలకు, రైతులకు ఉపయో గకరంగా ఉండేలా రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతుంది తెలిపారు. ఇరిగేషన్ కాలువ వెంబడి ఉన్న కట్టడాలు బ్రిటిష్ కాలం నాటివి కావడంతో అవి పాడైపోయి ఉన్నాయి వాటికి క్రొత్త అంచనాలు తయారు చేసి ఆధునీకరణ పనులు కూడా త్వరలో చేపట్టడం జరుగుతుంది తెలిపారు.

# అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై మంత్రి డోలా స్వామి ప్రత్యేక శ్రద్ధ

## పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో వరుస వీడియో కాన్ఫరెన్స్‌లు

ప్రజా భూమి ప్రతినిధి–అమరావతి

అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధిపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో వరుస వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ వారికి ధైర్యం చెప్పి పలు సూచనలు చేస్తున్నారు. మంగళవారం తాడేపల్లిలోని ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ గురుకులాల 10వ తరగతి విద్యార్థులతో మంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యంపై వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్యం ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యం అందించాలన్నారు. విద్యార్థులను బస్సుల ద్వారా పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లి తిరిగి హాస్టళ్లకు చేర్చే వరకు పూర్తి పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తోందన్నారు. పేద పిల్లలు



చదువుతో సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి ఐఏఎస్ వి. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. పాత ప్రశ్నపత్రాలను సాధన చేయడం, ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు.

తాను కూడా పదో తరగతి పరీక్షలు రాసిన సందర్భంలో ఎదురైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ అదనపు కార్యదర్శి రాజ్యలక్ష్మి, జాయింట్ సెక్రటరీ రూపావతి తదితరులు పాల్గొన్నారు.

- మంత్రి కందుల దుర్గేష్
- **ముంబయిలో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్**
- **ముంబయి వేదికగా అమ్యూజ్‌మెంట్ పార్క్ ఇన్వెస్టర్లకు ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సాదర ఆహ్వానం**
- **ఏపీ ప్రభుత్వం అందిస్తున్న అద్భుత అవకాశాలను పరిశీలించాలని, అమ్యూజ్ మెంట్, థీమ్, వాటర్ పార్క్ లు, అడ్వెంచర్ జోన్ల ఏర్పాటుకు తమతో భాగస్వాములు కావాలని పిలుపు**
- **ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి...భరోసా కల్పించే బాధ్యత మాది అని ఇన్వెస్టర్లకు భరోసా**
- **అమరావతి, విశాఖపట్నం, తిరుపతి నగరాలలో భారీ మెగా అమ్యూజ్‌మెంట్ పార్కుల పెట్టుబడుల కోసం ఆహ్వానం**
- **టైర్–2, టైర్–3 నగరాల్లో ప్రజల వినోద అవసరాలను తీర్చడానికి చిన్న తరహా అమ్యూజ్‌మెంట్ పార్కులు ఏర్పాటు గొప్ప అవకాశాలని మంత్రి దుర్గేష్ సూచన**

# వినోద, పర్యాటక రంగాల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

**ప్రజా భూమి ప్రతినిధి–ముంబయి/అమరావతి**

పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ విధానాలు, మౌలిక సదుపాయాలు, సంస్కరణలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మహారాష్ట్రలోని ముంబయిలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు కీలకమైన స్తంభాలుగా ఎదిగిన నేపథ్యంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం , సామాన్య పర్యాటకులు కొత్తదనం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొంటూ అమ్యూజ్‌మెంట్ రంగంలోని జాతీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రసంగించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, వేలాది ఉద్యోగాలను సృష్టించడం తద్వారా సమాజ జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంలో ఇన్వెస్టర్లకు అందిస్తున్న రాయితీలను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. మంత్రి దుర్గేష్ స్పీచ్ పై ఇన్వెస్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ముందుగా ఎక్స్‌పోను ప్రారంభించిన మంత్రి దుర్గేష్ స్టాళ్లను పరిశీలించి ఏపీ పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. పలు స్టాళ్ల వద్దకు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన వినోద సాధనాలను పరిశీలించారు. కార్యక్రమం అనంతరం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ అంకూర్ మహేశ్వరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా: సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యమైన ప్రకృతి దృశ్యాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించిందని, నూతన పర్యాటక పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు 25 శాతం వరకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పారిశ్రామిక ధరలకే విద్యుత్ సరఫరా, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రీయింబర్స్‌మెంట్,100 శాతం నెట్ ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్,ఉపాధి కల్పన ఆధారిత సబ్సిడీలు తదితర భారీ రాయితీలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక భూ కేటాయింపు విధానం: హోటళ్లు, థీమ్ పార్కులు, రిసార్టుల కోసం భూ కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ 'టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2025'ను దేశంలోనే మొదటిసారిగా ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మంత్రి దుర్గేష్ వివరించారు. రూ. 50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే ప్రాజెక్టులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా నేరుగా భూ కేటాయింపులు జరుగుతాయని స్పష్టం చేశారు.

స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047:సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ని రూపొందించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. దీని ద్వారా ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. గత ఏడాది కాలంలోనే 102 ఒప్పందాల ద్వారా రూ. 18,448 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని ఆయన వెల్లడించారు. అదనంగా, స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా రూ. 9,446 కోట్ల పెట్టుబడితో 7,348 క్లాసిఫైడ్ హోటల్ గదుల నిర్మాణానికి ఆమోదం తెలిపామన్నారు. పర్యాటక రాయితీలను పొందడంలో పారదర్శకత, వేగం, ఎటువంటి ఇబ్బందులు లేని ప్రక్రియను నిర్ధారించడానికి పర్యాటక విధానానికి సంబంధించిన 'ఆపరేషనల్ గైడ్‌లైన్స్' విడుదల చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో పర్యాటక అనుభవాలను విస్తృతం చేయడానికి కారవాన్ టూరిజం ప్రమోషన్, హోమ్‌స్టే, బి అండ్ బి పాలసీ 2025లను తెచ్చామన్నారు. త్వరలోనే కాన్సర్ట్ పాలసీ, ఏపీ ఫిల్మ్ టూరిజం పాలసీ, మైస్ పాలసీలను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఇవి పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే కాకుండా స్థానికులకు ఉపాధిని కల్పిస్తున్నాయన్నారు.

మెగా పెట్టుబడులకు మూడు ప్రధాన నగరాలు..ఆంధ్రప్రదేశ్ – అవకాశాల గని: అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కులు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్, అడ్వెంచర్ జోన్లు, సమగ్ర వినోద కేంద్రాల ఏర్పాటుకు ఏపీలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, తీరప్రాంత సర్క్యూట్లు, ఆధ్యాత్మిక పట్టణాలు, అటవీ ప్రాంతాలు, పట్టణ వినోద కారిడార్లలో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. వాటర్ రిక్రియేషన్, ఫిల్మ్ థీమ్ పార్కులు, అడ్వెంచర్ స్పోర్ట్స్ హబ్‌లకు ఇక్కడ అధిక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అమ్యూజ్‌మెంట్,థీమ్ పార్కుల కోసం మూడు కీలక నగరాలను ప్రతిపాదించారు. గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతి నూతన ఆవిష్కరణలకు అద్భుతమైన వేదిక అని, విశాఖపట్నంను అంతర్జాతీయ స్థాయి తీరప్రాంత పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, భారీ సంఖ్యలో వచ్చే భక్తుల దృష్ట్యా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తిరుపతిని తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన పర్యాటక, పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులతో సమానంగా ఈ రంగానికి కూడా ప్రాముఖ్యతనిస్తూ ఒక అనుకూలమైన వ్యవస్థను నిర్మిస్తున్నామని భరోసానిచ్చారు. అంతర్జాతీయ స్థాయి వినోద కేంద్రాల నిర్మాణంలో ఇన్వెస్టర్లకు ఎదురయ్యే అడ్డంకులను తొలగించి, అనుమతుల ప్రక్రియను సులభతరం చేస్తున్నామని వివరించారు. టైర్–2, టైర్–3 నగరాల్లో చిన్న తరహా పార్కులు: రాష్ట్రంలోని చిన్న నగరాల్లో కూడా వినోద అవసరాలు పెరుగుతున్నాయని, అక్కడ చిన్న తరహా అమ్యూజ్‌మెంట్ పార్కులు ఏర్పాటు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో త్వరితగతిన రాబడిపొందవచ్చని ఇన్వెస్టర్లకు మంత్రి దుర్గేష్ సూచించారు. మౌలిక వసతులు మరియు భరోసా: ఏపీలో విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, సుదీర్ఘ తీరప్రాంతం, బలమైన హాస్పిటాలిటీ నెట్ వర్క్ పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. "ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి.. మీకు పూర్తి భరోసా కల్పించే బాధ్యత మా కూటమి ప్రభుత్వానిది" అని ఆయన ముంబయి వేదికగా ఇన్వెస్టర్లకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కేవలం పర్యాటక ప్రదేశమే కాదు.. పెట్టుబడిదారుల కలల రాష్ట్రం: భారతదేశంలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడం ఐఏఏపీఐ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేష్ అన్నారు. వీరితో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారతదేశంలోని అమ్యూజ్‌మెంట్ పార్కులు, థీమ్ పార్కులు, వాటర్ పార్కులు, ఇండోర్ అమ్యూజ్‌మెంట్ సెంటర్ల ప్రయోజనాలకు, భద్రతా ప్రమాణాలు, వృత్తిపరమైన శిక్షణ, అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులు , ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ప్రాతినిధ్యం వహించే ఒక అగ్రగామి సంస్థగా కొనియాడారు. వంటి అనుభవజ్ఞులైన సంస్థల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రపంచ స్థాయి థీమ్ పార్కులను ఏర్పాటు చేసి, పర్యాటకులకు మర్చిపోలేని అనుభూతులను అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ కేవలం పర్యాటక ప్రదేశమే కాదు.. పెట్టుబడిదారుల కలల రాష్ట్రమని, అమ్యూజ్‌మెంట్ పరిశ్రమ ద్వారా రాష్ట్రానికి కొత్త శోభను, యువతకు ఉపాధిని తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయమన్నారు. మాకు కేంద్ర సహకారం మెండుగా ఉందని తెలిపారు..సృజనాత్మకతకు, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమైన ఐఏఏపీఐ ఎక్స్‌పోలో పాల్గొనడం సంతోషంగా ఉందన్న మంత్రి దుర్గేష్ వినోద రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఏపీలో వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు, పర్యాటక భవిష్యత్తు నిర్మాణానికి భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వ ప్రధాన దృష్టి ఆధునికమైన, సుస్థిరమైన,సురక్షితమైన గమ్యస్థానాలను నిర్మించడంపై ఉందని, వినూత్న ఆలోచనలు, అత్యాధునిక సాంకేతికతతో వచ్చే భాగస్వామ్యాలను ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ ఆహ్వానిస్తుందన్నారు..అదే విధంగా మెగా పార్కుల నుండి చిన్న తరహా పార్కుల వరకు అపారమైన సామర్థ్యాన్ని వెలికితీయడానికి పరిశ్రమల అధిపతులు, డెవలపర్లు, పారిశ్రామికవేత్తలతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అందిస్తున్న అద్భుత అవకాశాలను పరిశీలించాలని, తమతో భాగస్వాములు కావాలని సాదరంగా ఆహ్వానిస్తూ రండి, రేపటి సంతోషాన్ని నేడే కలిసి నిర్మిద్దామని ప్రసంగాన్ని ముగించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ అంకూర్ మహేశ్వరి మాట్లాడుతూ భారతదేశంలో అమ్యూజ్‌మెంట్ రంగం ఏటా 15 శాతం వృద్ధిని నమోదు చేస్తోందని, 2030 నాటికి ఈ రంగం రూ.25,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నామన్నారు.. ప్రస్తుతం భారత దేశంలో సుమారు 300 అమ్యూజ్‌మెంట్ పార్కులు, 2,500 ఇండోర్ సెంటర్లు ఉండటం ఈ రంగంపై ప్రజలకు ఉన్న ఆసక్తిని తెలియజేస్తోందని వివరించారు. ఏపీ పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఈ ఎక్స్ పోను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఏపీలో ఈ రంగంలో విస్తృత పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ రఫీక్, సీనియర్ కన్సల్టెంట్లు సత్యప్రభ, శివ తదితరులు పాల్గొన్నారు.

